నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి
గురువారం 10 ఆగస్టు 2023

బీజేపీ హటావో.. దేశ్ కీ బచావో..




క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో

పోరాటాలకు సిద్ధం కావాలి

ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో 9,10 తేదీల్లో మహా పడావ్‌ను జయప్రదం చేయాలనే పిలుపులో భాగంగా బుధవారం అన్ని కార్మిక సంఘాల, కర్షక సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ నుండి ఎంజీఎం సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక పరిపాలన కొనసాగిస్తుందన్నారు. సహజ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అమ్మేస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఒకపక్క నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశన్నంటుతుంటే ప్రధాని మోడీ పట్టించుకోలేదన్నారు. డీజిల్, పెట్రోల్, వంటగ్యాస్ కూరగాయలు ధరలు పెరుగుతున్నా వాటిని అరికట్టడంలో విఫలమయ్యారని అన్నారు. పార్లమెంట్‌లో మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమోదించుకున్నప్పటికీ కార్మిక, కర్షక ఉద్యమంతో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నదని గుర్తు చేశారు. 2015లో పార్లమెంట్‌లో ఇచ్చిన కనీస మద్దతు ధర నేటికీ నెరవేరలేదన్నారు. వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు సబ్సిడీలకు భారీగా కోతలు విధించిందని అన్నారు. విద్యా వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. తొమ్మిదేండ్ల మోడీ ప్రభుత్వంలో కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో పోరాటాలను ఉధతం చేయాలని పిలుపునిచ్చారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తోందన్నారు. కేంద్ర బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఈ రెండు రోజులపాటు పెద్ద ఎత్తున ఈ జిల్లాలో యావత్ కార్మిక వర్గం పాల్గొని మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను ఉదతం చేయాలని పిలుపునిచారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్, సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి శంకరయ్య బాలరాజు, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అక్కనిపల్లి యాదగిరి, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి గన్నార రమేష్, ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి పుల్లా రమేష్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్ తదితరులు పాల్గొన్నారు.




ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

12న జిల్లా ఏకశిలా పార్క్ వద్ద ధర్నా : యూఎస్‌పీసీ

నవతెలంగాణ- హన్మకొండ

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి యూఎస్‌పీసీ చేపడుతున్న దశల వారి ఉద్యమ కార్యచరణ గోడపత్రికను బుధవారం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుఎస్‌పీసీ రాష్ట్ర బాధ్యులు కడారి భోగేశ్వర్ జిల్లా స్టీరింగ్ కమిటీ బాధ్యులు బి వెంకట్ రెడ్డి, గోవిందరావు పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ఎనిమిదేండ్లుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు , 6 యేండ్లుగా బదిలీలు నిర్వహించలేదని అన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల రిక్రూట్మెంట్ నిర్వహించకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. సీపీఎస్ విధానాన్ని అంతం చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టడంలో ప్రభుత్వం మీనావేశాలు వేస్తున్నదని ఆరోపించారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరణ చేయాలన్నారు. నూతన పీఆర్సీ కమిషన్ ప్రకటించి, ఐఆర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల వివిధ రకాల బకాయి బిల్లులు మంజూరు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యమని, పోరాటాల్లో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈనెల 12వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ, ధర్నా సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా హైదరాబాద్ లో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పీసీ బాధ్యులు యు అశోక్, ఎం వెంకట్, వి నరసింహరావు, శారదా బాయి, సాయిని విజయ, మోహన్‌రావు, భిక్షపతి, గౌతం, శైలజ, వేణు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ మూర్తి

నవతెలంగాణ-జనగామ

విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ మూర్తి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో ఏకశిలా డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం అధ్యక్షతన జాతీయ నూతన విద్యా విధానంపై నిర్వహించిన సెమినార్ లో ఆరు మూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జాతీయ నూతన విద్యా విధానం ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ ఉందని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మంత్రి వర్గం రద్దుకు తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేసిందని, ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో గురుకులాలు కేజీబీవీ విద్యాసంస్థలు జూనియర్ కాలేజీలో సమస్యలకు నిలయాలుగా మారాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవడంలో వైఫల్యం చెందిందని అన్నారు. తక్షణమే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ల నియమకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటికీ నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని కోరారు. నూతన జాతీయ విద్యా విధానం రద్దుకు దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, నాయకులు యాకాన్న, అంకిత, భాను పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై

కార్మిక సంఘాల మహాధర్నా

తిరుగుబాటు చేయాలి : దాస్యం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రధాని మోదీ నేతృత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుందని, జాతీయ వనరులు, ప్రభుత్వ రంగ సంస్థలను, కారు చౌకగా అమ్మేస్తుందని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలను తీవ్రంగా పెంచి పేదల నడ్డివిరిచిందని, ఇటువంటి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి దేశాన్ని రక్షించాలని ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం హన్మకొండ కలెక్టరేట్ ముందు కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా సిఐటియు, ఎఐటియుసి, బిఆర్‌టియు, ఐఎన్‌టియుసి, ఐఎఫ్‌టియు, టిఎన్‌టియుసి సంఘా నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రెండ్రోజుల మహాధర్నాను ప్రారంభమైంది. మొదటిరోజులో భాగంగా ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాలన్నారు. యేటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని మోదీ ఆ ఉద్యోగాలు ఇవ్వకపోగా, నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నాడన్నారు. కనీస వేతనాలు అమలు చేయకపోవడమే కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి లూటీ చేస్తున్నాడన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న పనిగంటలను తగ్గిస్తూ యాజమాన్యానికి అనుకూలంగా రోజుకు 12 గంటల నుండి 15 గంటలు పనిచేస్తున్నాడన్నారు. స్వదేశీ నినాదం పేరుతో విదేశీ జపం చేస్తున్నాడని, బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా స్ఫూర్తితో కార్మికులు ప్రజలు ఐక్యంఆ బిజెపిని రాబోయే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

ఐక్యపోరాటాలు చేయాలి : రాగుల రమేష్

ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు తెగనమ్ముతూ కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిన బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్యపోరాటాలు చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంవి యాక్ట్ 2019, ఎలక్ట్రిసిటీ



బిల్లు 2022ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థ మౌళిక వసతులు, సహజ వనరులను కార్పొరేట్లు లూటీ చేసే విధానపరమైన నిర్ణయాలను మోదీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలలో 100 శాతం వాటాలు తెగనమ్ముతుందన్నారు. నేషనల్ పైపలైన్ పాలసీ ద్వారా మౌళిక వసతులను లీజు పేరుతో 30 ఏళ్ల నుండి 99 ఏండ్ల వరకు పెట్టుబడి కార్పొరేట్ దారులకు దారాదత్తం చేస్తూ జాతీయ రహదారులు, రైళ్లు, విద్యుత్ స్టేషన్లలో ట్రాన్స్‌మిషన్, చమురు, సహజ వాయువు, బొగ్గు గనులు, టెలికాం, విమానాశ్రయాలు, ఓడరేవులు, ఎఫ్‌సిఐలు మొత్తం ప్రైవేటీకరణ చేస్తున్నాడన్నారు. ఈ మహాధర్నా కార్యక్రమాలను సిఐటియు హన్మకొండ జిల్లా అధ్యక్షులు టి. ఉప్పలయ్య, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి తోట భిక్షపతి, బిఆర్‌టియు జిల్లా నాయకులు నాయని రవి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, 'కుడా' ఛైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, మర్రి యాదవరెడ్డి, సిఐటియు నాయకులు గాదె ప్రభాకర్‌రెడ్డి, మెట్టు రవి, బొట్ల చక్రపాణి, పుల్లా అశోక్, ఎన్. రజిత, వేల్పుల సారంగపాణి, ఎఐటియుసి నాయకులు జక్కు రాజు, ఐఎన్‌టియుసి నాయకులు మామిడి శ్యాంసుందర్, ఐఎఫ్‌టియు నాయకులు నున్నా అప్పారావు, ఆరేల్లి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ప్రత్యేక దష్టి : చీఫ్‌విప్ దాస్యం

హనుమకొండ : కాళోజీ కళాక్షేత్రం నిర్మాణంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దష్టి పెట్టాడని కాళోజి ఖ్యాతిని తెలిపేలా నిర్మాణం ఉండాలని ప్రభుత్వ చీఫ్‌విప్,



పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులపై బుధవారం కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ఆధ్వర్యంలో కాళోజి కళాక్షేత్రం వద్ద ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ... కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళోజి ప్రాముఖ్యత, విశిష్టత చరిత్ర తెలిపేలా నిర్మాణ పనుల్లో ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. కళాక్షేత్రం నిర్మాణంలో సైతం శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆడిటోరియం నిర్మాణంలో అత్యున్నత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. కాళోజి విగ్రహం, చిత్ర మాలికలకు ప్రత్యేక స్థానాలను కేటాయించాలని సూచించారు. కాళోజి కళాక్షేత్రంలో కాళోజీ ఫౌండేషన్, కవి సమ్మేళనాలా నిర్వహణకు ప్రత్యేక సదుపాయం కల్పించాలని సూచించారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఆడిటోరియం, ఎంట్రెన్స్, సౌండ్ సిస్టం, సీటింగ్ పనుల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని, కాళోజి కళాక్షేత్ర నిర్మాణంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ గతంలో సూచించిన సూచనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయాక్, కుడా సీపీఓ అజిత్‌రెడ్డి, డీఈఈ రఘునందన్‌రావు, కాళోజీ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాస్ రావు, నిర్మాణ బాధ్యులు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి కార్మిక కార్యాలయం దోహదం

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

సమస్యల పరిష్కారం దిశగా పనిచేయాలి

భపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలోనీ కార్మిక సమస్యల పరిష్కారానికి సహాయ కార్మిక అధికారి కార్యాలయం దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం భూపాలపల్లి లోని మంజూరు నగర్ లో ఎస్ ఆర్ సి భవనం లో ఏర్పాటుచేసిన నూతన సహాయ కార్మిక అధికారి కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ భవష్ మిశ్రా స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూపాల పల్లి జిల్లాలో లేబర్ కార్యాలయం లేకపోవడం వల్ల 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేదని, ఈ ఇబ్బందిని తొలగించేందుకు ప్రభుత్వం భూపాల్ పల్లి జిల్లా కేంద్రంలో కార్మిక కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రస్తుతం సహాయ కార్మిక అధికారి కార్యాలయ నిర్వహణకు తాత్కాలిక ఏర్పాటు చేశామని, ఒక నెల సమయంలో జిల్లా సమీకత కలెక్టరేట్ భవనం ప్రారంభమవుతుందని, అక్కడ మరింత విస్తతంగా సేవలు అందించేందుకు లేబర్ కార్యాలయానికి స్థలం అందిస్తామని , కుల సంక్షేమం కొరకు కార్మిక భవనం నిర్మాణానికి ఎకరం స్థలాన్ని కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. భూపాల పల్లి జిల్లా కేంద్రంలో 1991 సమయంలో 4000 మంది ఓటర్లు మాత్రమే ఉండేవారని, ప్రస్తుతం ఆ సంఖ్య 70 వేల వరకు పెరిగిందని, పట్టణంలో విస్తతంగా కార్మికుల సంఖ్య పెరుగుతుందని, ప్రభుత్వ రంగంలోనే మెడికల్ కళాశాల నిర్మాణం కలెక్టరేట్ నిర్మాణం వంటి భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయని, ప్రైవేట్ రంగంలో అనేక నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిలో పనిచేసే కార్మికులకు నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయం ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. కార్మికుల కార్యాలయం ద్వారా కార్మికుల సమస్య పరిష్కారం అవుతాయని, దీనిపై ప్రతివారం రివ్యూ నిర్వహించి సమస్యలు త్వరగా పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ నూతన జిల్లాగా ఏర్పడిన భూపాలపల్లిలో రిజిస్ట్రేషన్, కార్మిక కార్యాలయం ఏర్పాటు కాలేదని, వీటి ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ దష్టికి తీసుకెళ్లగా



మంజూరు చేశారని తెలిపారు. భూపాల పల్లి లో ఉన్న సింగరేణి కార్మికులు జెన్ కో కార్మికులు భవన నిర్మాణ కార్మికులకు సహాయ కార్మిక అధికారి కార్యాలయం ఉపయోగపడుతుందని, వారి సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కార్మికుల కోసం రెండు అడ్డాలు ఏర్పాటు చేయాలని, కార్మికుల అడ్డా వద్ద వారు కూర్చునేందుకు వీలుగా షెడ్ టాలెంట్ సౌకర్యంతో ఏర్పాటు చేయాలని, దాని దిశగా జిల్లా కలెక్టర్ తో సహాయ కార్మిక అధికారి సమన్వయం చేసుకొని కషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు కార్మికుల కు ప్రభుత్వం నుంచి అందించే వివిధ పథకాలు, పరిహారం క్లెయిమ్ సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని అమలు చేయాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న భవన నిర్మాణ పనుల్లో 1శాతం సెజ్ విధించి కార్మికుల అభ్యున్నతి కోసం ఫండ్ ఏర్పాటు చేశామని, అందులో అవసరమైన మేర నిధులు అందుబాటులో ఉన్నందున కార్మిక సమస్యలను సత్వం పరిష్కరించుకునే దిశగా కషి చేయాలని తెలిపారు. కార్మికుల కార్యాలయానికి అవసరమైన మేర సిబ్బంది ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే తాత్కాలికంగా కలెక్టరేట్ నుంచి కొంత సిబ్బందిని కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు. జిల్లాలోని కార్మికులకు సత్వర సేవలందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి నూతనంగా ఏర్పడ్డ కార్మిక కార్యాలయం పనిచేయాలని సూచించారు. అనంతరం కార్మికులకు ఈ శ్రమ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వరంగల్ డిప్యూటీ కమిషనర్ సామ్యూల్, జాయింట్ కమిషనర్ సునీత, కార్మిక అధికారి వినోద వివిధ కార్మిక సంఘాల నాయకులు కార్మికులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యతోనే ఆదివాసీలకు ఉన్నత స్థానం

ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో జిల్లా కలెక్టర్

నవతెలంగాణ -ఏటూర్ నాగారం ఐటిడిఏ

ఆదివాసీలు ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలంటే ముఖ్యంగా చదువుకోవాలని అలాంటప్పుడే వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. వై జంక్షన్ నుండి ఐటీడీఏ వరకు ఆదివాసి సంఘ నాయకులు ఆటపాటలతో భారీ ర్యాలీ చేపట్టారు ర్యాలీలో జిల్లా కలెక్టర్‌తో పాటు జడ్పీ చైర్మన్ నాగజ్యోతి ఏటూరు నాగారం ఏఎస్‌పి సంకీర్త్ పాల్గొన్నారు. అనంతరం ఐటిడిఏ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఆదివాసి జెండాను తుడుందెబ్బ జాతీయ కో కన్వీనర్ పోదాం రత్నం జెండాను ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్మన్ కొమురం భీం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన వేదికపై జిల్లా కలెక్టర్ ఆసీనులై మొదటగా ఆదివాసీలకు ప్రపంచ ఆదివాసి దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఇండ్లు, వ్యవసాయ పంట పొలాల్లో ఇసుకమేటలు, నష్టపోయిన, చనిపోయిన వారి వివరాలతో కూడిన నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి అందించినట్లు తెలిపారు. ఆదివాసీ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలిసేవిధంగా ఐటీడీఏ కార్యాలయంలో నోటీస్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఏపీఓ వసంతరావుకు సూచించారు. అదివాసులకు ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. ఇటీవల కొండాయిలో వరదల్లో మతి చెందిన ప్రతి కుటుంబానికి రైతు బీమా పథకంలో భాగంగా ఐదు లక్షల రూపాయలు తక్షణమే వారి కుటుంబానికి అందేలా ప్రభుత్వానికి నివేదికలు అందించామన్నారు. గహలక్ష్మి పథకంలో లబ్ధిదారులు ఇతర కాగితాలు అందించాల్సిన అవసరం లేదని కేవలం దరఖాస్తు ఇస్తే సర్వే చేసి ఎంపిక చేస్తామన్నారు. కొండాయిలో నేటి నుండి గహ లక్ష్మీ పథకం కింద లబ్దారుల ఎంపిక సర్వే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 400మంది పారిశుధ్య కార్మికులను ఏర్పాటుచేసి ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 4లక్షల6వేల369 ఎకరాలకు గాను 1లక్ష51వేల 146 పోడు రైతులకు పట్టాలను అందజేయడం జరిగిందన్నారు. లోతట్టు ప్రాంతాలైన




మేడారం, కొండాయి, బుర్గంపేట ప్రాంతాలలో వరదలకు ప్రజలు నష్టపోయారని ఇటువంటి ప్రవాహాల వలన ప్రజలకు ఇబ్బంది పడకుండా శాశ్వత చర్యలు ప్రభుత్వం చేపట్టబోతుందని అన్నారు. అనంతరం ఏఎస్పి సంకీర్త్ మాట్లాడారు. ఇటీవల వచ్చిన భారీ వరదలు గిరిజన పల్లెల్లో ఎక్కువ నష్టాన్ని కలిగించాయన్నారు. గత సంవత్సరం కంటే జంపన్నవాగు నాలుగు మీటర్ల ఎత్తుతో ఉప్పొంగడంతో వరద నీరు గ్రామాల్లో చొరబడిందన్నారు. కొంత ప్రాణనష్టం జరిగిన గిరిజన సహకారంతో పోలీస్ శాఖ, ఎన్ డి ఆర్ ఎఫ్ బందాలతో కలిసి అందరిని సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నరు. కొంతమంది అధికారుల నిర్లక్ష్యంతో ఇలా జరిగిందనీ అనడం చాలా బాధాకరంగా ఉందన్నారు. కొంతమంది మావోయిస్టులు అమాయక ఆదివాసి గిరిజనులకు మాయమాటలు చెప్పి వారి పార్టీకి అనుకూలంగా మార్చుకుంటారని ఆదివాసి యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. కొంతమంది కొండాయి జంపన్న వాగులో ఇల్లీగల్ గా ఇసుకను తోడి తరలించడం వల్ల గోతులు ఏర్పడి వరద నేరుగా గ్రామాల్లోకి వచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. గిరిజనులు ఇలాంటి వారికి సహకరించవద్దని తెలిపారు. ఈ సమావేశంలో తుడుం దెబ్బ జాతీయ కో-కన్వీనర్ పోదాం రత్నం , రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కబ్బాక శ్రావణ్ , జిల్లా అధ్యక్షులు ఆలం కిషోర్, డిడబ్ల్యుటియు జిల్లా ప్రెసిడెంట్ నల్లబోయిన కోటయ్య, నాయకులు పులుసు బాలకష్ణ ఎంపీపీ అంతటి విజయ, కో ఆప్షన్ మెంబర్ వలియబి, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు పళ్ళ బుచ్చయ్య, సర్పంచ్ ఈసంరాంమూర్తి, ఏపీఓ వసంతరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత, పీసా కోఆర్డినేటర్ ప్రభాకర్, అదివాస సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

12న ధర్నా విజయవంతం చేయాలి : యూఎస్‌పీసీ

నవతెలంగాణ-మహబూబాబాద్

సిపిఎస్ ను రద్దు చేసి విద్యారంగా, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఈనెల 12న జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీ, ధర్నా విజయవంత చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కవిత పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సంబంధిత వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడారు. సీపీఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలన్నారు. ఎనిమిదేండ్లుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, ఆరేండ్లుగా బదిలీలు నిర్వహించకపోవడం, నూతన ఉపాధ్యాయుల రిక్రూట్మెంట్ లేక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. వెంటనే కోర్టు అడ్డంకులను తొలగించి ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలన్నారు. పీఆర్సీ కమిటీ వేసి జూలై 1 నుండి ఐఆర్ ప్రకటించాలన్నారు. ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లిస్తూ , పెండింగ్ బిల్లులను తక్షణమే జమ



చేయాలన్నారు. కేజీబీవీ, యుఆర్‌యస్ సమగ్ర శిక్ష సిబ్బందినీ క్రమబద్ధీకరించాలన్నారు. జిల్లా కేంద్రంలో నిర్వహించే ర్యాలీ ధర్నాకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ , టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం , జిల్లా, మండలాల బాధ్యులు ఉపాధ్యాయులు భీముడు, పి మంజుల, డి హుస్సేన్, బలాష్టి రమేష్ , బొల్లం శ్రీనివాస్, సోమ విష్ణువర్ధన్ ,సిహెచ్ ఉపేందర్, జి సంజీవ, తదితరులు పాల్గొన్నారు.




సెప్టెంబర్ 2,3 తేదీల్లో 'రాష్ట్ర సదస్సు'

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

సెప్టెంబర్ 2,3 తేదిలలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం మహిళ కూలీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మహిళ కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్రి ప్రసాద్ పిలుపునిచ్చారు. హన్మకొండ రాంనగర్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం జిల్లా అధ్యక్షులు సారంపల్లి వాసుదేవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పద్మ మాట్లాడారు. రాష్టంలో మహిళా కూలీలకు కనీస వేతనం ఇవ్వడం లేదని, కానీ, నిత్యావసర ధరలు రోజు రోజుకు పెరుగుతూ పేదల నడ్డివిరుస్తున్నాయని అన్నారు. తక్షణమే రోజు వారి కూలికి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేసారు. దేశం లో కేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టంను నీరుగారుస్తూ బడ్జెట్ లో నిధులు తగ్గించి ఉపాధి కూలీల పొట్ట కొడుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో క్రమం క్రమంగా ఉపాధి హామీని రద్దు చేసే ఆలోచన మోడీ ప్రభుత్వం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేసారు. వ్యవసాయ కూలీలకు పెన్షన్ ను ప్రతి నెల రూ.5000 ఇవ్వాలని డిమాండ్ చేసారు. మహిళా కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సెప్టెంబర్ 2,3 తేదీల్లో హన్మకొండ జిల్లా లో జరిగే రాష్ట్ర మహిళా సదస్సు కు మహిళా కూలీలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు అంబాల స్వరూప, జిల్లా కమిటీ సభ్యులు గబ్బేట సతీష్, ఈర్ల సురేందర్, చిలుక రాఘవులు,జోరుక మొగిలి, తాళ్లపల్లి జయ, వేలు రజిత, జూకంటి పద్మ,లోకిని స్వరూప, దేవర లత, అజ్మీరా బిక్షపతి, యార ధర్మారెడ్డి, భాగ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలు వెంటనే ఏర్పాటు చేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ మహబూబాబాద్



మహబూబాబాద్‌లో వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య డిమాండ్ చేశారు. బుధవారం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. సోమయ్య పాల్గొని మాట్లాడుతూ... పట్టణంలో మూడు నెలల నుండి వీధి దీపాలు వెలుగక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పట్టణం జిల్లా హెడ్ క్వార్టర్,ఎంపీ ఎమ్మెల్యే ఉన్నా వీధిదీపాలు ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. రాత్రి పూట విషకీటకాల భారీన పడే ప్రమాదం ఉందన్నారు. 30-40 ఏండ్ల కిందట వేసిన పాత పైపులైనుకు మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు కలపడంతో పైపులు లీకేజీ అయి నీరు వధాగా పోతోందన్నారు. వెంటనే కొత్త పైపులైను వేసి నీళ్ల అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే మున్సిపాలిటీని దిగ్బంధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం, హేమానాయక్, రావుల రాజు, తోట శ్రీనివాస్, పాల్గొన్నారు.

వరద ప్రాంతాలను పరిశీలించడంలో నిర్లక్ష్యం

మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



వరద ప్రాంతాలను పరిశీలించడంలోనూ పరిహారం చెల్లించడం లోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పస్రా గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రంగారెడ్డి మాట్లాడారు. జులై 26న కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లాలో మూడు మండలాలు 16 గ్రామాలలో భారీ నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో 17 మంది ఈ వరదల్లో మరణించారని అయినా నామమాత్రంగా మంత్రులు పర్యటించినారని అన్నారు. నేటికి ములుగు జిల్లా నష్టం అంచనాలు వేయలేదని మండిపడ్డారు. సీపీఐ(ఎం) రాష్ట్ర బందం జులై 31న ములుగు జిల్లాలో పర్యటించి నష్టం వివరాలు తెలుసుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విరాళాలు సేకరించి ములుగు ప్రాంతంలో దెబ్బతిన్న కుటుంబాలకు సీపీఐ(ఎం) సహాయం చేసిందని ఒక్కొక్కరికి రూ.850విలువైన సరుకులు ఇచ్చామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.5లక్షల విలువచేసే సరుకులు అందజేస్తున్నామని అన్నారు. ప్రాజెక్టు నగర్ లో మరణించిన మతుల కుటుంబానికి రూ.20వేలు సహాయం అందించామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వరద బాధితులు ఆదుకోవాలని కోరారు. ములుగు భూపాలపల్లి కలెక్టర్‌లతో సమావేశం నిర్వహించి నష్టం అంచనాను తెలుసుకొని వరద బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన కుటుంబాలకు రూ.25 లక్షలు ఇవ్వాలని, పూర్తిగా దెబ్బతిన్న ఇండ్లకు డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్లకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రైతుల దెబ్బతిన్న భూములకు ఎకరాకు రూ.50 వేల నష్టపరిహారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ నాయకుడు సూడి కష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, బీరెడ్డి సాంబశివ, జిల్లా కార్యవర్గ సభ్యుడు జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, పొదిళ్ల చిట్టిబాబు,గొంది రాజేష్, మండల నాయకులు అంబాల మురళి పోషాలు, ముమ్మిడి ఉపేంద్ర చారి, సూర్యనారాయణ పాల్గొన్నారు.



వరద బాధితులకు అండగా...

ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

నవతెలంగాణ-గోవిందరావుపేట

హైదరాబాద్ ప్రేరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద బాధితులకు బుధవారం మండలంలోని పస్రా వడ్డెర కాలనీ, ప్రాజెక్టునగర్ గ్రామాల ప్రజలకు నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫౌండేషన్ నిర్వాహకుడు శరత్ బాబు పాల్గొని మాట్లాడారు. ఈ ఫౌండేషన్ అమెరికాలోని తెలుగు అసోసియేషన్ మరియాల్యాండ్‌కు చెందిన ఓరుగంటి అనురాధ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అన్నారు. పిల్లలు అధికంగా ఉంటే తామే ఒక ట్యూటర్‌ను నియమించి ట్యూషన్ చెబుదామని అన్నారు. ఫౌండేషన్ సభ్యులు జీవన్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి ట్యాంక్ బండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

మండలంలోని ప్రాజెక్టు నగర్ గ్రామంలో వరదల వల్ల నష్టపోయిన 80 కుటుంబాలకు బుధవారం హైదరాబాద్ వడ్డేపల్లి ట్యాంక్ బాండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇండ్లు మునిగిపోయిన 80 కుటుంబాల వరద బాధితులకు తమ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా సీతక్క చేస్తున్న పోరాటం అమోఘం అని అన్నారు. సర్పంచ్ సనప సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి, గ్రామ అధ్యక్షులు కన్నయ్య, అసోసియేషన్ సభ్యులు మహమూద్ అలి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్ రావు, చందు తదితర నాయకులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేసిన భూక్య దేవ్‌సింగ్

వరదల వల్ల నష్టపోయిన పస్రాలోని అభ్యుదయ కాలనీ బాధితులకు బుధవారం ప్రజా సేవకులు భూక్య దేవ్‌సింగ్ దుప్పట్లు పంపిణీ చేశారు. ములుగు నియోజకవర్గంలో పలు గ్రామ పంట పొలాల్లో ఇసుకమేటలు వేసి రైతులు నష్టపోయారన్నారు. పస్రా గ్రామంలో 125 మంది బాధితులకు దుప్పట్లను అందజేశామన్నారు. సర్వం కోల్పోయిన కుటుంబ సభ్యులకు కూలిపోయిన ఇండ్లకు లక్ష రూపాయలు,పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు 50 వేల రూపాయలు,పునరావాస కేంద్రాలకు తరలించిన కుటుంబాలకు రూ.20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో శానిటేషన్, ఫాగింగ్ తదితర చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు దోమతెరలు అందించాలన్నారు. వరదల వల్ల చనిపోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అన్నారు. ఇక్కడి పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూస్తానని అన్నారు. కోడిమల్ల నర్సిరెడ్డి,వర్ధం నర్సయ్య,బొంతల వాసు,బొంతల రాజు,బొంతల యాకయ్య,గడ్డం దేవయ్య బద్దెల సమ్మక్క, ఏనుగుల వెంకటయ్య,ఎండి పాషా,పాక సమ్మక్క,కోడి సత్తయ్య జల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : ఇటీవల విస్తారంగా కురిసిన వర్షాలకు జంపన్న వాగు వరద వద్దికి తీవ్రంగా నష్టపోయిన ఊరటం గ్రామపంచాయతీ పరిధి కొత్తూరులో బుధవారం ప్రజా సేవకులు భూక్యా దేవ్ సింగ్ పర్యటించి పరిశీలించారు. 45 మంది వరద బాధితులకు దుప్పట్లను అందజేశారు. వరదలకు తీవ్రంగా నష్టపోయిన కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. గజ్జల సమ్మక్క, రాణి, చిన్నదుర్గయ్య పొలెబోయిన సరస్వతి, భూలక్ష్మీదేవేందర్, నగ్మ ఆదిలక్ష్మి, విజయ, అనుష తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య, వైద్య(ఐఎన్‌టియుసి) ఉద్యోగుల సంఘం చేయూత

నవతెలంగాణ -తాడ్వాయి

ఇటీవల విస్తరంగా కురిసిన వర్షాలకు జంపన్న వాగు ఉగ్రరూపానికి నిస్సహాయులైన నార నార్లాపూర్ గ్రామానికి చెందిన 150 వరద బాధిత కుటుంబాలకు రెండు లక్షల రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకులు బుధవారం ప్రజారోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం రిజిస్టర్ నెంబర్ 31 94 ఐఎన్‌టియుసి అనుబంధ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ ఎన్నడు లేని విధంగా జంపన వాగు పొంగిపొరడం ఇంత నష్టం వాటిల్లడం బాధాకరం అన్నారు. కోశాధికారి ప్రకాష్, జాయింట్ సెక్రెటరీ గోవింద్ రెడ్డి, నాయకులు విజయభాస్కర్, బుచ్చిరెడ్డి, రామ్మోహన్ భూషణ్, రవి, సీతారాం, స్థానిక ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని అంకుషాపురం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో చలి వాగు ఉప్పొంగి ఇండ్లలోకి వరద పోయి సర్వం కోల్పోయిన 5౹౹ బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను బుధవారం ఎమ్మెల్సీ, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి అందజేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులు, ప్రజలు ఎవరు అధైర్య పడద్దని బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని మధుసూదనాచారి భరోసా ఇచ్చారు. నష్టం జరిగిన ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితుల్లో తాత్కాలిక మరమ్మతులను ప్రభుత్వం చేపడుతుందని తెలిపారు. అనంతరం మండలకేంద్రంలో వివిధ కారణాలతో చనిపోయిన మోరె హంసరెడ్డి,బండారి అఖిల్ కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు చదువు అన్నా రెడ్డి, సర్పంచ్ లు రాములు, శ్రీనివాస్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎర్రబెల్లి పున్నం చంద్రరావు, పర్వతాలు, రవి, వంగల నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు న్యాయం చేయాలి : డీఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలంలోని మొరంచపల్లి వరద బాధితులకు న్యాయం చేయాలని ధర్మ సమాజ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మొరంచపల్లి గ్రామ వాసులకు 35 కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాల్సిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 1లక్ష రూపాయలు ప్రభుత్వం ఇస్తానని హామీ ఇచ్చి అమలు చేయని కారణంగా జిల్లా ప్రచార కమిటీ ఆధ్వర్యంలో దీక్షలు చేపట్టడం జరిగిందని తెలిపారు. దీక్షలకు మద్దతుగా కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భీమనాదుని సత్యనారాయణ, గొర్ల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా అధ్యక్షులు మాకోటి ఓదెలు,బర్రి కుమారస్వామి లు మద్దతు తెలిపి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మేకల సుమన్, రాష్ట్ర నాయకులు సాయి బాబా, రాజేష్ ,రత్నాకర్, రాజు పూలమాల, రూప, జిల్లా నాయకులు కొత్తూరి రవీందర్, మంద రమేష్ దొమ్మటి రవీందర్, తదితరులు పాల్గొన్నారు

జిల్లా ఆస్పత్రి ఆధ్వర్యంలో చేయూత

నవతెలంగాణ-ములుగు

వరద తాకిడికి గురైన వేంకటాపూర్ మండలం భూర్గు పేట్ గ్రామం వరద బాధితులకు ములుగు జిల్లా ఆస్పత్రి సిబ్బంది చేయూతనిచ్చారు. ఆస్పత్రి సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్ డాక్టర్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో బుధవారం వైద్యులు, వైద్య సిబ్బంది వరద బాధిత 60 కుటుంబాలకు వంట పాత్రలు, ఇతర సామాగ్రి అందజేశారు. సర్వం కోల్పోయిన ఒక కుటుంబాన్ని దగ్గరికి వెళ్లి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ముగ్గురు వరదలో తప్పిపోగా ఇద్దరి ఆచూకీ తెలియలేదని, ఒకరు చనిపోయారని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరన్నారు. వారికి ప్రగాఢ సాంభూతి తెలిపారు. ప్రవీణ్ కుమార్ డాక్టర్ రఘు, డాక్టర్ సుజిత్, సీనియర్ అసిస్టెంట్ ఉదయ్ నర్సింగ్ గాదె రమేష్, పెదకాసు వినోదకుమార్, నారాయణసింగ్ పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

ఆదివాసి హక్కుల కోసం పోరాడాలి
ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు

ఆదివాసి హక్కుల కోసం పోరాడాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత,ఎమ్మెల్యే సీతక్క పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గట్టమ్మ దేవాలయం వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఎమ్మెల్యే సీతక్క హాజరై మాట్లాడారు. ఆదివాసీల హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేయాలని కోరారు. ఆదివాసీ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







వాజేడు : ఆదివాసీ హక్కులు, ఏజెన్సీ చట్టాల అమలుకు పోరాడాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కోరారు. మండల కేంద్రంలో జెండా ఆవిష్కరించారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసీ సంఘాల జెఏసి ఆధ్వర్యంలో నవాళులర్పించారు. సంఘం జిల్లా కార్యదర్శి దబ్బకట్ల లక్ష్మయ్య, మండల కార్యదర్శి దామోదర్, ఏఎస్పీ జిల్లా నాయకులు బోడెబోయిన సురేష్, ఏఎస్ఎస్ జిల్లా నాయకులు ఎట్టి విద్యాసాగర్, సర్పంచ్లు తల్లడి ఆదినారాయణ,పాయం జయలక్ష్మి, మండల నాయకులు కష్టబాబు, సారబాబు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో బుధవారం ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం నిర్వహించారు. ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో, నత్య ప్రదర్శనలతో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ ఏరియాలో ఉన్న కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆదివాసి జండా ఎగరవేశారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జిల్లా నాయకులు, సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు కొర్నెబెల్లి వీరేశం, మండల కో ఆప్షన్ మహిళా అధ్యక్షురాలు, కామారం సర్పంచ్ రేగ కళ్యాణి మాట్లాడారు. ఆదివాసి హక్కులు, చట్టాలు పరిరక్షణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక వైఖరిపై మండిపడ్డారు. గిరిజనోద్యమ నేతల స్ఫూర్తితో వాటి పరిరక్షణకు మరో పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. తహసిల్దార్ తోట రవీందర్, స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు పాయం కోటేశ్వరరావు, ఆదివాసి నాయకులు కల్తీ రమేష్ గౌరవైన రాజబాబు, సీతారాములు, నర్సాపూర్ సర్పంచ్ మంకిడి నరసింహస్వామి, తదితరులు పాల్గొన్నారు.

కోల్‌బెల్ట్ : ఆదివాసీల హక్కులు, చట్టాల అమలుకు ఆదివాసీలంతా ఐక్యంగా పోరాడాలని ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం నాయకులు, భూపాలపల్లి మున్సిపాలిటీ పదో వార్డు కౌన్సిలర్ బద్ది సమ్మయ్య పిలుపునిచ్చారు. బుధవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు బద్ది సమ్మయ్య, ఎంపీటీసీ బొడ్డు సమ్మయ్య, ఆదివాసీ నాయకపోడ్ సేవా సంఘం జిల్లా నాయకులు శీలం లక్ష్మయ్య, ముంజం సారయ్య లు మాట్లాడారు. అత్యధికంగా ఆదివాసులు ఉన్న భూపాలపల్లి జిల్లాలో డిటిడిఒ కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. మహాదేవపూర్‌లో మాడ కార్యాలయం పునరుద్ధరించాలని, భూపాలపల్లిలో గిరిజన ఆశ్రమ హాస్టల్ కు స్వంత భవనం నిర్మించాలని, చిట్యాల మండలం నైన్‌పాకలో గిరిజన ఆశ్రమ పాఠశాల నిర్మించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బిసులు లక్ష్మయ్య, సీనియర్ నాయకులు గుంటి మల్లయ్య, గుంటి పోచయ్య బిముని శరత్, త్రిజేసి వెంకట్రాజం,యూత్ కార్యదర్శి గంట శేఖర్,సాంస్కృతిక కార్యదర్శి చింతల లక్ష్మి నారాయణ, కాలీనేని సాంబయ్య, బిముని రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాటారం : సమస్యల పరిష్కారం కోసం ఆదివాసులంతా సంఘటితమవాల్సిన అవసరం ఉందని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కాటారం మండల కేంద్రంలో ఆదివాసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా సహాయ కార్యదర్శి దయ్యం వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మద్దులపల్లి సర్పంచ్ గుండపు రమేష్, తైనేని సతీష్, సంగం జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తడ్వాన్ల శ్రీను బెల్లం శరత్, పోలం చిన్న రాజేందర్ బచ్చుల కిరణ్ పెండారి స్వామి ఓనేని మధుసూదన్ కాపుల సారయ్య కాపుల విజయ్ పిట్టల రమేష్, బెల్లం కొండ రాజు, మేకల నరేష్, పోలం సమ్మయ్య, బచ్చుల హరి, పెండరీ సమ్మయ్య, ఇనుముల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని మండలంలోని దసరా గ్రామంలో బుధవారం ఆదివాసి ఉద్యగులు, ఉపాధ్యాయులు, కుల పెద్దలు, యువత, కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తుడుందెబ్బ మండల అధ్యక్షులు వట్టం. సురేష్ జెండా ఆవిష్కరణ చేశారు. సభా అధ్యక్షులుగా ములుగు జిల్లా అధ్యక్షులు చింత కష్ణ వ్యవహరించ గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోదేం కష్ణ ప్రసాద్, ములుగు జెఏసి కన్వినర్ చాప బాబు దొర, సర్పంచ్ ముద్దబోయినరాము, గ్రామ కుల పెద్దలు గొందిరాంచందర్, రవి, పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు, కొమరం నర్సయ్య, మొగిలివల్లి లక్ష్మయ్య,పిజిహెచ్ఎం కల్తీ శ్రీనివాస్, యాలం. ఆదినారాయణ, పూసం. వెంకటేశ్వర్లు, కల్తీ కష్ణ మూర్తి, సిద్దబోయిన రమేశ్వరావు, కోటే శ్రీనివాస్, స్వామి, నర్సింగరావు పాల్గొన్నారు.

అడవి జీవితమే ఆదివాసి జీవనం

గోవిందరావుపేట : అడవి జీవితంలో ఆదివాసి జీవనం అని ప్రధానోపాధ్యాయులు కల్తీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల కర్లపల్లి లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కల్తి. శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆదివాసీ వీరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మల్హర్‌రావు : ఆదివాసీ,గిరిజనులకు రిజర్వేషన్ 10శాతం పెంచి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్ దేనని కాటారం పిఏసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణరెడ్డి అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం మండలంలోని కొయ్యూర్ గ్రామంలో ఘనంగా ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించి జెండా ఆవిష్కరించారు. అనంతరం కొమురం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, బిఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు తాజొద్దీన్, మాజీ జెడ్పిటిసి కొండ రాజమ్మ,సర్పంచ్ లు సిద్ది లింగమూర్తి, అడ్డూరి కుమారస్వామి, ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీనారాయణ, యాదవ సంఘం అధ్యక్షుడు రాజుయాదవ్, ఉపసర్పంచ్ మమత, పాల్గొన్నారు.

ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం



గహలక్ష్మి దరఖాస్తు గడువు పొడగించాలి : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు

జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ ఎదుట యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో సీతక్క మాట్లాడారు. యువత రాజకీయాల్లోకి రావాలి యువత చేతుల్లోనే భవిష్యత్తు ఉందని అన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ యువతను నట్టేట ముంచిన పరిస్థితి ఉందని అన్నారు. ప్రజలు మీ సేవ వద్ద పడిగాపులు కాస్తున్న పరిస్థితి ఉందని, గృహలక్ష్మి గడువు ు పొడిగించాలని అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ బ్లాక్,మండల అధ్యక్షులు అనుబంధ సంఘాల జిల్లా మండల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ జిల్లా, మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

కాటారం :యూత్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాటారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. బుధవారం కాటారం మండలంలోని ప్రధాన కూడలిలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు చేశారు. యువజన కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర, దేశ స్థాయి వరకు అన్ని వర్గాల యువతకి రాజకీయ పరంగా ఎదగడానికి తొలి మెట్టు యూత్ కాంగ్రెస్ వేదిక అని వక్తలు కొనియాడారు. రానున్న రెండు మూడు నెలల్లో ఎన్నికలు జరగనున్నాయని, ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్, నిరుద్యోగ డిక్లరేషన్ పథకాలని ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, డీసీసీ ఉపాధ్యక్షులు గద్దె సమ్మి రెడ్డి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మేడిపల్లి కిరణ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంత్రి నరేష్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉమాశంకర్, సర్పంచ్ లు అంగజాల అశోక్, కోడి రవికుమార్, నేతలు కడారి విక్రమ్, చీమల రాజు, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పాత్ర కీలకం..

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

త్వరలో జరగబోయే అన్ని ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకుల పాత్ర కీలకమని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీ లో పాల్గొని, మాట్లాడారు.రాబోయే రోజుల్లో యువత ముందుండి కాంగ్రెస్ పార్టీ తీసుకొనే నిర్ణయాలను అందరికీ చేరేలా ముందుండి నడిపించాలని, బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన కాంగ్రెస్‌ను ఎవరూ మరువద్దన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి యువజన కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని సూచించారు. అంతకుముందు భూపాలపల్లి పట్టణంలోని 5 ఇంక్లైన్ కమాన్ నుండి ప్రొఫెసర్ జయశంకర్ సార్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జంక్షన్ల మీదుగా హనుమాన్ టెంపుల్ వరకు భారీ బైక్ ర్యాలీ తీశారు. బైక్ ర్యాలీ మధ్యలో ప్రొఫెసర్ జయశంకర్ సార్, అంబేద్కర్, ఇందిరా గాంధీ విగ్రహాలకు గండ్ర సత్యనారాయణ రావు పూలమాలలు వేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను జీఎస్సార్ తో కలిసి ఆవిష్కరించిన యువజన కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్ ఆవిష్కరించారు. పార్టీ సీనియర్ నాయకులు, పలు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్లు, జిల్లా మహిళా



కాంగ్రెస్ అధ్యక్షురాలు, పలువురు మహిళా కాంగ్రెస్ నాయకులు, మండలాల నాయకులు ఉన్నారు.

మహాత్మా గాంధీ, నెహ్రూ, వల్లభాయ్ పటేల్ త్యాగఫలమే క్విట్ ఇండియా ఉద్యమం

భూపాలపల్లి టౌన్ : మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ త్యాగఫలమే క్విట్ ఇండియా ఉద్యమం అని, వారి హృదయాల్లోంచి పుట్టిన ఉద్యమం క్రమంగా మహోద్యమంగా రూపు దాల్చిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డీసీసీ ప్రెసిడెంట్ అయిత ప్రకాష్ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించారు. పీసీసీ సభ్యులు చల్లూరి మధు, ఎస్టీ సెల్ జిల్లా విభాగం చైర్మన్ పోరిక సమయ్య నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, స్వప్న రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అజ్మీరా జంపన్న, ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, చింతలపల్లి మలహల్రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్, కోట రాజబాబు, భూపాలపల్లి రూరల్ అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య, తదితర జిల్లా, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పనిచేస్తాం

మల్హర్‌రావు : దేశం,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్ అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ దళిత విభాగం రాష్ట్ర సర్వసభ్య సమావేశం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సి విభాగం అధ్యక్షుడు నాగరి గారి ప్రీతం ఆధ్వర్యంలో నిర్వహించారు. జాతీయ కాంగ్రెస్ ఎస్సి విభాగం అధ్యక్షుడు రాజేష్ లిలోతీయా హాజరై మాట్లాడారు. ఢిల్లీ నుంచి గల్లి వరకు కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్,వి.హెచ్ హన్మంతరావు, సిరిసిల్ల రాజయ్య, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మహాముత్తారం : మహా ముత్తారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జటోత్ వంశి రాజ్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక యూత్ కాంగ్రెస్సే అన్నారు. నజీర్ ఖాన్, టౌన్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సుధాకర్ గౌడ్,ఉప సర్పంచ్ వేముల మధుకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కొండ గొర్ల అశోక్, మహా ముత్తారం గ్రామ యూత్ అధ్యక్షుడు మాడెం ప్రసాద్, పెగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రామగిరి రాజయ తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు-మన బడి పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-గణపురం



మన ఊరు-మన బడి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని డీఆర్‌డీఓ పీడీ పురుషోత్తం అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న పనులు పరిశీలించి ఆయన మాట్లాడారు. మన ఊరు మనబడిలో నిర్మిస్తున్న పాఠశాల బిల్డింగులను పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్మించిన ఇంకుడు గుంతలను పరిశీలించారు గ్రామా లలో ప్రతి ఒక్కరు ఇంటింటికి ఇంకుడు గుంత నిర్మించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్ పంచాయతీ కార్యదర్శి విజేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు

నగరంపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-గణపురం

మండలంలోని నగరంపల్లి గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి సర్పంచ్ ఆలూరి కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మి సర్పంచ్ కుమారస్వామి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగిస్తేనే జీవితకాలం రోగ నిరోధక శక్తి పెంచుతుందన్నారు పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రు పాలు తాగిస్తే తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆరు నెలలపాటు బిడ్డకు తల్లి పాలే శ్రేష్టమన్నారు. తల్లిపాలు తాగిన వారు చురుకుగా ఉంటారని తెలిపారు. బిడ్డకు పాలు ఇవ్వకపోతే కలిగే నష్టాలను వివరించారు. అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు

ఇకపై సీఎం పీఎఫ్ చిట్టీలతో పనిలేదు

నవతెలంగాణ- కోల్ బెల్ట్

ఇకపై సింగరేణి ఉద్యోగులు సీఎం పిఎఫ్ చిట్టీల కోసం ఎదురుచూడాల్సిన పనిలేదని, అందుకోసం సీఎం పిఎఫ్ వారు ప్రత్యేక వెబ్ పోర్టల్ ను రూపొందించడం జరిగిందని సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ (గోదావరిఖని) హరి పచౌరీ అన్నారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి జిఎం కార్యాలయంలో జిఎం బళ్ళారి శ్రీనివాసరావు అధ్యక్షతన సీఎం పిఎఫ్ త్రైపాక్షిక సమావేశం, పెన్షన్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. హరి పచౌరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సిఎంపీఎఫ్ జమ, రాశి వివరాలను వెబ్ పోర్టల్‌లో ఎలా తెలుసుకోవాలో అధికారులకు అవగాహన కల్పించారు. సీఎం పీఎఫ్, పీఎఫ్ దరఖాస్తులు నింపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం వెంకటయ్య, డీజీఎం (క్వాలిటీ) కవింద్ర, ఏరియా అధికార ప్రతినిధి అజ్మీరా తుకారం, డాక్టర్ సురేష్, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, పర్సనల్ మేనేజర్ శివకేశవ రావు, డివై పిఎంలు శ్యాంప్రసాద్, క్రాంతి కుమార్, ఏరియాలోని ఆయా గనుల మేనేజర్లు, సంక్షేమ అధికారులు, యూనియన్ నాయకులు బడితల సమ్మయ్య(టీబీజీకేస్), మోట పలుకుల రమేష్ (ఏఐటీయూసీ), జోగబుచ్చయ్య (ఐఎన్టియుసి), తోగరి శ్రీనివాస్ (సిఐటియు) తదితరులు పాల్గొన్నారు.

తాత్కాలికంగా జీపీ కార్మికుల సమ్మె విరమణ

నవతెలంగాణ-మల్హర్‌రావు

తమ సమస్యలను పరిస్కారం చేయాలని గత నెల రోజులుగా పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెను తెలంగాణ పంచాయతీ రాజ్ మంత్రి ఎర్రవెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు తాత్కాలిక సమ్మె విరమణ చేస్తున్నట్టుకుగా పంచాయతీ కార్మికుల సంఘము మండల అధ్యక్షులు కనుకల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నారా శేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు జాలిగాబ్ శ్రీకాంత్, రవీందర్ బుధవారం ఎంపిడిఓ నరసింహమూర్తికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిస్కారం చేయకుంటే రాష్ట్ర, జిల్లా జెఏసీ ఆదేశాల మేరకు ప్రణాళిక ప్రకటించనున్నట్లు తెలిపారు.

ప్రజల ఆందోళన

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలో కొయ్యూర్ గ్రామంలోని ప్రధాన రహదారి ప్రక్కనున్న పెట్రోల్ బంకులో కల్తీ పెట్రోల్,డీజిల్ విక్రయిస్తున్నారని యజమానిపై సంబంధించిన అధికారులు చర్యలు తీసుకోవాలని బుధవారం వళ్లెంకుంట మాజీ సర్పంచ్ భాద్రపు సమ్మయ్య తోపాటు పలువురు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడారు పెట్రోల్ బంకులో యజమాని ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నట్లుగా చెప్పారు. బంకులో మౌలిక వసతులైన మరుగుదొడ్లు,లైటింగ్స్, తాగునీరు, బంకు ఆవరణలో ఫ్లోరింగ్ తది తరవి లేకపోవడమే కాకుండా పెట్రోల్,డీజిల్ కల్తీమయంగా ఉండటంతో వాహనాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విసయాలపై సంబంధించిన మండల అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు బంకుపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచాలి

నవతెలంగాణ-వాజేడు

గహలక్ష్మి దరఖాస్తుల గడువు పెంచాలని కోరుతూ తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి దబ్బకట్ల లక్మయ్య మాట్లాడుతూ అర్హులైన వారి నుండి గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు ఆహ్వానించి, దరఖాస్తులు స్వీకరణకు తక్కువ రోజులసమయం కేటాయించడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సర్టిఫికెట్ ల తయారీకి, దరఖాస్తు చేసుకొనుటకు సమయం సరిపోవట్లేదని అన్నారు. గృహలక్ష్మి దరఖాస్తులు స్వీకరణకు గడువు పెంచాలని కోరారు. సంఘం మండల కార్యదర్శి దామోదర్, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బచ్చల కష్ణబాబు, అధ్యక్షులు గుగ్గిళ్ల దేవయ్య, కాంగ్రెస్ నాయకులు విక్రాంత్, బొల్లె డేనార్జన్, ఐద్వా నాయకురాలు లలిత, మండల నాయకులు ఉయిక రాజేష్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామానికి చెందిన బత్తుల మల్లయ్యకు మంజూరైన రూ.8000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం బీఆర్ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, మాజీ అధ్యక్షుడు తాజొద్దీన్,సర్పంచ్‌లు సిద్ది లింగమూర్తి, అడ్డూరి కుమారస్వామి,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహాముత్తారం ఇన్‌చార్జి తహసీల్దార్‌గా సందీప్

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం ఇన్‌చార్జి తాసిల్దార్‌గా సందీప్ బుధవారం బాధ్యతలు చేపటారు. ఇక్కడ విధులు నిర్వహించిన తాసిల్దార్ శ్రీనివాస్ బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఇన్‌చార్జి తాసిల్దార్‌గా సందీప్ బాధ్యతలు తీసుకున్నారు. కాగా రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల తహశీల్దార్ గా వై.శ్రీనివాస్ ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు బుధవారం తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పనుల నిమిత్తం తహశీల్దార్ కార్యాలయానికి వస్తున్న రైతులకు,ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం శాలువతో తహశీల్దార్ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తాడిచెర్ల పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, సర్పంచ్ లు పులిగంటి మమత నర్సయ్య అడ్డూరి కుమారస్వామి,కాళేశ్వరం డైరెక్టర్ బండి రాజయ్య మంథని మార్కెట్ డైరెక్టర్ అజ్మీరా సమ్మయ్య,వార్డు సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ)

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆగస్టు 9న తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంపేటి రాజయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. బుధవారం సెకండ్ షిఫ్టులో ఏరియాలోని కేటీకే ఆరో గనిలో కార్మికులను కలిసి సింగరేణి ప్రైవేటీకరణ అంశంపై నల్ల బ్యాడ్జీలు ధరింపచేసి నిరసన తెలిపారు. బిజెపి ప్రభుత్వం కోలిండియా వాటాను అమ్మటం, బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణ చేయడం, అందులో భాగంగా సత్తుపల్లి ,పెనగడప, శ్రావణపల్లి,కేకే-6 బ్లాక్ లను ప్రైవేటీకరణ చేయడానికి పూనుకున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొగ్గు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐసిడబ్ల్యుఎఫ్-సిఐటియు) నిరసన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాలను, కోల్ ఇండియా వాటాను అమ్మకాన్ని, గనుల ప్రైవేటీకరణను, కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకించాలని ఈ సందర్భంగా కోరారు.కార్మికులంత పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన మునుకుంట్ల రణధీర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. రణధీర్ తో పాటు ఇంటర్ చదువుకున్న పూర్వ విద్యార్థులు విషయం తెలుసుకొని బుధవారం సందర్శించి రణధీర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రూ. 10వేల నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పెంబర్తివినయ్, రమేష్, కిషోర్, నాగరాజు, దుప్పటి శ్రీనివాస్, బేతి రంజిత్, రాకేష్ గౌడ్, వినయ్, మధుకర్, ప్రశాంత్, సతీష్, రాము, నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఎంపీటీసీల గైర్హాజర్.. వీగిపోయిన విశ్వాసం..

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిషత్ అధ్యక్షుడు బాదావత్ విజేందర్ పై వేసిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది, దీంతో పదవి కాలం పూర్తయ్యేంతవరకు ఆయన ఎంపీపీగా కొనసాగా అవకాశాలు ఉన్నట్లు మెండుగా వినిపిస్తున్నాయి, మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆర్డీవో కే.కృష్ణవేణి ఆధ్వర్యంలో అవిశ్వాస బలనిరూపణ సమావేశం నిర్వహించనుండగా, ఎంపీటీసీ సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో ఎంపీపీపై ప్రవేశపెట్టిన అవిశ్వాసం వీగిపోయింది, ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు సభ్యులు ఎవరు హాజరు కాకపోవడంతో ఎంపీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాసం వీగిపోయినట్లు విజేందర్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, నాకు అండగా నిలిచిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి, ఎంపీటీసీలకు, సర్పంచులకు, ప్రజా ప్రతినిధులకు, గిరిజన ,బహుజన అన్ని కుల సంఘాలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టిఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు స్వీట్లు పంచి బాణ సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

న్యూ శాయంపేట ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉత్సవం



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండలోని న్యూశాయంపేట ఉన్నత పాఠశాలలో బుధవారం పిల్లల్లో గణితంపట్ల ఆసక్తిని పెంపొందించుటకు గణితంలోని మౌలిక అంశాలలో పట్టు సాధించుటకు రీజనల్ సైన్స్‌సెంటర్ వరంగల్ వారి సౌజన్యంతో పాఠశాలలో గణిత ఉత్సవము జరుపుకోవడం అయినది. ఈ సందర్భంగా గణిత సహ పాఠ్యాంశాలలో మూడురకాల పోటీలు నిర్వహించడమైనది. గణిత ప్రతిభా పాటవ పరీక్ష, గణిత ప్రాజెక్టులు ఎగ్జిబిట్లు, నాకు ఇష్టమైన భారతీయ గణిత శాస్త్రవేత్త (-ఉపన్యాస పోటీ)పై మూడు విభాగాలలో దాదాపు 100 మం ది విద్యార్థులు జూనియర్లు, సీనియర్లు విభాగాలుగా పోటీపడి వివిధ గణిత ప్రదర్శనల ద్వారా ప్రత్యక్ష అనుభవము గడించారు. ఈ గణిత ప్రదర్శనలకు మరియు పోటీలకు గణిత ఉపాధ్యాయులు శ్రీ తౌటం భాస్కర్ మరియు నరేందర్ లు విద్యార్థులకు సహకరించారు. చివరలో ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్ ఎం ఎం స్వామి గారి అధ్యక్షతన బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రీజినల్ సైన్స్ సెంటర్ టీఎస్ కాస్ట్ నుండి విజేతలకు బహుమతులు మరియు అందరు విద్యార్థులకు రిఫ్రెష్మెంట్ అందించారు. ఈ సందర్భంగా అతిథులు టీఎస్ కాస్ట్ ప్రాజెక్టు అసోసియేట్ అనిల్, కో-ఆర్డినేటర్ రాములు ఈ పోటీ ప్రపంచంలో గణితం ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్వర్టుకు మరమ్మతు పనులు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాకలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వచ్చిన వరద నీటి తాకిడికి దళితకాలనీ మంచినీటి బావికి వెళ్లే దారిలో కల్వర్టు పూర్తిగా ధ్వంసమైంది. కొన్ని రోజుల నుండి పంట పొలాలకు వెళ్ళే గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో స్పందించిన స్థానిక సర్పంచ్ అ బ్బు ప్రకాశ్ రెడ్డి బుధవారం కల్వర్టు శాశ్వత మరమ్మతు పనులు చేపట్టారు. జేసీబీ తో పగిలిన పైపులను తొలగించి, నాణ్యమైన కొత్త పైపులు వేసి కల్వర్టు పనులను చేపడుతున్నారు. కల్వర్టు పనులు చేపడుతున్న సర్పంచ్ ప్రకాష్ రెడ్డికి గ్రామస్తులు, రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గట్టు సుజాత రవి, వార్డ్ సభ్యులు బొడ్డుల మొగిళి, కొగిల కిరణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఈనెల 9 నుండి 30 వరకు 'నా మట్టి నాదేశం'

హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ

నవతెలంగాణ-హన్మకొండ

ఆజాది కా అమతోత్సవంలో భాగంగా ఆగష్టు 09 నుండి 30 వరకు "నా మట్టి నా దేశం" కార్యక్రమం నిర్వహించాలని భారతీయ జనతా పార్టీ కేంద్ర శాఖ నిర్ణయించడం జరిగింది. అందులో భాగంగా బుధవారం హనుమకొండ హంటర్ రోడ్‌లోని బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ధైర్యవంతులను/ వీరులను స్మరించుకుంటు మాజీ సైనికులను హనుమకొండ జిల్లా బిజెపి అధ్యక్షురాలు రావు పద్మ శాలువ సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ మోర్చ జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్, మాజీ సైనికులు హరిబాబు, యువ మోర్చ నాయకులు పవన్, శ్యాం, శ్రీకాంత్, రవితేజ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతు గతం నుండి స్ఫూర్తి పొందుతూ ఐక్య, నవ భారతం వైపు విజయవంతంగా సాగుతున్న దేశ పయనంలో అన్ని రుగ్మతల నుండి విముక్తి కలిగేలా క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం నుం డి అవినీతి, అరాచక, కుటుంబ, పాలన రాజకీయాలను సంపూర్ణంగా నిర్మూలిస్తామని ప్రతిన పూనుదాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. అదే విధంగా స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించి మనకు స్వేచ్ఛను అందించిన పోరాట యోధులను స్మరిస్తూ ప్రధాని నరేంద్ర మోడీనాయకత్వంలో జరుగుతున్న నవ భారత నిర్మాణంలో భాగస్వామ్యం కావడమే ఘన నివాళి అని అన్నారు.

పేదల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నాం

తూర్పు ఎమ్మెల్యే నరేందర్



నవతెలంగాణ-కాశిబుగ్గ

నియోజకవర్గ అభివద్దే లక్ష్యంగా, పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా తాము పని చేస్తున్నామని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. 18వ డివిజన్ లేబర్ కాలనీలో రూ.21.56లక్షల వ్యాయంతో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను బుధవారం ఎమ్మెల్యే నరేందర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్‌ల సహకారంతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పరుస్తున్నట్లు తెలిపారు.అజాంజాహి మిల్ గ్రౌండ్‌లో నిర్మిస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయం వల్ల ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో స్థానిక కా ర్పొరేటర్ వస్కుల బాబు, డివిజన్ అధ్యక్షుడు గడ్డమీది రాజేష్‌లు పాల్గొన్నారు.

బీజేపీ హటావో దేశ్‌కి బచావో

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం : కార్మిక సంఘాలు

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట కార్మిక సంఘాల మహాధర్నా







నవతెలంగాణ-సుబేదారి

వందలాదిగా పాల్గొన్న ఉద్యోగులు కార్మికులు నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పోరేట్ అనుకూల కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మందబలంతో బరితెగించి ప్రజాకార్మిక వ్యతిరేక విధానాలను పరిపాల న ను కొనసాగిస్తున్నదని జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగసంస్థలను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పోరేట్లకు అమ్మి వేస్తుందని డీజిల్ పెట్రోల్ వంటగ్యాస్ ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. బిజెపి అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయాలని ఆయన పిలుపునిచ్చారు కేంద్ర కార్మిక సంఘాలు రెండు రోజుల దేశవ్యాప్త మహాధర్నాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మొదటిరోజు హనుమకొండ కలెక్టరేట్ ఎదుట సిఐటియు, ఏఐటియుసి, బీఆర్టియు, ఐఎఫ్టియు టిడిపి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట మహాధర్నా జరిగింది ఈ ధర్నాలో దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధానమంత్రి ఉద్యోగాలు ఇవ్వకపోగా నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్నాడని కనీస వేతనాలు అమలు చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేస్తూ ప్రజాసంపదలను లూటీ చేస్తున్నాడని ఆయన విమర్శించారు కార్మికులు పోరాడి సాధించుకున్న పని గంటలను తగ్గిస్తూ యాజమాన్యాలకి అనుకూలంగా రోజుకు 12నుండి 15 గంటలు పని చేయిస్తున్నాడని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని తోయబెట్టారు స్వదేశీ నినాదంపేరుతో విదేశీ జపం చేస్తున్నాడని బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా స్ఫూర్తి తోటికార్మికులు ప్రజలు ఉద్యోగులు ఐక్యంగా బిజెపిని రాబోయేఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ 4 లేబర్ కోడులను రద్దు చేయాలని రైతాంగానికి కనీస మద్దతు ధర ప్రకటించాలని కాంట్రాక్టు విధానం రద్దుచేసి కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని అన్నారు. అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజనం పశుమిత్రుల కార్మికులను చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించి ప్రభుత్వ ఉద్యోగులుగా నియమించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఎంవీ యాక్ట్ 2019 ఎలక్ట్రిసిటీ బిల్లు 2022ను వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర సర్కార్ ప్రభుత్వ రంగ మౌలిక వసతులు సహజ వనరులను కార్పోరేట్లులూటీ చేసే విధానపర నిర్ణయాలను మోడీ ప్రభుత్వం అమలు చే స్తుందని వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగసంస్థల్లో 100శాతం వాటాలు తెగ నమ్ముతున్న దన్నారు. నేషనల్ పైపులైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో 30 ఏళ్ల నుండి 99 ఏళ్లకు పెట్టుబడి కార్పోరేట్‌దారులకు దారాదత్తం చేస్తూ జాతీయ రహదారులు రైళ్లు, విద్యుత్ స్టేషన్లో ట్రాన్స్మిషన్ ,సమరు, సహజవాయువు పైపులైన్లు, బొగ్గు గనులు, టెలికం, విమానాశ్రయాలు, ఓడరేవులు ,ఎఫ్సిఐలు మొత్తం కూడా ప్రైవేటీకరణ చేస్తున్నాడని రమేష్ తీవ్రంగా దుయ్యబట్టారు . దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

ఈ మహా ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట బిక్షపతి, బిఆర్టియు జిల్లా నాయకులు నాయనిరవి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రి బిక్షపతి , కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మర్రి యాదవరెడ్డి, పుల్ల శ్రీనివాస్, సిఐటియు నాయకులు గాదె ప్రభాకర్ రెడ్డి ,మెట్టు రవి, బొట్లచక్రపాణి, పుల్లా అశోక్ ,ఎస్ రజిత, వేల్పుల సారంగపాణి, వీరన్ననాయక్ ఏఐటీయూసీ నాయకులు జక్కు రాజు, ఐఎన్టీయుసి నాయకులు మామిడి శ్యామ్‌సుందర్, ఐఎఫ్టియు నాయకులు నున్న అప్పారావు, ఆరెల్లి కృష్ణలతో పాటు వందలాదిమంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆరె కులస్తులకు సముచిత న్యాయం కల్పించాలి



పరకాలలో నాగుర్ల వెంకన్నకు టికెట్ ఇవ్వాలి

ఆరె కుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చిరంజీవి

నవతెలంగాణ-హన్మకొండ

ఆరె కులస్తులకు సముచిత న్యాయం కల్పించాలని పరకాలలో నాగూర్ల వెంకన్నకు టికెట్ కేటాయించాలని విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు మోటే చిరంజీవి డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్ క్లబ్‌లో ఆరెకుల విద్యావంతుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆరెకుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మోటె చిరంజీవి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 23 జిల్లాలలో ఆరె కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని అన్నారు. 20 నియోజకవ ర్గాలలో20వేల పైచిలుకు ఓట్లతో ఆరెకులస్తులు ఉన్నారని, ఒక పార్టీ నుండి అభ్యర్థి గెలవాలంటే ఆరె కులస్తుల ఓట్లు అతిప్రాధాన్యం అని అన్నారు. గెలుపు ఓటములను శాసించేది ఆరె కులస్తుల ఓట్లే అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో 2001 నుండి పనిచేస్తున్నటువంటి నాగుర్ల వెంకటేశ్వర్లుకు పరకాల టికెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఇస్తానని ఇవ్వలేదని, మొన్న మేయర్ కూడా ఇస్తానని చివరి వరకు ఇవ్వలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆరెలపై ఇంత కక్ష ఎందుకని కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. పార్టీని నమ్ముకొని పార్టీ జెండాలు మోసినటువంటి వారిని పార్టీ పక్కన పెడుతుందని అన్నారు. కండువాలు మార్చుకొని ఇతర పార్టీల నుండి వచ్చినటువంటి వారికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. చట్టసభల్లో ఆరె కులస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరె కులస్తుల లో జిల్లాలలో ఉన్నటువంటి విద్యార్థి, ఉద్యమ కారు లకు నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆరె కులస్తులుఎక్కువగా ఉన్నటువంటి ప్రాంతాలలో ఆరె కులస్తు లకే ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీ టికెట్లు ఇవ్వాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. తక్కువ శాతం ఉన్న కుల స్తులకు పెద్దపీట వేస్తున్నారని ఎక్కువ శాతం ఉన్నటువంటి ఆరె కులస్తులను పక్కన పెడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. చత్రపతి శివాజీ వారసులను కాపాడుకోవడం కూడా బిఆర్ఎస్ పార్టీకి ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఒకవేళ బిఆర్ఎస్ పార్టీ ఆరెలకు స్థానం కలిగించకపోతే ఆరేలంతా ఐక్యతగా పనిచేసి,ఆరె లకు పెద్దపీట వేస్తున్నటువంటి పార్టీలకే మద్దతు ఇస్తారని తెలిపారు. ఆరెకులస్తులు వ్యవసాయ ఆధారిత రైతులుగా ఉన్నారని, రైతులకు న్యాయం చేస్తున్నానని చెప్పే కేసిఆర్ ఆరె కులస్తులకు న్యాయం చేయడం లేదని, ఎన్ని నామినేటెడ్ పదవులు ఇచ్చారో తెలపాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.చత్రపతి శివాజీ మహారాజ్ వారసత్వాన్ని పౌరుషాన్ని కలిగినటువంటి ఆరె కులస్తులు తెగువతో కష్టించి పనిచేసారే తప్ప పార్టీని వీడలేదని అలాంటివారికి రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించాలని కేటీఆర్ గారికి విజ్ఞప్తి చేశారు. మాకన్నా తక్కువ జనాభా ఉన్నటు వంటి కులానికిఎమ్మెల్సీ,ఎమ్మెల్యే,మేయర్ లాంటి పదవులను ఇచ్చారని, ఆరేలకు మాత్రం మొండి చే యి చూపించారని విమర్శించారు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి ఊరురా జెండా గద్దె లు నిర్మించి తెలంగాణ నినాదాన్ని పల్లె పల్లెకు మోసుకెళ్లినటువంటి ఉద్య మకారుడు నాగుర్ల వెంక న్న అని అన్నారు. పార్టీకి విధేయుడుగా ఉన్నటువంటి నాగుర్ల వెంకన్నను చట్ట సభల్లో ప్రాతినిధ్యం కలి గించేలా చేయాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి విజ్ఞప్తి చేశారు. కెసిఆర్ ప్రభుత్వం ఆరెకులస్తులను తీ వ్రఅన్యాయం చేస్తుందన్నారు. ఓట్లకోసం మాత్రమే అరెకులస్తులను వాడుకుంటుందని, ఎలక్షన్స్ అయిపోయిన తర్వాత ఆరెలకు ముచిత న్యాయం కల్పించడం లేదని అన్నారు.

మభ్యపెట్టి మాత్రమే రాజకీయాలు చేస్తున్నారని అన్ని పార్టీలకు హెచ్చరించారు.రాజకీయాలలో ఆరె కులస్తులు సామాజికంగా ఆర్థికంగా చతికిల పడ్డారని, బంగారు తెలంగాణ అని చెప్పుకునేటువంటి ప్రభుత్వం ఆరె కులస్తుల కంటే తక్కువ పర్సంటేజీ జనాభా ఉన్నటువంటి వారికి పెద్దపీట వేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెకుల విద్యావంతుల వేదిక సలహాదారు పేర్వాల లింగమూర్తి,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఇంగే రాజు, జిల్లా నాయకులు కోలే కష్ణ, గైకాడి స్వామి, అశోక్, యుగేందర్, నాగరాజు, అంబీరు శ్రీకాంత్, మోహన్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పొడించాలి

సీపీఎం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి ఎం.సాగర్



నవతెలంగాణ-మట్టెవాడ

రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలం ఉంటే 3లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి అందిస్తామని చెప్పి కేవలం 3రోజుల గడువు మాత్రమే ఇచ్చి దరఖాస్తు పెట్టుకోమని ప్రకటించడం అన్యాయమని ఈ గడువును పెంచాలని సిపిఎం రంగసాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టిఏ జంక్షన్‌వద్ద ఉన్న పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గహలక్ష్మి కోసం మూడురోజుల గడువుఇవ్వడం ఏంటని ప్రశ్నించారు, బార్‌షాపులకు 15 రోజుల గడువు పెట్టిన ప్రభుత్వం పేదల ఇల్లు నిర్మాణాలకు ఉపయోగపడే గృహలక్ష్మికి మాత్రం మూడు రోజులు గడువు పెట్టడం చూస్తుంటే ఈ పథకాన్ని పేదలకు దూరం చేయడమే ఉద్దేశంగా కనిపిస్తుందని అన్నారు. మూడురోజుల లోనే కులము, నివాసము, ఆదాయం, భూమి పేపర్లు, రేషన్ కార్డు,బ్యాంకు ఖాతా, ఓటరు కార్డు, ఫోటోలు ఇవన్నీ సమకూర్చుకోవడం ఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వమే చెప్పాలనీ పైగా ఈమూడురోజుల పాటు తహసిల్దార్లు అందుబాటులో ప్రజలకు దొరకడం లేదని ఎలక్షన్ల ట్రైనింగ్ అని హైదరాబాదు చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఆన్‌లైన్ పద్ధతి కాకుండా ఆఫ్ లైన్ పద్ధతి అనగా కలెక్టర్, మున్సిపాలిటీ, రెవెన్యూ కార్యాలయాల వద్ద బాక్స్‌లలో దరఖాస్తు వేయమనడం ఎంత వరకు సమంజసం ఇచ్చిన అప్లికేషన్లకు ఎక్నాలెడ్జ్ మెంట్ ఇవ్వకపోవడం అంటే నిరుపేదలను మోసం చేయడమే అవుతుందన్నారు. ప్రస్తుతంపెరిగిన ఇసుక, సిమెంటు ధరలను దష్టిలో పెట్టుకొని 3 లక్షలలో ఇల్లు నిర్మాణం సాధ్యం కాదు కాబట్టి 5 లక్షల రూపాయలకు పెంచాలని ఎం. సాగర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం పేదల పక్షాన ఆలోచించి గహలక్ష్మి దరఖాస్తు గడువు పొడగించాలని డిమాండ్ చేశారు.

సంఘటితంతోనే హక్కుల సాధన



నవతెలంగాణ-శాయంపేట

పద్మశాలి కులస్తులు సంఘటితంగా ఉండి, తమ హక్కులను సాధించుకోవాలని టిఆర్ఎస్ మండల గౌరవ అధ్యక్షులు, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీ ముందు బుధవారం పద్మశాలీల రాజ్యాధికార సాధన కోసం రాజకీయ పార్టీలకతీతంగా ఈనెల 13న కోరుట్లలో చేపడుతున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని జయప్రదం చేయాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను చంద్రప్రకాష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కులస్తులకు రాజకీయ పార్టీలు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, కేవలం ఓటు వేసే యంత్రాలుగానే చూస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంలో మన వాటా సాధించుకోవాలంటే అత్యధిక జనాభా కలిగిన పద్మశాలీలు తమ ఓటు బ్యాంకు శక్తిని ప్రదర్శించాలని, అన్ని రాజకీయ పార్టీలు పద్మశాలీలకు రాజకీయ గుర్తింపు ఇవ్వడమే కాక సీట్లు, టికెట్లు కేటాయించాలని అన్నారు. ఈనెల 13న కోరుట్లలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరికి పద్మశాలీలు కుటుంబ సభ్యులతో సహా హాజరై లక్షలాది మందితో మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అడ్హక్ కమిటీ అధ్యక్షులు వావిలాల వేణుగోపాల ప్రసాద్, స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, సొసైటీ చైర్మన్ మామిడి శంకర్ లింగం, నాయకులు సామల మధుసూదన్, బాసాని లక్ష్మీనారాయణ, గుర్రం అశోక్, వంగరి సాంబయ్య, సామల మల్లయ్య, కందగట్ల ప్రకాష్, సొసైటీ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

జహీరుద్దీన్ అలీ ఖాన్ మతికి నివాళులర్పించిన జర్నలిస్టులు

నవతెలంగాణ-శాయంపేట

సియాసత్ పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ అకాల మరణానికి చింతిస్తూ శాయంపేట మండల జర్నలిస్టులు సంతాపం ఘటించి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో మంగళవారం రాత్రి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కొవ్వొత్తులతో సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమానికి న్యూస్-10 ఎడిటర్ చెన్నా రామకృష్ణ, జననిర్ణయం ఎడిటర్ దామెర రాజేందర్‌పాల్గొని సంతాపం ప్రకటించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘం మండల అధ్యక్షులు బాల్నే తిలక్‌బాబు మాట్లాడుతూ గద్దర్ అంతిమయాత్రలో పాల్గొన్న సియాసత్ పత్రికమేనేజింగ్ డైరెక్టర్ జహీరుద్దీన్ అలీ ఖాన్ గుండెపోటుతో మరణించడం బాధాకరమైన విషయమన్నారు. ఆయన మరణం పత్రికా రంగానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్ కుమార్, దుంపల మహేందర్ రెడ్డి, మంత్రి రమేష్, రంగు శ్రీధర్, కొత్తపల్లి నవీన్, కొమ్ముల సతీష్, బుచ్చిబాబు, వేణు, క్రాంతి, దేవ్ సింగ్, మల్లికార్జున్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి

నవతెలంగా-పర్వతగిరి

మండలంలోని టి.సోమారం గ్రామ సర్పంచ్ రాపాక రేణుక - నాగయ్య, మరియు ఆరూరి సోషల్ మీడియా గ్రామ ఇంచార్జ్ రాపాక మధు ఆధ్వర్యంలో బుధవారం సాయిచంద్, గద్దర్ లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనం కోసం గొంతెత్తి, పాటలతో ప్రజల్లో చైతన్యం నింపిన అమర ప్రజాగాయకులు,సాయి చంద్, గద్దర్ ల నిష్క్రమణ తెలంగాణ రాష్ట్రానికి, సమాజానికి తీరని లోటని అన్నారు.వారు భౌతికంగా దూరమైనా, వీళ్ళ ఇద్దరి జ్ఞాపకాలు పాటల రూపంలో నిరంతరం ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువును పొడిగించాలి : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.లక్షల సహాయం అందజేయడానికి ప్రవేశపెట్టిన గహలక్ష్మి పథకం దరఖాస్తు చేసుకోవడానికి గడువు తేదీని పొడిగించాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తికి గహలక్ష్మి దరఖాస్తు గడువును పెంచాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గహలక్ష్మి పథకం కోసం ప్రజలను ఈ నెల 10 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు. గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి ప్రజలు పడు తున్న ఇబ్బందులను గుర్తించి ఉన్నతాధికారులు దరఖాస్తు గడువు తేదీని పొడిగించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో జన్ను సతీష్, సందీప్ పాల్గొన్నారు.

మద్యం షాపు టెండర్ల దరఖాస్తుల స్వీకరణను పరిశీలించిన కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

మద్యం షాపులను కేటాయించేందుకు చేపడుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్ర మాన్ని జిల్లా కలెక్టర్ శశాంక బుధవారం సందర్శించి పరిశీలించారు.ఐడిఓసిలోని మొదటి అంతస్తులో మహబూబాబాద్, తొర్రూరు, గూడూరులకు కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు డిఆర్డిఓ సన్యాసయ్య, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు ఎర్రయ్య, బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి నరసింహ స్వామిలతో కలిసి ధరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలించారు.ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు కిరణ్ కుమార్ దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్ల తీరును కలెక్టర్‌కు వివరించారు.దరఖాస్తు స్వీకరణలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా నిబంధనల మేరకు ధ్రువీకరణ పత్రాలను పరిశీలన చేయిస్తూ దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు.

సమ్మె విరమణ పత్రాన్ని అందించిన గ్రామ పంచాయతీ సిబ్బంది



నవతెలంగాణ-బచ్చన్నపేట

గ్రామపంచాయతీ సిబ్బంది తాత్కాలిక సమ్మెను విరమిస్తున్నట్లు మండల ఎంపీడీవో రఘు రామకృష్ణకు బుధవారం పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగం సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా గ్రామపంచాయతీ సిబ్బంది కోరుతున్న షరతులను ప్రభుత్వం పరిశీలిస్తుందని త్వరలోనే వారికి ప్రభుత్వం తీపి కబురు చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ మాసాపేట రవీందర్ రెడ్డి, జనగామ మున్సిపల్ కౌన్సిలర్ మల్లవరం అరవింద రెడ్డి,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

నిరసన దీక్ష వద్ద మద్దతు తెలిపిన కొమ్మూరి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఏఎన్ఎంలు తమ సమస్యల పరిష్కారం కోసం రోజుల తరబడి నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీని ప్రభుత్వం స్పందించడం లేదని,వారిన్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ఏఎన్ఎంలు చేపట్టిన నిరసన దీక్ష వద్దకు ఆయన బుధవారం చేరుకొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దు చేయాలని, ఎలాంటి రాత పరీక్షలు లేకుండా ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని, ఏఎన్ఎంలు 20 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారని చెప్పారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని కుటుంబాలకు దూరంగా ఉంటూ పిల్లలకు దూరంగా ఉంటూ కష్టపడి సేవలు అందించాలని కొనియాడారు. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని ఏఎన్ఎంలు కొన్ని సంవత్సరాలుగా అనేక రూపాలలో పోరాటాలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పేస్కేలు వర్తింపజేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్ధారెడ్డి, నర్సింగరాజు, సిద్దయ్య, నర్సిరెడ్డి, దాసరి క్రాంతి, పిట్టల సతీష్ తదితరులు ఉన్నారు.

చదువుల తల్లికి కడియం భరోసా

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ఇంటికి పెద్ద దిక్కు అయిన తండ్రి అకాల మరణం చెందడంతో చదువుకునేందుకు డబ్బులు లేకపోవడంతో బీఎస్సీ నర్సింగ్ చదవలేక ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి స్పందించి పై చదువులు, కుటుంబ జీవనోపాధికి తన వంతు సాయంగా ఉంటానని భరోసా ఇచ్చారు. మండల కేంద్రంలోని దేవరాజుల సమ్మయ్య ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల గుండె పోటుతో మరణించగా కుటుంబం వీధిన పడింది. బుధవారం కడియం శ్రీహరి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. అంతేగాకుండా సీనియర్ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి తన వంతు సాయంగా రూ. 25వేలను బాధిత కుటుంబానికి అందించారు. అనంతరం శివునిపల్లిలో సీనియర్ నాయకులు బూర్ల శంకర్ చేతికి బలమైన గాయం కావడంతో కడియం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల ఉపాధ్యక్షులు, జిల్లా నాయకులు బెలిదే వెంకన్న, ఏఎంసి మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పోగుల సారంగపాణి, ముదిరాజ్ జిల్లా మహాసభ అధ్యక్షులు నీల గట్టయ్య, నమిలిగొండ ఎంపీటీసీ పురమాని రజాక్ యాదవ్, ఎంపీటీసీ ఎడ్ల వెంకటస్వామి, పాముసూర్ సర్పంచ్ కోతి రేణుకరాములు,పెసరు సారయ్య,యాకుబ్ పాషా, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎలమకంటి నాగరాజు, సోమయ్య, వినయ్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో కోర్టు ఏర్పాటు చేయాలి

సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా



నవతెలంగాణ-పాలకుర్తి

జిల్లాలో రెండో పట్టణంగా అభివద్ధి చెందుతున్న పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో అడిషనల్ జూనియర్ సివిల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని సీపీఐ (యంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్ రాజా మాట్లాడారు. పాలకుర్తిలో కోర్టు ఏర్పాటు చేయాలని తెలంగాణ సీఎంవో, లా సెక్రటరీలకు ట్విట్టర్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జనగామ జిల్లాకు అదనపు కోర్టు మంజూరై 15 నెలలు గడిచినప్పటికీ ఆ కోర్టును ఎక్కడ ఏర్పాటు చేయాలన్న విషయంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తున్నారని ఆయన తెలిపారు. పాలకుర్తిని డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయలేదని, మేజర్ గ్రామపంచాయతీగా కనీసం గుర్తించలేదన్నారు. జిల్లాకు మంజూరైన అడిషనల్ జూనియర్ సివిల్, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ను చారిత్రక నేపథ్యం కలిగిన పాలకుర్తిలో ఏర్పాటు చేయాల్సిన తక్షణ అవసరం ఉందన్నారు. జనగామ నియోజకవర్గంలో చేర్యాలకు కోర్టు మంజూరు చేశారని, జనగామకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలకుర్తిలో ఏర్పాటు చేసేందుకు ఇక్కడి ప్రజాప్రతినిధులు, అధికార నేతలు ఎందుకు చొరవ చూపడం లేదన్నారు. పాలకుర్తి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోర్టు ఏర్పాటు విషయాన్ని పట్టించుకోవడంలేదని, తన వైఖరిని ఏంటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. చేర్యాలలో మంత్రి హరీష్ రావు ద్వారా అక్కడి నేతలు పట్టుదలతో కోర్టును సాధించుకున్నారని, జీవో ఎంఎస్ నెం. 43 విడుదల అయిందని, అది పాలకుర్తిలో ఎందుకు సాధ్యం కావడం లేదని ప్రశ్నించారు. కోర్టుకు అవసరమైన ప్రభుత్వ భూములు పాలకుర్తిలో ఉన్నాయని తక్షణమే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్, జిల్లా నేతలు అనంతోజు రజిత, జీడి సోమయ్య, శివ ప్రసాద్, సురేష్, సోమయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైన్స్‌లకు 15 రోజులు... గృహలక్ష్మీ పథకానికి 3 రోజులా..?

సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్

నవతెలంగాణ-నరసింహులపేట

వైన్స్‌లు దరఖాస్తు చేసుకోడానికి 15 రోజులు గడువు ఇచ్చిన ప్రభుత్వం, గృహలక్ష్మీ పథకం కింద ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోడానికి కేవలం 3 రోజులు అనగా 8, 9 మరియు 10 తేదీలు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ ప్రశ్నించారు. బుధవారం విలేకరులతో మాటా ఈ మూడు రోజుల్లో కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, స్థల ధ్రువీకరణ ఇలాంటివన్నీ ఎక్కడ సమకూర్చుకోవాలి? అందులో మహిళల పేరుమీదే స్థలం ఉండాలి అని నిబంధన. ఇవన్నీ మూడు రోజుల్లో ఈ విధంగా సాధ్యం అవుతాయి. ఈ మూడు రోజుల్లో సక్రమంగా దరఖా స్తులు చేసుకోకుండా ఆదర బాదరగా చేసుకునే దరఖాస్తులను తిరస్కరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఉంది. కాబట్టి దరఖాస్తుల గడువు మూడు రోజులు పెట్టడం సమంజసం కాదు. దరఖాస్తు చేసుకునే ధరకాస్తులందరికి ఈ నెల చివరి వరకు అవకాశం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యే రాజయ్య నాయకత్వంలోనే అభివృద్ధి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్


కార్మిక విభాగం నియోజకవర్గ కోఆర్డినేటర్ తాటికొండ రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వాహన స్టిక్కర్లను జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, సర్పంచ్ సురేష్ కుమార్ చేతులమీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజయ్య నాయకత్వంలో నియోజక వర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందని అన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రజల్లో ఆదరణ పొందిన ఏకైక నాయకుడు, స్థానికుడు ఎమ్మెల్యే రాజయ్య అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో మరోమారు బీఆర్ఎస్ జెండా ఎగరేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఏఎంసి వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, దేవయ్య, చిట్టి బాబు, ఆనంద్, లింగస్వామి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపేటలో కేంద్ర బృందం పర్యటన

నవతెలంగాణ-నర్సింహుల పేట

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023 కార్యక్రమాల్లో భాగంగా కేంద్ర బృందం సభ్యులు బుధవారం నర్సింహులపేట గ్రామంలో పర్యటించిన సభ్యులు బూర సంపత్ గ్రామాల్లో జరిగిన పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. కేంద్ర బృందం సభ్యులను స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం సభ్యులతో కలిసి స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ టేకుల సుశీల యాదగిరి రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సన్యాసయ్య సందర్శించి పరిశీలించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు వార్డుల వివరాలను అడిగి నమోదు చేసుకున్నారు. గ్రామంలో పనుల నిర్వహణ పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాటోతు దేవేందర్, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఎంపీఓ సోమ్లాల్, ఏపీవో భూపాల్ రెడ్డి, ఏపీఎం వీరయ్య, ఐకెపి సీసీ భీముడు, సమ్మయ్య, సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, సాత్విక్, మురళి, మౌనిక, వినోద్, ఈజీఎస్ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధి వేగవంతంగా ఉండాలి : కలెక్టర్



నవతెలంగాణ-మహబూబాబాద్

మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ఎస్‌డిఎఫ్ నిధులతో చేపడుతున్న పనులు వేగవంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మహబూబాబాద్ తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధి పనులను కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొర్రూరు మున్సిపల్ పరిధిలోడ్రైన్సు ఆఫీస్ బిల్డింగ్ ఎలక్ట్రికల్ పనులు హైమాస్‌లైట్స్ ఏర్పాటు త్వరితగతిన చేపట్టాలన్నారు. పైపులైన్ల కొరకు సుమారు కోటి దాకా నిధులు అవసరమన్నారు. బుడగ జంగాల వారికి షెడ్యూల్ కులాల వారికి సుమారు రెండు కోట్లతో రెండు కమ్యూనిటీ భవనాలను నిర్మించాలన్నారు. ప్రజల కోరిక మేరకు ధోబీ ఘాటు స్థలాన్ని మార్చడం జరిగిందని మార్చిన చోట త్వరితగతిన పనులు ప్రారంభించాలన్నారు. మహబూబాబాద్‌లో స్పోర్ట్స్ కాంప్లెక్స్ క్రింద స్విమ్మింగ్ పూల్ ఇండోర్ స్టేడియం ట్రాక్ వంటి పనులను చేపట్టాలన్నారు.ప్రస్తుతం ఉన్న తాసిల్దార్ కార్యాలయాన్ని కూల్చివేయడం జరుగుతుందని ఆ స్థానంలో కళాభారతి ఆడిటోరియం నిర్మించడం జరుగుతుందని తొలగించిన తాసిల్దార్ కార్యాలయాన్ని కూడా కోటి రూపాయలతో నిర్మించడం జరుగుతుందన్నారు ప్రతి వార్డులో 50 లక్షల తో 36 వార్డులకు గాను పద్దెనిమిది కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు సీసీ రోడ్స్ డ్రైన్స్ కమ్యూనిటీ హాల్ బతుకమ్మ ఘాట్ వంటి నిర్మాణాలు చేపడతామన్నారు. 50 లక్షలతో అంబేద్కర్ భవన్ నిర్మించడం జరుగుతుందన్నారు. ఐదు కోట్లతో పట్టణంలో మూడు పెద్ద రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు ఒకటి సబ్ రిజిస్టర్ ఆఫీస్ నుండి తాళ్లపూసపల్లి వరకు మరొకటి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి బాబు నాయక్ తండా మీదుగా పత్తిపాక వరకు రెండు కోట్లతో కంబాల చెరువు ట్యాంక్బండ్ అభివృద్ధి పనులు నిజాం చెరువు బంధం చెరువు నుండి బయటకు వెళ్లే అలుగు నీటి పనులకు ఫుట్ పాత్ పనులకు ఒక కోటి రూపాయలతో మేజర్ పార్క్ పట్టణంలోని నడిబొడ్డున నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్లో సి బ్లాక్‌ను అభివృద్ధి చేయుటకు 70 లక్షలు వైకుంఠధామంలో ఇంటర్నల్ రోడ్ల కొరకు వరద నీరు తరలింపు కొరకు కాలువల నిర్మాణం వీధిలైట్ల ఏర్పాటుకు ల్యాడర్ వెహికల్, డి ఆర్ సి సెంటర్ సగ్రిగేషన్ నిర్మాణ పనులు అవసరమైన పనులకు ఆటోలు చెత్తబుట్టల నుండి చెత్తను వాహనాల్లో వేసే యంత్ర నిర్మాణం దోజర్ వంటి కొనుగోళ్లకు నిధులు వెచ్చించి త్వరగతిన మున్సిపాలిటీని అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఇంజనీర్ రంజిత్ కుమార్, మహబూబాబాద్ తాసిల్దార్ ఇమ్మానియేల్, తొర్రూరు మహబూబాద్ మున్సిపాలిటీ కమిషనర్లు సరస్వతి, ప్రసన్న రాణి, ఇంజనీరింగ్ అధికారులు, తొర్రూర్ మున్సిపాలిటీ డిఈ నవీన్, ఏఈ రంజిత్, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాల రద్దుకై పోరాడుదాం

నవతెలంగాణ-బయ్యారం

కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మహాపడావు కార్యక్రమంలో భాగంగా తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎమ్మార్వో ఆఫీసులో వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో కార్పొరేట్ అనుకూల కేంద్ర బిజెపి ప్రభుత్వం బరితెగించి ప్రజా కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నదన్నారు. జాతీయ సహజ వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తుందన్నారు. డిజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ధర, నిత్యావసర వస్తు ధరలు పెంచి ప్రజల నడ్డి విరిసిందని అన్నారు. పార్లమెంటు మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా ఆమోదించినప్పటికీ కార్మిక కర్షక ఉద్యమంలో ఆ చట్టాలను ఉపసంహరించుకున్నారని పేర్కొన్నారు. అనేక త్యాగాలతో రక్తతర్పణంతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా మారుస్తూ పార్లమెంట్లో చట్టం చేసిందని అన్నారు. వేతనాల కోడు చట్టంలో కనీస వేతన చట్టం నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడిందని, పారిశ్రామిక సంబంధాల చట్టంలో సమ్మె హక్కు కాలరాసిందని, సామాజిక భద్రత వత్తి సంబంధిత రక్షణ ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్లో పిఎఫ్ ఎస్ఐ సౌకర్యం వెల్ఫేర్ బోర్డుపై గొడ్డలివేటి వేసిందని అన్నారు. తిరిగి 12 గంటల పని దినాలను అమల్లోకి తెస్తుందని ఈ లేబర్ కోడ్స్‌తో కార్మికులను కట్టు బానిసత్వాలోకి నెట్టేస్తున్నారన్నారని, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేసిన కనీస వేతనాల జీవో అమలు చేయాలని మిగిలిన ఎంప్లాయిమెంట్‌ని కనీస వేతన జీవోలను అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోట్లు వెంటనే రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విడుదల చేసిన 5 కనీస వేతన జీవోలను అమలు చేయాలని, రైతాంగానికి మద్దతు ధర ప్రకటించి అమలు చేయాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటు పారం చేయరాదని, కాంట్రాక్టు విధానాన్ని రద్దుచేసి ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐ పీఎఫ్ గ్రాడ్యుటి సహా యూనివర్సల్ సోషల్ సెక్యూరిటీ స్కీముని ప్రవేశపెట్టాలని, స్కీం వర్కర్లను చట్టపరంగా కనీస వేతనాలు చెల్లించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని, ప్రజా పంపిణీ ద్వారా నిత్యవసర సరుకులు తక్కువ ధరలకు అందించాలని, గ్రామ పంచాయతీ మునిసిపాలిటీ అవుట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు బిల్లకంటి సూర్యం, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శిఎస్.కె.మదర్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు వల్లాల వెంకన్న, సిఐటియు మండల కన్వీనర్ రాసమల్ల ఉప్పలయ్య, ఐఎఫ్టియు జిల్లా నాయకులు జక్కుల యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పందిపోటు వేంకన్న, బత్తుల ధనంజయ, గండల పూణేష్, బత్తుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి దరఖాస్తు గడువు పెంచాలి







నవతెలంగాణ-పాలకుర్తి

గృహలక్ష్మి పథకానికి పేద ప్రజలు దరఖాస్తు చేసుకునేందుకు మూడే మూడు రోజులు సమయం ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్ని గందరగోళపరిచి గృహలక్ష్మి పథకాన్ని 'గృహహింస పథకం'గా మార్చవద్దని పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇల్లు లేని నిరుపేదలు గృహలక్ష్మి పథకం కోసం దరఖాస్తులు చేసుకునేందుకు, ఈ నెల చివరి నాటికి పొడిగించాలని అన్నారు. గృహ లక్ష్మీ పథకం గడువు పొడిగించకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : ప్రభుత్వం గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడగించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గాదె పథ్వి డిమాండ్ చేశారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అనుకూలంగా కావాల్సిన ధ్రువపత్రాలు సమకుర్చుకునేందుకు కనీసం వారం రోజులు సమయం పడుతుందని పేర్కొన్నారు. కేవలం నాలుగు రోజుల్లోనే దరఖాస్తు గడువు పెట్టడం ప్రజల పట్ల ప్రభుత్వ వైఖరి కనపడుతుందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే గడువు పెంచి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని వ్యాఖ్యనించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మహమ్మద్ రజాక్, మునిగాల పవన్,విజయ్, పోలె ప్రశాంత్ యాదవ్,ఎక్కినపెల్లి సాయి, మెడిద ప్రశాంత్ రెడ్డి, సుమంత్, బన్నీ పాల్గొన్నారు.

తొర్రూరు : రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు 3 లక్షల సహాయం గడువును పొడిగించాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రోజులే గడువు ఇవ్వటం సరికాదు అన్నారు. తొమ్మిది రకాల పేపర్లు తీసుకురావాలని అంటూనే మూడు రోజులలో అప్లై చేసుకోవాలని అనటం ప్రజలకు ఆశ చూపించి అందకుండా చేయడమేనని సిపిఐ (ఎంఎల్)ప్రజాపందా మహబూబాబాద్ జిల్లా కమిటీ అభిప్రాయపడుతుందన్నారు. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రలోభాలకుఅవినీతి,అక్రమాలకు తావునీయకుండా నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి ప్రభుత్వ సహాయం అందాలని కోరారు కోరారు. అధికార పార్టీలో ఉన్న వారికే ఇస్తామని ఇష్టానుసారంగా లబ్దిదారుల ఎంపిక చేస్తామంటే అర్హులైన పేదలందరితో ఉద్యమించక తప్పదని సిపిఐ (ఎంఎల్)ప్రజాపందా మహబూబాబాద్ జిల్లా కమిటీ హెచ్చరించారు. దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇండ్ల మంజూరు విషయంలో ఎలాంటి అశ్రద్ధ సహించమని అన్నారు. అనంతరం డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరు ప్రజలను అయోమయంలో పడవేసి గందరగోళానికి గురిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ తీరు మారకపోతే ఆందోళన తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొమ్మనబోయిన వెంకన్న, బంగారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : గృహలక్ష్మీ లబ్దిదారుల దరఖాస్తు గడువు తేదీని పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కుర్ర మహేష్ డిమాండ్ చేశారు. బుధవారం మహబూబాబాద్‌లో ఎమ్మార్వో కార్యాలయంలో ధర్నా చేసి తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుర్ర మహేష్ మాట్లాడారు.గత ఎన్నికల వాగ్దానం ప్రకారం ఇంటి నిర్మాణానికి ఐదున్నర లక్షలు ఇవ్వాలి అన్నారు.ఆదాయం కులం, సదరం సర్టిఫికెట్లు తప్పనిసరి నిబంధన ఎత్తివేయాలన్నారు. గుడిసె వాసులందరిని అర్హులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో బేతమల్ల వెంకటాద్రి, పి.మురళి, నాగలక్ష్మి, పూర్ణిమ, బాబు, రామచంద్రయ్య, వెంకన్న, బాబు, స్కైలాబ్ పాల్గొన్నారు.

గార్ల : ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న గృహలక్ష్మి పథకం క్రింద ఇండ్ల దరఖాస్తులకు గడువు తేది పొడిగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్‌లు కోరారు. ఈ మేరకు సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడివో కార్యాలయం ఎదుట దరఖాస్తు దారులతో కలిసి బుధవారం ఆందోళన నిర్వహించారు. ఖాళీ స్థలం ఉన్న వారితో పాటు ఇండ్ల స్థలాలు లేని వారికి సైతం గృహలక్ష్మి పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయాలని తదితర డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడివో రవీందర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా, మండల కమిటీ సభ్యులు బి.హరినాయక్,యం.గిరిప్రసాద్, వి.పి.వెంకటేశ్వర్లు, బి.అప్పిరెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు.

నెల్లికుదురు : గృహలక్ష్మీ దరఖాస్తు గడువు పొడిగించి ఇండ్లు లేని నిరుపేదలందరికీ షరతులు లేకుండా ఇండ్లు తక్షణమే ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నెల్లికుదురు నరసింహులపేట చిన్న గూడూర్ సంయుక్త మండల కార్యదర్శి కామ్రేడ్ ఇరుగు అనిల్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకం కింద ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలం ఉంటే మూడు లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి అందిస్తామని చెప్పి, కేవలం మూడు రోజుల్లో సమయం మాత్రమే ఇచ్చి దరఖాస్తులను పెట్టుకోమని ప్రకటించారు, రాష్ట్ర ప్రభుత్వం వై కరణి చూస్తూ ఉంటే ఇచ్చినట్టే ఇచ్చి ఈ పథకాన్ని అటుకెక్కించే ఉద్దేశం ఉన్నట్లు కనిపిస్తుంది, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం గడువును పొడిగించాలని లేనియెడల లబ్దిదారులతో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మురళి ఇరుగు మధు జీవన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడండి

సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక ప్రతి ఒక్కరూ పరాడాలని సిఐటియు మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు అన్నారు నెల్లికుదురు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ప్రజాసంఘాల నాయకులు నిరసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం సరేంది కాదని అన్నారు. పెట్రోల్ డీజిల్ అన్ని రకాల పన్నులు తగ్గించి ఒకే దేశం ఒకే పన్నుగా చెప్పుతున్న జీఎస్టీ అమలు చేయాలి. కాంట్రాక్ట్ విధానం రద్దు చేసి కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనంలాంటి స్కీం వర్కర్లకు చట్టపరమైన కనీస వేతనాలు చెల్లించాలి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి.ప్రజా పంపిణీ ద్వారా నిత్యవసర వస్తువులు ఇవ్వాలని తక్కువ ధరలకు పంపిణిచేయాలి. ఐకెపి వివోఎలా వేతనాలు పెంచాలి ఉద్యోగ భద్రత కల్పించాలి.దళిత గిరిజన పేద మహిళలపై హత్యలు అత్యాచారాలను అరికట్టాలి. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శి యాసం వెంకన్న బైసస్వామి, ఐఫ్టియు మండల అద్యక్షుడు పెరుమాళ్ళ తిలక్ బాబు, ఇరుగు అనిల్, నాయకులు మచ్చ వెంకన్న, శ్రీరాం, వెంకటేశ్వర్లు, యస్‌కె .యాకుబ్ వెంకన్న. చిర్ర వెంకన్న పాషా తదితరులు పాల్గొన్నారు

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



నవతెలంగాణ-కొత్తగూడ

ఆదివాసుల మనుగడ కోసం మరిన్ని పోరాటాలు చేసేందుకు సిద్ధం కావాలని తుడుం దెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి పిలుపునిచ్చారు. తుడుం దెబ్బ, ఆదివాసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయనత్యాలతో డప్పు చప్పుల నడుమ ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి, ప్రొఫెసర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కొమరం భీమ్ కు పూలమాలలు వేసి ఆదివాసి జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్‌ఈసం సారయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య, న్యూ డెమోక్రసీ నాయకులు బుర్క వెంకటయ్య,పుల్లన్న, ఆదివాసి ఉద్యోగ సంఘం నాయకులు వాసం వీరస్వామి, సుంచ సారయ్య, సిద్ధబోయిన బిక్షం,వట్టం సాయిలు, తురస శ్రీరాములు, రాంచందర్, జజ్జరి శివ, కళాకారులు జంపయ్య, రవళి, రమ్య, విజయ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం


ఏండ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యల పరిష్కారానికి జనగామ జిల్లా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు12 చేపట్టే మహా ధర్నాను విజయవంతం చేయాలని యుఎస్పీసి మండల నాయకులు బుధవారం డిమాండ్ చేశారు.మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమ గోడ పత్రికను ఆవిష్కరించిన అనంతరం యూస్‌పిసి జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు ఆకుల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆగస్టు 12 నాడు ఉపాధ్యాయులచే ర్యాలీ అనంతరం జనగామ కలెక్టరేట్ వద్ద మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మహా ధర్నాకు జిల్లాలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు కదిలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యూఎస్‌పిసి మండల స్టీరింగ్ కమిటీ నాయకులు ఎం.గణేష్, శివ కుమార్, తాటోజు శ్రీనివాస్, కే.పరశురాములు, కే.రాములు, తేజావత్ శ్రీనివాస్, ఉపాధ్యాయినీ, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పోలింగ్ సదుపాయాలను పరిశీలించాలి : కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అధికారులుగా నియమింపబడ్డ అధికారులు క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్‌లను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని డిసిపి, సీతారాం, ఏసిపి దేవేందర్ రెడ్డి, ఎన్నికల నోడల్ అధికారులతో ఆయన ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల కోసం ప్రత్యేక అధికారులను నియమించామని, వారు క్షేత్రస్థాయిలో పోలింగ్ బూత్‌లను పరిశీలించి సౌకర్యాలను సరి చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రతి విభాగం వారికి కేటాయించిన పనులను పక్కాగా నిర్వహించాలని, అందుకు ఇప్పటి నుండి సిద్ధంగా ఉండాలని నోడల్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది బూత్ లెవెల్ అధికారులకు శిక్షణ ఇవ్వడానికి మాస్టర్ ట్రైనర్స్ సిద్ధంగా ఉండాలని, ఓటర్ నమోదు కార్యక్రమం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన తాగునీరు, విద్యుత్తు, మరుగుదొడ్లు, ర్యాంపు తదితర అంశాలను పరిశీలించి నివేదిక సమర్పించాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం సుమారు 16 శాఖల వారీగా నోడల్ అధికారులను నియమించామని, వారు క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లాఅధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ తల్లికి ఉషాదయాకర్ ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పాల్గొని మొక్కులు చెల్లించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ప్రజలను చల్లంగా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందరెడ్డి, శామకూరి ఐలయ్య, బిజ్జాల అనిల్, ధరావత్ జైసింగ్, దొంగరి శంకర్, కర్నెనాగరాజు, జలీల్, సురేష్, వినయ్, పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న నల్లబెల్లం పట్టిక పట్టివేత



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలో 2లక్షల 80 వేల విలువైన నల్ల బెల్లం, పట్టికను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ముగ్గురిని అరెస్టు చేసి వాహనం సీజ్ చేశారు. కేసముద్రం ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం 58 బస్తాల నల్ల బెల్లం పట్టికను రవాణా చేస్తున్నట్లు అశోక లే లాండ్ వాహనమును ముగ్గురు నేరస్తులను పట్టుకున్నారు. కలవల గ్రామంలో బుధవారం కేసముద్రం పోలీసులు పెట్రోలు చేస్తుండగా ఎండి అమీర్ ఇంటి వద్ద అనుమానస్పదంగా ఉన్న అశోక్ లే లాండ్ వాహనంను పట్టుకొని తనిఖీ చేయగా అందులో 58 బస్తాల నల్ల బెల్లం (28 క్వింటాల) 50 కేజీల పట్టికను అక్కడే ఉన్న ఎండి అమీర్, మణికుంట్ల నరేష్, ఎండి అజారుద్దీన్, ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించారు. బీదర్ నుండి అక్రమంగా నల్లబెల్లం తెచ్చి కేసముద్రం చుట్టుపక్కల అమ్ముతున్నారని తెలిపారు. వారి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కార్మిక చట్టాల పరిరక్షణకై సమరశీల పోరాటాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కార్మిక చట్టాల పరిరక్షణకై సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఏఐటీయూసీ మండలకార్యదర్శి మంద భాస్కర్, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను, కార్మికవర్గ సమస్యలను గాలికొదిలేసి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తోందన్నారు. సంస్కరణల పేరుతో కార్మిక చట్టాలను సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా శ్రామికుల శ్రమను దోచే విధంగా తయారు చేసి కార్మికులను కట్టుబానిసలుగా చేస్తోందని విమర్శించారు. నిత్యావసర ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పోతున్నాయన్నారు.ప్రజలపై భారం మోపి ప్రజలను దోపిడీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అని ప్రశ్నించారు.దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడమే దేశ భక్తా అని ఎద్దేవా చేశారు.కార్మిక చట్టాల పరిరక్షణకై, ప్రభుత్వరంగ సంస్థలను కాపాడుట కొరకై బ్రిటిష్ సామ్రాజ వాదులకు వ్యతిరేకంగా జరిగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. అనంతరం తాసిల్దార్ చందా సురేష్‌కు మెమొరండం ఇవ్వనైనది.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు చాగంటి కిషన్, దాసరి లింగస్వామి, బట్ట మేకల రాజు, మిట్ట గడపుల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం

నవతెలంగాణ-లింగాలఘనపురం

ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి గృహలక్ష్మీ పథకంను అమలు చేయడమే సిఎం కెసిఆర్ ప్రధాన లక్ష్యమని ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పథకానికి సంబంధించి అప్లికేషన్స్ తీసుకోవడం తీరును జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి పరిశీలించారు. ఎంపీపీ మాట్లాడుతూ రేపటిలోగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సంబంధిత పత్రాలతో అప్లై చేసుకోవాలని, ఏమైనా పత్రాలు లేని యెడల 3 రోజులలో అట్టి పత్రాలను సమర్పించవలసిందిగా స్వీయ ధ్రువీకరణ పత్రం ద్వారా అధికారులకు తెలియజేయవలసిందిగా సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేందర్, ఎంపిఓ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు మరమ్మతు పనులు



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పెద్దకోడెపాకలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో వచ్చిన వరద నీటితాకిడికి దళితకాలనీ మంచి నీటి బావికి వెళ్లే దారిలో కల్వర్టు పూర్తిగా ధ్వంసమైంది.కొన్ని రోజుల నుండి పంట పొలాలకు వెళ్ళే గ్రామ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో స్పందించిన స్థానిక సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి బుధవారం కల్వర్టు శాశ్వత మరమ్మతు పనులు చేపట్టారు.జేసీబీతో పగిలినపైపులను తొలగించి, నాణ్యమైన కొత్తపైపులు వేసి కల్వర్టు పనులను చేపడుతున్నారు. కల్వర్టు పనులు చేపడుతున్న సర్పంచ్‌కి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గట్టు సుజాతరవి, వార్డ్‌సభ్యులు బొద్దుల మోగిళి, కొగిల కిరణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాజీ ఎంపిటిసికి ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, పీఏసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్ తండ్రి బగ్గి సాంబయ్య, నేరేడుపల్లెకు చెందిన మీనుగు బుచ్చయ్య అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాలను బుధవారం ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి సందర్శించి మృతుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి,సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, జనగాం సత్యం, జలుగూరి రవీందర్, సామల విజయ్, తోకల సమ్మిరెడ్డి, ఎస్కే గౌస్, రఘుసాల సంజీవరావు, కటకం రాజ్ కుమార్, శ్రీను, రాజన్న, సాయికుమార్, ప్రవీణ్, బేరుగు రాకేష్ పాల్గొన్నారు.

చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని గోపాలపురం నుండి గొల్లపల్లి గ్రామం వరకు రూ.1.20 కోట్లతో బీటీరోడ్డు మంజూరైంది. అందుకుగాను బుధవారం గోపాలపురం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సుకినరాజేశ్వరరావు, సర్పంచ్ నీలం పైడయ్య, నాయకులు వంగేటి అశోక్, ముప్పారపు ఎర్రయ్య, లాండేరమేష్,లాండే శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ నీలం రాజు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ఎన్ సమర్థవంతంగా అమలు చేయాలి

నవతెలంగాణ-దుగ్గొండి

మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, ఇంగ్లీషు సబ్జెక్టుల పై ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమం బుధవారం సాయంత్రం జరిగింది. ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈవో చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో అంతర్గతంగా దాగి ఉన్న శక్తులను వెలికితీయడం, విద్యా ప్రమాణాల పెంపు, గుణాత్మక మార్పు, కనీస సామర్థ్యాలను సాధించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తొలిమెట్టు ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషనల్ లిటరసీ న్యూమరసీ) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నదని అందుకుగాను ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణా తరగతుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను, మెళకువలను తమ పాఠశాలల్లోని విద్యార్థులకు బోధించి, మెరుగైన ఫలితాలను సాధించాలని, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ శిక్షణా శిబిరంలో ఎఫ్.ఎల్.ఎన్ మండల నోడల్ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు, దుగ్గొండి, నాచినపల్లి కాంప్లెక్స్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్లు ప్రవీణ్ కుమార్, దుర్గాప్రసాద్, రిసోర్స్ పర్సన్లు శ్రీనివాస్, సుల్తానా బేగం, నరసింహులు, కైలాసం, రామ్మోహన్, నవీన్ గౌడ్, వివిధ పాఠశాలల హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు, ఎం.ఆర్సి సిబ్బంది పాల్గొన్నారు

రికార్డుల పరిశీలించిన ఆడిట్‌శాఖ అధికారులు

నవతెలంగాణ-ఖానాపురం

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి సంబంధించి న జనరల్, కేంద్ర ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి ఆదాయ వ్యయాల రికార్డులను బుధవారం రాష్ట్ర ఆర్థిక శాఖ సీనియర్ ఆడిటర్లు సత్యనారాయణ,రామ్ రెడ్డి లు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ఆడిట్‌శాఖనుండి ఉత్తర్వులు ఆడిట్ అధికారులకు జారీ చేస్తారు.కేటాయించిన కార్యాలయాలకు సంబంధించి రికార్డులను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తారు. గత సంవత్సరం 2022-23 సంవత్సరానికి సంబంధించి కార్యాలయానికి మంజూరైన నిధులను చేసిన ఖర్చులను పరిశీలించినట్లు వారు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించి కేంద్ర రాష్ట్ర నిధులు ఉపయోగించుకోవాలని అన్నారు. అనంతరం పరిశీలించిన రికార్డులు పూర్తి స్థాయిలో అప్డేట్‌చేసి ఉండడాన్ని గమనించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆడిట్ అధికారులతో మండల పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, అటెండర్లు చంద్రమోహన్, రమేష్ తదితరులు ఉన్నారు.

ముగిసిన తొలిమెట్టు శిక్షణ తరగతులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు ఆరు రోజుల పాటు నిర్వహించబడిన తొలిమెట్టు శిక్షణ తరగతులు బుధవారం నాటికి ముగిశాయని మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ తరగతుల్లో నేర్చుకున్న అంశాలను ఉపాధ్యాయులందరూ తరగతి గదుల్లో అమలుపరచి విద్యార్థులు సులభమైన రీతిలో నేర్చుకొనుటకు తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ఎండి. జలీల్, ఆర్‌పిలు శ్రీనివాస్, శ్రీదేవి, ఉపాధ్యాయులు, ఎమ్మార్సి సిబ్బంది శిల్ప, జయరాజ్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-దామెర

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామెర మండల యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు నల్ల సుధాకర్ పాల్గొని జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నియంత ప్రజాస్వామిక అరాచక పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు .అమరుల ఆత్మబలిదానాలతో చలించిపోయిన సోనియాగాంధీ తెలంగాణ ప్రజల బతుకులు బాగుపడాలని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందన్నారు. అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణరాష్ట్రంలో వారి ఆకాంక్షలకు ఆలోచనలకు వ్యతిరేకంగా పాలన సాగిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే బాగుపడింది అన్నారు. ప్రతి యూత్ కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దామర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోలే పాక శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కందికొండ సంపత్, దురిశెట్టి బిక్షపతి, జన్ను కిరణ్, శ్రీకాంత్, పథ్వి రాజు ,చంద్రమౌళి ,రాస మల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నా మట్టి, నా దేశంపై దిశా నిర్దేశం

నవతెలంగాణ-పర్వతగిరి

నా మట్టి నా దేశం కార్యక్రమం లో బాగంగా ఈ నెల 9 నుండి 30 వరకు బిజెపి ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో శ్రీనివాస్, కుడికాల శ్రీధర్‌లు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో పిచ్చిరెడ్డి, గిరిజన మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్యవత్ వినోద్ కుమార్, బీజేవైఎం అధ్యక్షులు సంతోష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఏడేళ్లిసుధాకర్, ప్రధాన కార్యదర్శి భోగా సుధాకర్, ఉపాధ్యక్షులు చంద్రయ్య, జిల్లా నాయకులు నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఆడేపు వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు బండి సతీష్, గొల్లపల్లి రాకేష్, బానోతు మహేష్, జాటోత్ రవి, సంపత్, అశోక్, బూత్‌అధ్యక్షులు బొమ్మర మోహన్, రఘువరన్, వర్కాల సుధాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు వినియోగం పై షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని తండాగిరిజనపంచాయితీలో గిరిజనులను ఓటు విషయంలో చైతన్య పరచడానికి హైదరాబాదుకు రామోజీ ఫిలిం సిటీకి చెందిన ఒక బృందం షార్ట్ ఫిలిం వీడియోని బుధవారం చిత్రీకరించారు. గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలపట్ల ఓట్ల విషయంలో ఓటును కచ్చితంగా నీతి నిజాయితీగా వేయాలని ఉద్దేశంతో లఘు ఫిలింలో చిత్రీకరించారు. ఈ షార్ట్ ఫిలిం ప్రారంభోత్సవంలో గ్రామ సర్పంచ్ విశ్లవారి రమేష్ నాయక్, జిల్లా పరిషత్ కోఆపరేట్ సభ్యులుగా హాజరై క్లబ్ కొట్టి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మూడు వెంకన్న ఉపసర్పంచ్ పీరియానాయక్, బర్ల వెంకటేశ్వర్లు, బర్ల హరీష్, భద్రు తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

స్కూల్‌వ్యాన్‌కు జెడ్పీటీసీ పెద్ది స్వప్న వాహనం ఢీ..

ముగ్గురు విద్యార్థులకు, పెద్ది స్వప్నకు గాయాలు





నవతెలంగాణ -నర్సంపేట

రోడ్డు క్రాస్ చేస్తున్న స్కూల్ వ్యాన్ కు వాహనం ఢీకొన్న సంఘటనలో ముగ్గురు విద్యార్థులు, నల్లబెల్లి పెద్ది స్వప్నకు గాయాలు అయ్యాయి. ప్రత్యక్ష కథనం ప్రకారం బుధవారం నర్సంపేట శివారు కమలాపురం వద్ద ఎన్‌హెచ్- 365పై జరిగిన రోడ్డు ప్రమాదం ఇలా ఉంది. ఫాత్ ఫైండర్ స్కూల్ వ్యాన్ లో విద్యార్థులను కమలాపురం వద్ద దింపి తిరిగి హైవే పై మత్తోజీపేట వైపు తిరుగుతుంది..ఇదే సమయంలో నర్సంపేట నుంచి ఇదే రహదారిపై నల్లబెల్లి జెడ్పీటీసీ పెద్దిస్వప్నమరో ఇద్దరు సహాయకులతో కలిసి వాహనంలో వెళ్తుండగా ఎదురుగా ఓవ్యక్తి ద్విచక్ర వాహనంపై వస్తున్నాడు. అతన్ని డ్రైవర్ తప్పించబోయి ఎడమవైపు మళ్లించాడు.అదే క్రమంలో కమలాపురం వైపు నుంచి హైవే రోడ్డు మీదికి వస్తున్న స్కూల్ వ్యాన్ ఢీ కొంది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో విద్యార్థుల్లో ముగ్గురికి గాయాలయ్యాయి.జడ్పీటీసీ పెద్ది స్వప్నకు తీవ్ర గాయాలై అపస్మారక స్థితిలోకి వెళ్లి పోయింది. సహాయకులు పోలీసులకు సమాచారం ఇవ్వగా హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. పెద్ది స్వప్న, సహాయుడిని,వ్యాన్‌లో గాయాలైన విద్యార్థులను వాహనం, అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.అక్కడ ప్రథమ చికిత్స చేసిన తర్వాత విద్యార్థులను, పెద్దిస్వప్నను వరంగల్‌లోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. గాయాలు పాలైన విద్యార్థులందరి అందరి ఆరోగ్య పరిస్థితి అదుపులోనే ఉందని భయపడాల్సిందేమీ లేదని వైద్యులు చెప్పారు.

కూరగాయల సంతలా తహశీల్ కార్యాలయం

సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్న బాధితులు

పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు

గడువు ముగుస్తుందని లబ్దిదారుల్లో ఆందోళన

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం కూరగాయల మార్కెట్‌లా తయారైంది. ప్రభుత్వం రోజుకో పథకం పేరుతో ప్రజలకు ఎరవేస్తూ ఓట్లు దండుకునే అధికారం చేజిక్కించుకునేందుకు ఆరాట పడుతున్న అధికార పార్టీ నిర్ణయాలతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. మొదట దళిత బందు పథకం పేరుతో దరఖాస్తులకు ఆహ్వానించడంతో తహశీల్దారు కార్యాలయాల చుట్టూ కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్ల కోసం బారులు తీరారు. ఈ సర్టిఫికెట్ల జారీకోసం అధికారులు తలలు పట్టుకొని లబ్దిదారులకు సర్టిపికెట్లు జారీ చేశారు. ఈ గడువు ముగియకముందే బీసీబందు, మైనారిటీబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇది ముగియకముందే గృహలక్ష్మీ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఇందుకు ఈ నెల 10వ తేదీనే తుది గడువుగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఇక తహశీల్దారు కార్యాలయంలో సర్టిఫికెట్ల జారీ కోసం అధికారులు నానా తంటాలు పడుతున్నారు. దీంతో సరిగా సర్వర్ లేక పోవడం ఒక కారణమైతే గుంపులు, గుంపులుగా తహశీల్దారు కార్యాలయంలోకి లబ్దిదారులు సర్టిఫికెట్ల కోసం చేరుకోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా ప్రతిరోజు రిజిస్ట్రేషన్‌ల కోసం వచ్చే బాదితులు, భూమి సవరణలు, గ్యాప్ సర్టికెట్లు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల కోసం వచ్చే బాదితుల సంఖ్య మరింత పెరిగింది. దీంతో కార్యాలయం కూరగాయల సంతాల మారింది. ఎవరికి ఏం సమాదానం చెప్పలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల తహశీల్దారు కార్యాలయంలో అరకొర సిబ్బందితో పాటు సర్టిఫికెట్ల కోసం వచ్చే సామాన్య ప్రజల వేధింపులు ఎక్కువకావడంతో పరిస్థితి రోజురోజు దినదిన గండంలా తయారైందని అధికారులు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో గడవులోపు దరఖాస్తు చేసుకునేందు సర్టిఫికెట్లు జారీ చేయాలని వినియోగదారులు అధికారులపై ఒత్తిడి తేవడంతో పరిస్థితి విషమించడంతో కార్యాలయంలో పనులు సక్రమంగా కొనసాగక బాదితులకు న్యాయం చేయలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచన చేసి తుది గడువులను మరికొంత కాలం పెంచి అందరికి న్యాయం చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పేదల హక్కుల సాధనే లక్ష్యంగా పనిచేయాలి : మోతె లింగారెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

పేదల హక్కుల సాధనే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బీకేఎంయూ జాతీయ సభ్యుడు మోతె లింగారెడ్డి పిలుపునిచ్చారు. గ్రేటర్ 65వ డివిజన్ పరిధి ఎల్లాపూర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్లాపూర్ ముఖ్య కార్యకర్తల సమావేశం మెట్టు శ్యాంసుందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ మండల సహాయ కార్యదర్శి రేణిగుంట్ల రాజయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథి లింగారెడ్డి మాట్లాడుతూ బలమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రియాశీలకంగా పార్టీ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడి హక్కులు సాధించి పెట్టిన పార్టీ సీపీఐ అని పేర్కొన్నారు. అనంతరం సీపీఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన మండలకేంద్రంలో జరిగే హసన్‌పర్తి మండల సీపీఐ మహాసభకు ముఖ్యఅతిథిగా సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కలపెల్లి శ్రీనివాసరావు, అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరు జ్యోతి, గౌరవ అతిథిగా మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య హాజరవుతున్నట్లు తెలిపారు. తర్వాత ప్రజా కళాకారుడు గద్దర్‌మరణం పట్ల కలం యోధుడు సియాసత్ పత్రిక అధిపతి జహీరుద్దీన్‌అలీఖాన్ మృతి పట్ల జోహార్లు అర్పిస్తూ అమరవీరుల ఆశయాన్ని సాధించడానికి కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నేదునూరి రామచందర్, గోపు బుచ్చిరెడ్డి, కల్వచర్ల వెంకటేశ్వర్లు, చిరంజీవి, షేక్ బాబా పాల్గొన్నారు.

కమీషన్ పెంపుపై రేషన్ డీలర్‌ల హర్షం..

నవతెలంగాణ-నర్సంపేట

రాష్ట్ర ప్రభుత్వం కమీషన్ పెంచడంపై రేషన్ డీలర్‌లు హర్షం వెలుబుచ్చారు. బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా రేషన్ డీలర్‌లు క్యాంప్ కార్యాలయానికి చేరుకొని సంబురాలు చేసుకున్నారు. రేషన్ డీలర్‌ల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరించినందుకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం తమ కమీషన్ రూ.70 నుంచి రూ.140కి పెంచడం కృతజ్ఞలు చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాణంలో రాష్ట్రప్రభుత్వం ప్రతి వర్గానికి సముచిత న్యాయం చేకూర్చిందన్నారు. రేషన్ డీలర్‌ల సమస్యలను ప్రస్తావించి నేను కూడా భాగస్వామ్యున్ని కావడం సంతోషంగా ఉందన్నారు. రేషన్ డీలర్‌ల గౌరవ వేతనం, ఇతర సమస్యలు కూడా ఎన్నికల అనంతరం పరిష్కారం అయ్యేందుకు తన వంతు సహకారం అందజేస్తానన్నారు. ఇండ్లు లేని రేషన్ డీలర్‌లకు గృహలక్ష్మీ పథకం కింద రూ.3లక్షలను మంజూరు చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్‌ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ధారవత్ మోహన్, ప్రధాన కార్యదర్శి చెట్టుపెల్లి దామోదర్, డివిజన్ అధ్యక్షకార్యదర్శి సోలంకి లింగయ్య, బండారి రమేష్, మండలాధ్యక్షులు శంకేసి కమాలకర్, గోరంట్ల వెంకటనారాయణ, తొగరు మల్లారెడ్డి, అనంతుల రాంనారాయణ, యార మధుకర్ రెడ్డి, రవీందర్ తదితర మండలాల బాధ్యులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు గడువు పొడగించాలి

నియోజకవర్గం వారిగా ప్రతి కుటుంబానికి అందించాలి

మద్యం షాపులకు 15 రోజులు గృహలక్ష్మీకి 3 రోజులేనా

డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన స్వంత ఇంటి స్థలాలు ఉన్న పేదలకు గహ నిర్మాణం కోరకు సాయాన్ని అందించే గహలక్ష్మి పథకం దరఖాస్తు గడువును ఇంకా 15 రోజుల వరకు పోడగించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం షాపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు 15 రోజుల గడువు విదించిన ప్రభుత్వం పేదల గహలక్ష్మి పథకం కొరకు కేవలం 3రోజులు గడువు విధించడం సమంజసం కాదన్నారు. పట్టణ ప్రాంతం, గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న కుటుంబాలకు మొన్నటి ఆకాల భారీ వర్షాలకు నిట మునిగిన కుటుంబాలు ఇంక షాక్ నుండి తేరుకోలేదన్నారు. నియోజకవర్గం వారిగా ప్రతి గ్రామంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలందరికి ఇవ్వాలన్నారు. ఇందులో ఎటువంటి ఆంక్షలు పెట్టకుండా ప్రతీ కుటుంబానికి గహలక్ష్మి పథకాన్ని అందించాలన్నారు. కులం,నివాసం,ఆదాయం,భూమి పత్రాలు లేవన్న కారణంతో చాలా మందివి దరఖాస్తులను అధికారులు తిరస్కరిస్తున్నారన్నారు. ఎంపీడీఓ, తహశీల్దారు, నగర మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు దష్టి సారించి పత్రాలు లేకున్న దరఖాస్తులు స్వీకరించాలని కోరారు.

ఆదివాసీల దినోత్సవ ప్రదర్శన

నవతెలంగాణ-నర్సంపేట

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన్ నిర్వహించారు. గురువారం పట్టణంలోని పాకాల రోడ్డులో కొమురంభీమ్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ ఆదివాసీ జెండా ఆవిష్కరణచేశారు. అక్కడి నుంచి ఆదివాసీ సాంప్రదాయ డప్పు వాయిద్యాలతో అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో వాసం కుమారస్వామి గెట్టుపాపయ్య, జగ్గరాజు, విప్పస్వామి, ఎల్లయ్య, నర్సింహారావు, సాంబయ్య, కోటేశ్వరావు, దనసరి అంజయ్య, తడక రాజు, రామ్‌చందర్, నాగేశ్వరరావు, సమ్మయ్య, మోహన్ పాల్గొన్నారు.

నెరవేరిన రైతుల దశాబ్దాల కల

రూ.40.63 కోట్లతో చెక్ డ్యామ్‌లు మంజూరు

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి కృతజ్ఞతల పరంపర..



నవతెలంగాణ-నర్సంపేట

చెన్నారావుపేట, ఖానాపురం, నెక్కొండ మండలాలకు చెందిన రైతుల దశాబ్దాల కల నెరవేరబోతుంది..ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విజ్ఞప్తి మేరకు జీవో నెంబర్ 20 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మూడు వాగులపై రూ.40.63 కోట్లతో చెక్ డ్యామ్, బ్రిడ్జిలను మంజూరు చేసింది. చెన్నారావుపేట మండలంలోని మున్నేరు వాగుపై రూ.18.78 కోట్లతో చెక్‌డ్యామ్, బ్రిడ్జి, నెక్కొండ మండలం నాగారం గ్రామంలో వట్టివాగుపై రూ.18.60 కోట్లతో చెక్‌డ్యామ్, బ్రిడ్జి నెక్కొండ మండలం చిన్న కోర్పుల గ్రామంలో వట్టివాగుపై రూ.3.25 కోట్లతో చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టనున్నారు. ఎన్నో దశాబ్దాలుగా కల నెరవేరిందని బీఆర్ఎస్ శ్రేణులు, ఆయకట్టు రైతులుహర్షం వెలుబుచ్చారు. ఇకపై వాగు ఇరువైపుల ఆయకట్టుకు రాకపోకల కష్టాలు తొలగినట్లేనని సంతోషం వ్యక్తం చేశం వ్యక్తం చేశారు. బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని ఈ మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయకట్టు రైతులుకలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞలు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ కార్యరూపంలో నెరవేర్చాననీ, చెక్‌డ్యామ్‌లు, బ్రిడ్జిల నిర్మాణం త్వరితగతిన నిర్మాణం పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల కష్టాలు తీర్చుతానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.

ఏవీవీ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-మట్టెవాడ

ఐసిఐసిఐ బ్యాంకు "రిలేషన్షిప్ మేనేజర్ పోస్టుల కోసం కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం క్యాంపస్ ప్లేస్మెంట్ రిక్రూట్మెంట్ జరిగినట్లు ఐసిఐసి బ్యాంకు ప్రతినిధి హర్షద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ విద్యాసంస్థ అయినా ఏవీవి కళాశాలలో క్యాంపస్ ప్లేస్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.భుజేందర్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు సబ్జెక్టు విషయంలో లతోపాటు పోటీ పరీక్షలలో పాల్గొంటూ వ్యక్తిత్వ లక్షణాలను మెరుగుపరుచుకొని ఉన్నత లక్ష్యాలను అందుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఏవీవీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సంజీవరావు, అధ్యాపకులు, సిబ్బంది 80 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.



బాధితులకు సర్పంచ్ చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని దుస్సా నరేష్ కు కాలు విరిగి విశ్రాంతి తీసుకుంటున్న క్రమం లో,అలాగే జనగాం వీరయ్యకు కాలు కు సర్జర్ అయి హస్పటల్ నుండి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న వారిని బుధవారం సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వరరావు పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, వీరితో పాటు శ్యామ్, రాహుల్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

జీపీల్లో ఆజాదీకా అమృత్ సరోవర్ ఉత్సవాలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని శాయంపేట, కొత్తగట్టు సింగారం గ్రామాలలో బుధవారం ఆజాదికా అమత్ సరోవర్ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్‌లు కందగట్ల రవి, పెంబర్తి సంతోష మల్లేష్ జాతీయ జెండాలను ఎగురవేసి ప్రతిజ్ఞ చేశారు. మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గద్దర్, సాయిచంద్‌లకు ఘన నివాళి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని టి.సోమారం సర్పంచ్ రాపాక రేణుక - నాగయ్య, మరియు ఆరూరి సోషల్ మీడియా ఇంచార్జ్ రాపాక మధు ఆధ్వర్యంలో బుధవారం సాయిచంద్, గద్దర్ లకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనం కోసం గొంతెత్తి, పాటలతో ప్రజల్లో చైతన్యం నింపిన అమర ప్రజాగాయకులు,సాయి చంద్, గద్దర్ ల నిష్క్రమణ తెలంగాణ రాష్ట్రానికి, సమాజానికి తీరని లోటని అన్నారు.వారు భౌతికంగా దూరమైనా, వీళ్ళ ఇద్దరి జ్ఞాపకాలు పాటల రూపంలో నిరంతరం ప్రజల గుండెల్లో నిలిచిపోతాయని కొనియాడారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆయుర్వేదిక్ హౌస్ సర్జన్ల స్టైఫండ్ పెంచాలి

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ గిర్మాజీపేట్ ప్రాంతంలోని ఆయుర్వేదిక్ హాస్పిటల్ హౌస్ సర్జన్ గా పనిచేస్తున్నటువంటి వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని సమ్మె చేస్తున్న విద్యార్థులకు బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి స్టైఫండ్ పెంచే వరకు వారి పక్షాన పోరాడుతానని భరోసా కల్పించారు. వారి పక్షాన భారతీయ జనతా పార్టీ మద్దతుగా ఉందని అన్నారు. ప్రకతి తో ముడిపడి ఉన్న ఈ ఆయుర్వేదిక వైద్యం ఎన్నో వేల చరిత్ర కలిగినదనీ, ఇలాంటి ఆయుర్వేద వైద్యాన్ని కాపాడుకోవడమే కాక, ప్రజల్లోకి సరైన అవగాహన తీసుకురావాలని, విద్యార్థులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతు నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోమాకుల నాగరాజు, జూలూరు నైనేష్ సంబంధిత వైద్య నిపుణులతో పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుకు మండల సభలో ఏకగ్రీవ తీర్మానం



నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్లు కేటాయించాలని మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ లందరూ ఏకగ్రీవ తీర్మానం చేయడంతో సభ ఆమోదం తెలిపింది. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కాట్ల కోమలా భద్రయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. మొదట ఇటీవల స్వర్గస్తులైన ప్రజా గాయకుడు గద్దర్, గుండె పోటుతో మరణించిన సాయిచంద్ మృతి పట్ల సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అధికారులు తమ నివేదికలను చదివి వినిపించగా ప్రజాప్రతినిధులు వారి పనితీరుపై అసహనం వ్యక్తం చేశారు. గిర్నిబావి విద్యుత్ ఏఈ పనితీరుపై ప్రజా ప్రతినిధులు ప్రశ్నల వర్షం కురిపించారు. తీరు మార్చుకోవాలని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను వెంటనే చేపడతామని ఏఈ కిషోర్ సమాధానం చెప్పారు. ఆరోగ్య వైద్యాధికారి కిరణ్ రాజ్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నామని, ఆరోగ్య కేంద్రంలో రక్తనమూనాలను సేకరించి, 56 రకాల రక్తా పరీక్షలను చేసి, నిర్ధారణ చేయిస్తున్నామని, దానిని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో తహసిల్దార్ రవి చంద్రారెడ్డి, ఎంపీడీవో కష్ణ ప్రసాద్, ఎంపీఓ శ్రీధర్‌గౌడ్, డీఈలు ప్రదీప్‌కుమార్, రామకృష్ణ, ఎంఈఓ చదువుల సత్యనారాయణ, ఎంపీటీసీలు, సర్పంచులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం



నవతెలంగాణ-సంగెం

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని మండల సీఐటీయూ కన్వీనర్ దుపాకి రాజు అన్నారు. బుధవారం మహాపడావ్ మహాధర్నా కార్యక్రమాన్ని భవన నిర్మాణ కార్మికులు ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం, కేంద్ర ప్రభుత్వ,కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం అని అన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలో కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా బిజెపి ప్రభుత్వం బరితెగించి ప్రజాకార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తున్నారన్నారు. కాంట్రాక్ట్ లేబర్ విధానం అన్ని రంగాలలో మరింత దోపి డీకి హద్దులేకుండా పోయిందన్నారు. 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మి కులు ఈలేబర్ కోడులతో బానిసత్వంలోకి నెట్టబడ్డారని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల భవన నిర్మాణ కార్మికులు సిహెచ్.సంపత్,శేషు,సిహెచ్ కష్ణ,ఎస్ రాజు,జి అశోక్,ఉపేందర్ తదితరుల కార్మికులు పాల్గొన్నారు.

ఎన్నికల ముందు పథకాలు ప్రవేశపెట్టడం అనైతికం

నవతెలంగాణ-నర్సంపేట

ఎన్నికలకు అర్నెళ్ల ముందు రాష్ట్ర ప్రభుత్వం పథకాలను ప్రవేశపెట్టడం అనైతికమని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రేవూరి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలను తుంగలో తొక్కి కొత్త పథకాల పేరిట ప్రజలను మరో సారి మోసగించేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. 2014 ఏప్రిల్ 2014న స్టేషన్‌ఘన్‌పూర్ సభలో ఇరుకు గదుల్లో కుటుంబ సభ్యులు ఉండలేరని తాము అధికారంలోకి వచ్చాక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇస్తామని హామీనిచ్చారని, 2018లో డిసెంబర్ 2న నాగూర్ కర్నూల్‌లో సొంతస్థలం ఉంటే రూ.5లక్షలు మంజూరు చేస్తామని చెప్పారని గుర్తు చేశారు. ఈ రెండు ఎన్నికల్లో కేసీఆర్‌ను నమ్మి ఓట్లేసి మోసపోయారని తెలిపారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ఈ సారి ఇంటికి రూ.3లక్షలు కేటాస్తామని చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడన్నారు. మూడ్రోజులుగా తహసిల్దార్ కార్యాలయాల్లో గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తులు ఇవ్వడానికి బారులు తీరుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలు అమలు చేయకుండా ఆశ జూపుతూ ఓట్లు దండుకోవడం క్రిమినల్ చర్యగా పరిగణించాల్సి ఉందన్నారు. ఎన్నికల్లో ముందు పథకాల పేరిట ఓట్లేంచుకొని అధికారంలోకి రావడం ప్రజాస్వామ్యయుతం కాదని తప్పుపట్టారు. రాజకీయ పార్టీలు మాట్లాడే పరిస్థితి లేదని ఎన్నికల కమిషన్ జోక్యం చేసుకోవాలని, సుప్రీమ్ కోర్టు సుమోటగా తీసుకొని నిలువరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ మేధావులు కేసీఆర్ చర్యలను ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఈ సమావేశంలో బీజేపీ జిల్లా కార్యదర్శి రేసు శ్రీనివాస్, వడ్డెపెల్లి నర్సింహారాములు, పట్టణాధ్యక్షులు బాల్నే జగన్, మాజీ సర్పంచ్ చిలువేరు రజినీభారతి, బీజేపీ మహబుబాబాద్ పార్లమెంటరీ కోఆర్డినేటర్ జాటోతు సంతోష్, నాయకులు పంజాల రాజు, పృద్వీరాజు, ఏబీవీపీ నాయకులు పెంచాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసిన మంత్రి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాన్ని మండలంలోని అమ్మాపురం గ్రామంలో కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి శిక్షణా జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కుటుంబ శిక్షణకు హాజరవుతున్న మహిళలు వారి హాజరు పట్టికను పరిశీలించారు. శిక్షణ జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. శిక్షణలో వారు నేర్చుకుంటున్న అంశాలపై ఆరా తీశారు. తప్పనిసరిగా అందరూ హాజరై కుట్టు శిక్షణ తీసుకొని, శిక్షణలో రాటుదేలి, మంచి ప్రయోజనకరమైన విధంగా బతికే ఏర్పాట్లు చేస్తున్నామని వాటన్నిటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కుట్టు శిక్షణార్థులకు వివరించారు. మంత్రి వెంట స్థానిక ప్రజాప్రతినిధులు సర్పంచ్ కడెం యాకయ్య ఉప సర్పంచ్ ముద్దం సనీత వీరారెడ్డి, కొత్తూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యూట్యూబ్ ఛానల్ సబ్ స్క్రైబ్ ద్వారా 27 వేలు పోగొట్టుకున్న మహిళ

నవతెలంగాణ-గార్ల

యూ ట్యూబ్ ఛానల్ సబ్‌స్క్రైబ్ చేసి 27 వేల రూపాయలు పోగొట్టుకున్న ఘటన మండలంలో బుధవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని తహసిల్దార్ బజార్‌కి చెందిన సయ్యద్ జరినా అనే మహిళ గత రెండు నెలల క్రితం ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వాట్సాప్‌కి లింకు పంపి దాని మీద క్లిక్ చేస్తే 150 రూపాయలు ఇస్తామని చెప్పి నమ్మించగా జరినా అ వ్యక్తి మాటలు నమ్మి లింకును క్లిక్ చేయగా వెంటనే 150 రూపాయలు ఆమె అకౌంట్‌లో పడ్డాయి. మరుసటి రోజు యూట్యూబ్ ఛానల్‌లో సబ్‌స్క్రైబ్ చేయమని చెప్పగా లైక్ కొట్టగా అప్పుడు కూడా అకౌంట్‌లో 150 రూపాయలు పడినాయని తర్వాత ఇంకా మీకు డబ్బులు ఎక్కువ రావాలంటే 2000 రూపాయలు అకౌంట్లో వేస్తే ఇంకా ఎక్కువ డబ్బులు వస్తాయి అని చెప్పగా మూడు విడతలుగా 27 వేల రూపాయలు పంపించానని అ తరువాత భాధిత మహిళ ఫోన్ చేస్తే ఎవరు ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో భాధిత మహిళ మోసపోయానని గ్రహించి స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వంపై...
పోలీసుల భౌతిక దాడిని ఖండించండి
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సాయికుమార్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని, హైస్కూల్స్, కెజిబివిలు, మోడల్ స్కూల్స్‌లలోకి విద్యార్థి సంఘాలు, మీడియాకు అనుమతి లేదని విద్యా శాఖ డైరెక్టర్ దేవసేన అనధికారికంగా ఇచ్చిన ఆదేశాలు వెనక్కి తీసుకోవాలని సచివాలయం దగ్గర ఆందోళన చేస్తున్న ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వం అధ్యక్ష, కార్యదర్శులపై డిసిపి ఉద్దేశ్య పూరితంగా భౌతిక దాడి చేయడం దుర్మార్గపు చర్య, ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తు, హక్కులు కోసం పోరాడుతున్న వారిపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయి కుమార్ అన్నారు. తక్షణమే అక్రమంగా అరెస్ట్ చేసిన ఎఐఎస్ఎఫ్ నాయకత్వాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మానవ హక్కులు హరించేలా వ్యవహరించిన డిసిపి వెంకటేశ్వర్లు పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. అదే విధంగా వరుసగా బాసర ట్రిపుల్ ఐటిలో ఈ మధ్యకాలంలో జరుగుతున్న ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. ఈ సంవత్సరం బబ్లూ ఆత్మహత్యతో ఇది నాల్గవ ఆత్మహత్యఅని విద్యార్థులు చనిపోతున్న యూనివర్శిటీ అధికారులు, ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడంలేదని, అసలు ట్రిపుల్ ఐటిలో ఎం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని తక్షణమే ఆత్మహత్యపై ప్రభుత్వం సమగ్రమైన విచారణ జపించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

వైభవంగా జయపురంలో బోనాల జాతర



నవతెలంగాణ-నర్సింహులపేట

మండలంలోని జయపురం గ్రామంలో బుధవారం సర్పంచ్ మందుల యాకన్న, గ్రామపంచాయతీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగను గ్రామ ప్రజలు అందరు కలిసి జరుపుకున్నారు. బోనాల పండుగ శ్రావణ మాసంలో జయపురం గ్రామాలో జరుపుకోవడం ఈ గ్రామంలో విశేషం. గ్రామాలల్లో భక్తులు దేవాలయల్లో కొలువుంచుకొన ప్రత్యేక పూజలు చేసినారు. బోనం అంటే భోజనం. జానపదులు తమకు ఇష్టమైన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించడమే బోనం. ఈ సంవత్సరం బోనాల పండుగ చాలా ఆనందంగా ఉందని గ్రామస్తులు తెలిపారు.

మండలంలో ఘనంగా బోనాల వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర

బోనాల పండుగను మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఉన్న గ్రామ దేవతలకు ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం కావడంతో బుధవారం అన్ని గ్రామాల్లో బోనమెత్తారు. ఇంటికి ఒక్క బోనం చొప్పున మహిళలు తీసుకవచ్చి గ్రామస్థులందరూ ఒక్క చోట కలిసి, బోనాలను ఊరేగింపుగా గ్రామ దేవతల వద్దకు తీసుకవచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అమ్మవార్లను మొక్కుకున్నారు. వర్షాలు సమృద్ధిగా పడి పంటలు పండాలని.. పశు, పక్షాదులు, పిల్లా పాపలు సల్లంగా ఉండాలని అమ్మవార్లను వేడుకున్నారు. ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ మండల ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సై రాజు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

సర్వే చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలి
సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గఢ్

గృహలక్ష్మి పథకానికి దరఖాస్తు గడువును పెంచాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ దరఖాస్తు కోసం 10వ తేదీ గడువు పెట్టడం దారుణం అన్నారు. 8వ తారీఖు నుండి దరఖాస్తు చెప్పడం. పదో తేదీ వరకు గడువు ఇవ్వడం, రెండు రోజులలో పేద ప్రజలు ఎలా దరఖాస్తు చేసుకుంటారన్నారు. గృహలక్ష్మి దరఖాస్తు పెంచాలని డిమాండ్ చేశారు. అవినీతి అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా పథకాన్ని అమలు చేయాలని కోరారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న ఆహార భద్రత కార్డులు దరఖాస్తు పరిశీలించకపోవడంతో చాలామంది పేద ప్రజలు అనర్హులుగా ఉంటున్నారని తెలియజేశారు. ఏండ్ల తరబడి ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న, వారికి గృహలక్ష్మి అవకాశాలు లేకపోవడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఖరి చూస్తుంటే దరఖాస్తుకు ఆకాశం ఇచ్చినట్టే ఇచ్చి ఈ పథకాన్ని అటు కెక్కించే ఉద్దేశం. వెంటనే దరఖాస్తు గడువును నెల రోజుల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కాటా సుధాకర్, నల్ల తీగల శ్రీనివాస్, ఎస్కే ఎగ్బాల్, ఎస్ఎఫ్ఐ నాయకులు సిరికొండ అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

సమ్మయ్యను సన్మానించిన జీపీ పాలకవర్గం



నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గత కొద్ది సంవత్సరాలుగా కారోబార్‌గా విధులు నిర్వహించిన పూజారి సమ్మయ్య పదోన్నతి పై జఫర్గఢ్ మండలం ఉప్పుగల్లు గ్రామపంచాయతీ కార్యదర్శిగా వెళ్తుండగా బుధవారం పాలకుర్తి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ వీరమనేని.యాకాంతరావు పూజారి సమ్మేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తరాల చంద్రబాబు, ఎంపీటీసీలు ఎడవెల్లి పురుషోత్తం, కమ్మగాని పుష్పలిల, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి సర్వర్ ఖాన్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర చారి, వార్డు సభ్యులు వీరమనేని హనుమంతరావు, మామిండ్ల లక్ష్మణ్, కమ్మగాని రమేష్ గౌడ్, గాదెపాక ఎల్లయ్య, నాయకులు కమ్మగాని మధు గౌడ్, అంజి రావు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు కొమ్మనపల్లి విద్యార్థులు



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాల కోసం రాష్ట్రస్థాయిలో హకీంపేట లో జరిగే క్రీడా పోటీలకు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన కొమ్మనపల్లి పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న గుగులోతు మమత, నాలుగవ తరగతి చదువుతున్న గుగులోతు ప్రత్యూష ఎంపికైనట్లు కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులురాయి పెల్లి యాకయ్య తెలిపారు. మమత, ప్రత్యూషలను అభినందిస్తూ ఆయన మాట్లాడుతూ వీరిద్దరూ కూడా సాధారణంగా చురుకుగా ఉండేవారని వారి యొక్క ప్రతిభను పాఠశాల స్థాయిలో గుర్తించి క్రీడా పోటీలకు పంపిస్తే మండల, జిల్లా స్థాయిలో ఎంపిక కాబడి హైదరాబాదులోని హకీంపేట లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. గతంలో కూడా ఈ పాఠశాల నుంచి వైశాలి, శ్రీలతలు క్రీడా పాఠశాలకు ఎంపికయ్యారని వారిని స్ఫూర్తిగా తీసుకుని ఈ పిల్లలు పోటీలలో పాల్గొనడం అభినందనీయం అన్నారు. వీరి ఎంపిక పట్ల మండల విద్యాధికారి గుగులోతు రాము తుమ్మ వెంకటేశ్వర్లు, శ్యాట్ అధ్యక్షులు తీగల కృష్ణారెడ్డి వారి యొక్క తల్లిదండ్రులు యకూబ్ నాయక్ వినోద, మోహన్ రజితలు, స్థానిక సర్పంచ్ పాడ్య రమేష్ మరియు తండా వాసులు హర్షం వ్యక్తం చేశారు.

యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడుగా పుల్లిగిళ్ళ వెంకన్న



నవతెలంగాణ-దేవరుప్పుల

యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడుగా పుల్లిగిళ్ళవెంకన్న యాదవ్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు తాటికొండ వెంకటేష్ బుధవారం ఓ పంక్షన్ హల్‌లో ధృవీకరణ పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ యాదవ హక్కులపోరాట ఆశయాలను,లక్ష్యాలు ,సంక్షేమం,అభివద్ధి కోసం అనునిత్యం పోరాడుతానన్నారు.

ప్రజాసేవకే మా కుటుంబం అంకితం : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-తొర్రూరు

ప్రజా సేవకే తమ కుటుంబం అంకితమైందని గతంలో వర్ధన్నపేట నియోజకవర్గం, ప్రస్తుత పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి ట్రస్టు ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నామని, ఆయా కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుందని, అందుకు ఉదాహరణ ఈనాటి డ్రైవింగ్ లైసెన్సుల ఉచిత జారీ కార్యక్రమమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు దంపతులు పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో యువతకు ఉచితంగా ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా డ్రైవింగ్ లైసెన్సుల జారీ కార్యక్రమం నిర్వహిస్తుండగా బుధవారం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తొర్రూర్‌లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఉచిత లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులను మంత్రి దంపతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ, ఉషా దయాకర్ రావు నేతృత్వంలో నిర్వహిస్తున్న ఎర్రబెల్లి ట్రస్టు చేపట్టిన అన్ని కార్యక్రమాలు దిగ్విజయం అయ్యాయని, మంచి ఫలితాలు ఇచ్చాయని చెప్పారు. తమ కుటుంబం పూర్తిస్థాయిలో ప్రజాసేవకే అంకితం అయిందని అన్నారు. ప్రజలకు సేవ చేస్తే అది వృథా కాదని ప్రజలు కచ్చితంగా వాటిని గుర్తు పెట్టుకొని తగిన సమయంలో తగిన విధంగా స్పందిస్తారని మంత్రి అన్నారు. తాను తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, మిత్రులు, శ్రేయోభిలాషుల ద్వారా సేకరించిన డబ్బును ట్రస్ట్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలకి ఉపయోగిస్తున్నామని చెప్పారు. ప్రజలకు సేవ చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ లేదని మంత్రి అన్నారు. అనంతరంఎర్రబెల్లి ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ తాము ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా చేపట్టిన అనేక కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఎర్రబెల్లి ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన భోజనాలను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు - ఉషా దయాకర్ రావు దంపతులు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాలకు చెందిన డ్రైవింగ్ లైసెన్సులు పొందిన అభ్యర్థులు, సంబంధిత శాఖకు చెందిన అధికారులు, పలువురు ప్రజలు, పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తుంది ఇంటిదొంగలే : ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు త్రిమూర్తులని, నియోజక వర్గ అభివృద్ధి కోసం ఏ పని అడిగినా కాదనలేదని, అభివృద్ధికి అడ్డుకట్ట వేస్తుంది కేవలం ఇంటి దొంగల పనేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతగా జడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అధ్యక్షతన అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా జన్మించడం తనకెంతో గర్వకారణం అని స్థానికుడు మనవాడైతే అభివృద్ధి ఎలా ఉంటుందో ప్రస్తుతం చూస్తున్న అభివృద్ధికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. తాను పిల్లల వైద్యుడిగా కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థిగా, ఎంజీఎం ఆస్పత్రిలో వైద్యుడిగా ఉండి నాడు 23 కోట్లతో పిల్లల వైద్య విభాగం మంజూరు అయిందని నాలుగు కోట్లతో జఫర్గఢ్‌లో 30 పడకల ఆరోగ్య కేంద్రం ఏర్పాటైందని, వైద్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు, వరంగల్ కెసిఆర్ సభలో మెడికల్ కాలేజీ కావాలని కోరినప్పుడు సీఎం కేసీఆర్ కొంత కోపపడినా, రాష్ట్రంలోనే మొట్టమొదటి కాళోజి ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఏర్పాటు అవడం కేవలం ఈప్రాంత మెడికల్ విద్యార్థి కావడం వలన వచ్చిందనే గర్వంగా చెప్పుకుంటున్నానని అన్నారు. నియోజక వర్గంలో వంద పడకల ఆసుపత్రి నాకల అని అన్నారు. స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో నాటి అధికార కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తే, త్యాగానికి గుర్తింపుగా స్టేషన్ ఘన్ పూర్ అబివృద్ధికి త్రిమూర్తులైన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు అందిస్తున్న సహకారం ఎనలేనిదని అన్నారు. సాగునీటి పనుల్లో కొంత నీటిని లిఫ్టులతో సాగునీరు అందుతుందని, అధినాయకత్వ ఆదేశాలే తడవు పోటీపడి పనిచేసి, అధికసాగునీరు సామర్థ్యం గల 7రిజర్వాయర్లతో, ఎక్కడా లేని విద్యాలయాల తెచ్చి, రాష్ట్రంలోనే నం. 1గా తీర్చిదిద్దింది యస్... నేను మాత్రమే చేసిన అన్నారు. రూ 37కోట్ల 50లక్షల వ్యయంతో త్వరలో నిర్మించబోయే వంద పడకల ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమానికి మంత్రి హరీష్ రావు వస్తారని అన్నారు. ఈకార్యక్రమంలో వైద్యశాఖ జిల్లా సూపరిండెంట్ డా. సుగుణాకర్ రాజు, ఎంపిపి కందుల రేఖ, సుదర్శన్, వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, జెడ్పీటీసీ చాడ సరిత, చిల్పూర్ గుట్ట చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఏఎంసీ చైర్మన్ గుజ్జరి రాజు, వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, సర్పంచ్ టి. సురేష్ కుమార్, నియోజక వర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, ఎర్రోళ్ల కుమార్, బాలరాజు, శ్రీరాములు మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, వారాల రమేష్, రంగు రమేష్, ప్రసాద్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : అంబరీష





నవతెలంగాణ-గూడూరు

సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి సేవలందించాలని జిల్లా వైద్య అధికారి ఏ అంబరీష వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన మొదటి సారిగా మండలంలోని తీగల వేణి, అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. అయోధ్యపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలు విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది పనితీరు పై ఆరా తీశారు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జిల్లా వైద్య అధికారిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన సందర్భంగా వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ లౌక్య నాయక్, ఆర్‌బిఎస్ కే వైద్య అధికారి శ్రీమన్నారాయణ, వివిధ వి భాగాల్లోని వైద్య సిబ్బంది మంతయా నాయక్, సర్దార్ బాబు, కృష్ణ,లావణ్య సరిత, సమ్మక్క , సుమలత ,గౌసియా, ఐలయ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో...

డిఎంహెచ్వో అంబరీష తీగల వేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. జాతీయ కార్యక్రమాల నిర్వాణపై సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని బోదకాలు బాధితులకు54 కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో తీగలా వేణి సర్పంచ్ వేం శైలజా, ప్రాథమిక ఆరో గ్య కేంద్రం వైద్యాధికారి రాంబాబు, జిల్లా సబ్ యూని ట్ అధికార్ శ్రీనివాస్ సూపర్ వైజర్ షాను బేగం, రమేష్, స్టాఫ్ నర్స్ ఉదయశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో వ్యవసాయ గణన ప్రారంభం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లాలో 11వ వ్యవసాయ గణనను గణాంక శాఖ, వ్యవసాయ శాఖ బుధవారం సంయుక్తంగా ప్రారంభించారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వ్యవసాయ గణనను చేపడుతుండగా చివరిసారిగా 2015-16లో ఘనంగా చేశారు. 2021-22లో నిర్వహించాల్సిన గణన వాయిదా పడుతూ వచ్చింది. ఈసారి మాన్యువల్‌గా కాకుండా మొబైల్ యాప్ ద్వారా సర్వే చేపడుతున్నారు. మొదటిసారిగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ కమతాలను గణించాలని నిర్ణయించారు. వీరికి గణాంక శాఖ సహకారాలు అందిస్తోంది. మూడు దశల్లో నిర్వహించే ఈ గణన మొదటి దశలో భాగంగా క్షేత్రస్థాయి సిబ్బందికి బుధవారం జనగామ కలెక్టర్ ఆఫీస్‌లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తారణాధికారులు, మండల ప్రణాళిక గణాంక అధికారులకు ప్రత్యేక యాప్ ద్వారా కమతాలను గుర్తించే విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈనెల 25వ తేదీ లోపు గణన పూర్తి చేయాలని అధికారులు నిర్దేశించారు. జిల్లాలో మొత్తం 176 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ప్రతి రెవిన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వ్యవసాయ గణన చేపట్టారు. మొదటి దశలో రైతు పేరు సామాజిక స్థితి, భూమి విస్తీర్ణం వివరాలు, వ్యక్తిగత సాగు, ఉమ్మడి సాగు, సంస్థాగత సాగు, పురుషులు, మహిళలు, ట్రాన్స్ జెండర్‌ల వారీగా వివరాలు సేకరిస్తున్నారు.

ఈ గణనకు జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, ముఖ్య ప్రణాళిక అధికారి కన్వీనర్‌గా, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా పశు గణనాధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి మరియు జిల్లా నీటిపారుదల శాఖ అధికారి సభ్యులుగా ఉన్నారు.మొత్తం 98 మంది సిబ్బంది ఇందులో పాల్గొంటున్నారు. క్షేత్ర స్థాయిలో 62 మంది వ్యవసాయ విస్తారణాధికారులు గణకులుగా వ్యవహరిస్తారు. 12 మంది మండల వ్యవసాయ అధికారులు ఛార్జ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక ఉపగణాంకాధికారి, 24 మంది మండల ప్రణాళిక గణాంక అధికారులు మరియు మండల గిర్దావారులు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తూ సాంకేతిక సలహాలు ఇస్తారు.తాజాగా చేపట్టిన వ్యవసాయ గణనలో పూర్తిగా సాంకేతిక పద్ధతులు అమలు చేస్తున్నారు. స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్ల ద్వారా డిజిటల్ విధానంలో వ్యవసాయ కమతాల వివరాలు, రైతుల వివరాలు సేకరిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటికే రైతు బంధు కోసం రైతుల ఆధార్ కార్డులు వారి వ్యవసాయ భూముల విస్తీర్ణం పంటల సాగు తదితరాలను కంప్యూటర్లలో నిక్షిప్తం చేశారు. ఆ వివరాల ఆధారంగా వ్యవసాయ గణనకు అదనపు సమాచారాన్ని సేకరిస్తున్నారు.

తెలంగాణలోనే మొదటిసారి దేశవ్యాప్తంగా ఇప్పటివరకు మాన్యువల్ గానే వ్యవసాయ గణనను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మొదటిసారిగా సాంకేతికతను ఉపయోగించి గణన చేపడుతున్నారు. అది కూడా ప్రత్యేక యాప్ ద్వారా స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్లు ఉపయోగించి వివరాలు సేకరిస్తున్నారు. ఈనెల 25 వ తేదీ లోపు గణన పూర్తి చేయాలని నిర్దేశించారు. జిల్లాలో 2015-16 లో నిర్వహించిన 10 వ వ్యవసాయ గణన వివరాలు. రైతులు పురుషులు స్త్రీలు మొత్తం సన్నకారు 73595 14440 88035, చిన్నకారు 23959 5447 29406, పాక్షిక, మధ్యస్థం 9906 1931 11837, మధ్యస్థం 2866 436 3302, పెద్ద రైతులు 205 19 224, మొత్తం రైతులు 110531 22273 132804.

ఘనంగా ప్రపంచ గిరిజన దినోత్సవం

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఆదివాసి ప్రపంచ గిరిజన దినోత్సవ ఘనంగా నిర్వహించారు. బానోతు వెంకన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ వెంకన్న మాట్లాడుతూ గిరిజనులు వివిధ స్థాయిలో వైద్యం, విద్య, రోడ్లు, కరెంటు సమస్యలతో బాధపడుతున్నారని గిరిజనులకు రాష్ట్ర బడ్జెట్లో కేటాయిస్తున్న నిధులు గిరిజన ప్రాంతంలో ఖర్చు చేయకుండా ఇతర అవసరాల ఖర్చు పెడుతున్నారని చెప్పారు. గిరిజనులు ఐక్యంగా ఉండి గిరిజనుల హక్కులు అన్ని విధాల సాధించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హరినాయక్ నాయకులు బానోతు అనిల్ నాయక్ ఇస్లావత్ బుల్లి స్వాతి విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదివాసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గార్ల

ఆదివాసిల హక్కుల పరిరక్షణకు ఆదివాసులు ఐక్యంగా ఉద్యమించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి,తుడుం దెబ్బ నాయకులు జిగట వెంకన్న అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రంలోని కొమరం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసి ఆకుపచ్చ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీలు ఐక్యతతో రాజ్యాంగం తమకు కల్పించిన హక్కులను కాపాడుకోవాలని, ఈ ఆధునిక సమాజానికి ఆదివాసీల జీవన విధానాన్ని, సంస్కృతి సంప్రదాయాలను, రేల పాటలు, వనభోజనాలు, ఆహారపు అలవాట్లు, పోడు వ్యవసాయంను తెలియ పర్చింది ఆదివాసీ తెగలేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర,జిల్లా,మండల బాధ్యులు యం. రామచంద్రు, యం రామకృష్ణ,కె. వెంకన్న, రాముదొర,టి రవి, యం. శ్రీనివాస్, ఖమ్మం జిల్లా ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ జిల్లా బాధ్యులు కారం రాంబాబు, బి రవి తదితరులు ఉన్నారు.మండలంలోని సీతంపేట గ్రామంలో బుధవారం ఆదివాసీ మహిళ నాయకురాలు గుండె బోయిన నాగమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జెండాను ఎగురవేసి, కొమరం భీం చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భద్రయ్య ఎల్లయ్య రాములు, సమ్మయ్య, రమేష్, ప్రసాద్, సంతోష్ తదితరులు ఉన్నారు.

పాలకుర్తిలో ఘనంగా యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-పాలకుర్తి

యువజన కాంగ్రెస్ 63వ ఆవిర్భావ దినోత్సవాన్ని పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయం ఎదుట యువజన కాంగ్రెస్ జెండా ఎగురవేశారు. ఈ సదర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మాట్లాడుతూ ఒక నాయకునిగా ఎదగాలంటే తొలి మెట్టు యూత్ కాంగ్రెస్ అని, యూత్ కాంగ్రెస్ నుండి ఎంతో మంది ముఖ్యమత్రులు అయ్యారని, రాబోయే రోజుల్లో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుల పని చేయాలని కోరారు. ఒక పార్టీకి అత్యధికంగా యువత ఉన్న అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ అని, అలాగే రాష్ట్రంలో నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అలాగే యువత సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సంఘం యువజన కాంగ్రెస్ అని తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ పాలకుర్తి గడ్డ నుండి కాంగ్రెస్ జెండా ఎగర వేసే వరకు యువజన కాంగ్రెస్ కంకణ బద్ధులై పని చేయాలన్నారు.

ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, మాట్లాడుతూ దేశంలోనే యువత కాంగ్రెస్‌కు వెన్నుముక లాంటిదని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి యువత పనిచేయా లని తెలిపారు. పాలకుర్తి గడ్డ మీద ఝాన్సి రెడ్డి నాయకత్వములో కాంగ్రెస్ జెండా ఎగురవేసే వరకు యువజన కాంగ్రెస్ పని చేస్తుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి, పెద్ద వంగర, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల యూత్ అధ్యక్షులు హరికష్ణ గౌడ్, యాకేశ్ యాదవ్, ఉప్పుల అనిల్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాము నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్టీ సెల్ లావుడ్య భాస్కర్, సేవాదళ్ నాయకులు ఆది నారాయణ, బిక్షపతి, హేమాని నాయక్, కమ్మగాని శ్రావణ్, ముస్కు అనిల్, ఉమేష్, ఉపేందర్, బత్తిని అశోక్, సోమా శ్రీకాంత్, సురేష్, రవి, సుధాకర్, గుడేపు శోభన్, దారవత్ సురేష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే ఐజేయు ద్వితీయ మహాసభను
జయప్రదం చేయాలి



నవతెలంగాణ-గార్ల

జిల్లా కేంద్రంలో ఈ నెల 13వ తేదీన జరిగే జిల్లా ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ బుడన్ కోరారు. స్థానిక వర్తక సంఘం భవనంలో బుధవారం రావూరి ప్రశాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల ఐజేయు సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టియుడబ్ల్యూయుజె (ఐజెయు) మహాసభలను జయప్రదం చేయాలని జిల్లాలోని రిపోర్టర్‌లు, విలేకరులు అందరూ పాల్గొని జయప్రదం చేయడానికి ప్రతీ జర్నలిస్ట్ తనవంతు కృషి చేయాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు అందించాలని, హెల్త్ కార్డులపై మెరుగైన వైద్యం, జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలని, విలేకరులు ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి జర్నలిస్టులకు అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సభ్యులు ఎన్. శ్రీనివాస్, ఆర్.శంకర్, టి.రాము, కె.ఈశ్వరలింగం, వజ్రం నాగేశ్వరరావు, యండి.జాన్ ఖాన్, పి.రామారావు, కె.కృష్ణ, డి.సతీష్, యం.శ్రీకాంత్, టి.తరుణ్, కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-గూడూరు

ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ బాధ్యులు భీముడు అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తీగలవేణి, పాఠశాలలో 12న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ర్యాలీ, ధర్నా సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల స్టీరింగ్ కమిటీ నాయకులు భీముడు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఈ నెల 12వ తేదీ జిల్లా కేంద్రంలో జరిగే నిరసన ర్యాలీ, ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, ప్రభుత్వం ఇంకను సమస్యలు పరిష్కరించకపోతే సెప్టెంబర్ 1న ఛలో హైదరాబాద్ మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తీగలవేణి పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీర బిక్షపతి, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ స్టీరింగ్ కమిటీ జిల్లా నాయకులు, దనసరి రమేష్, సొమ రవి, యాకయ్య స్వామినాదం, పంతిని సాంబయ్య, నహీద, దశరత్ కుమార్, వసంత, విలియం, సారమ్మ, కల్యాణి, స్ఫూర్తివాహిని మొదలగువారు పాల్గొన్నారు.

గార్లలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ సాంప్రదాయ పండుగ వేడుకలైన బోనాల పండుగ వేడుకలను బుధవారం మండల కేంద్రంలో భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ బజార్ నుండి మహిళలు, యువతులు ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాలతో తయారు చేసిన బోనాలతో పట్టణంలో మేళతాళాలతో ఊరేగింపుగా ప్రదర్శనగా వెళ్ళిస్థానిక ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. వర్షాలు సంమృద్ధిగా కురవాలని, పిల్ల పాపలు, పాడి పశువులు చల్లగా ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక విశ్వశాంతి పాఠశాలలో బోనాల పండుగ సందర్భంగా వివిధ రకాలైన వేషధారణలతో విద్యార్థులు ఆకర్షణీయంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

తీజ్ ఉత్సవాల్లో మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తీజ్ ఉత్సవాల్లో భాగంగా మండలంలోని హచ్ తండ గ్రామ పంచాయతీలో గిరిజనులు ఏర్పాటు చేసిన మొలకెత్తిన గోధుమ గింజలు, శనగ గింజలను రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరిశీలించారు. వారితో కలిసి తీజ్ పండుగ ప్రాధాన్యతను తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పండగలు వేటికవే ప్రత్యేకమైన వని, సంస్కృతులు సంప్రదాయాలను బట్టి ఆయా పండుగలు నిర్వహించుకుంటారని, ఆయా పండుగల ప్రాధాన్యతను బట్టి మన మంతా పాల్గొంటామని అన్నారు. లంబాడీ సంస్కృతిలో తీజ్ పండుగకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. యువతులు అత్యంత గొప్పగా జరుపుకునే ఈ పండుగ యొక్క ప్రత్యేకతను జనాల్లోకి తీసుకువెళ్లాలని తెలియ చేశారు.

ఎన్నికల్లో భాగమే గృహలక్ష్మి ఎరా : సుధాకర్ నాయక్



నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో భాగంగానే గృహలక్ష్మి పథకం ఎరగా బిఆర్ఎస్ ప్రభుత్వం హడావిడిగా ప్రవేశ పెట్టిందని కాంగ్రెస్ యువ నాయకుడు భూకోత్ సుధాకర్ నాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తున్న గృహలక్ష్మి పథకం నీరు గార్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారని, ఎన్నికల సమయంలో హడావుడి చేసి పై పైన దులుపు కోవాలనే ఉద్దేశంతో రెండు రోజులే ప్రారంభించి 10 వ తారీఖున చివరి రోజు ప్రకటించడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ గడువు తేదీని 20 తారీకు వరకు ప్రకటించాలని కోరారు.

అంతర్జాతీయ కరాటే పోటీలకు విద్యార్థి ఎంపిక



నవతెలంగాణ-నర్సింహులపేట

గోవాలో జరిగే అంతర్జాతీయ కరాటే పోటీలకు ఆదర్శ పాఠశాల నర్సింహులపేట విద్యార్థి గంగాదరి సాయివర్ధన్ ఎంపికయ్యారు. బుధవారం మండలంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థి సాయివర్ధన్‌కు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. "గురుసోత్ ఖాన్ కరాట అకాడమీ" ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీలో మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించాడు. వరంగల్‌లో నిర్వహించిన ఛాంపియన్షిప్ పోటీలో "వ్యక్తిగత బ్లాక్ బెల్ట్"లో మెడల్ సాధించాడు. సెప్టెంబర్‌లో గోవాలో నిర్వహించే అంతర్జాతీయ కరాటే పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు. సాయివర్ధన్‌ను సత్కరించి అభినందించి ఉపాధ్యాయురాలు కృష్ణజ్యోతి రూ. 5 వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు. ఇతర ఖర్చులకు పలువురు ఉపాధ్యాయులు తమ వంతు సహాయంగా ప్రకటించారు. పదవ తరగతి చదువుతున్న సాయివర్ధన్ ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్ ఆనంద్‌బాబు అభినందించారు.

నోట్ బుక్స్ అందజేత

నవతెలంగాణ-నెల్లికుదురు

టిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత బాల్య మిత్రురాలు కటికనేని హరితమ్మ జన్మదినం పురస్కరించుకొని మండలంలోని మేచరాజు పల్లి శివారు కొత్తూరు తండా ప్రాథమిక పాఠశాలలో కవితక్క సైన్యం వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రబెల్లి గూడెం పిఎసిఎస్ డైరెక్టర్ కొయ్యేడి వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా ఉంటూ పదవులు ఆశించని ఏకైక నాయకురాలు హరిత అని కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి ఉన్నంత శిఖరాలకు ఎదగాలని అన్నారు. ఆమె నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని తమదైన శైలిలో ప్రజలకు సేవలు అందించాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటగిరి గుంశవలి అంగన్వాడీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

శిధిలావస్థలో చిట్యాల గ్రామపంచాయతీ భవనం

వర్షం వస్తే రూముల్లో ఉండలేని దుస్థితి
పట్టించుకోని పాలకులు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల గ్రామపంచాయతీ భవనం శిథిలావస్థలో దర్శనమిస్తోంది. పాలకులు, ప్రభుత్వాధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు, గ్రామపంచాయతీలో పనిచేసే అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దుస్థితి నెలకొంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా గ్రామ పంచాయతీ భవనం మొత్తం నీటిగా మారడంతో సామాగ్రి ఫైల్స్ పూర్తిగా తడిచిపోతున్నాయని సిబ్బంది వాపోతున్నారు. పంచాయతీ కార్యదర్శి తమ విధులు నిర్వహించాలంటే కంప్యూటర్ ఫైల్స్ బీరువా తడిచి ఇబ్బందులు



ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. భవనం చాలా ఏళ్ల క్రితం నిర్మాణం చేపట్టడం జరిగిందని, దీంతో పగుళ్లు ఏర్పడి రూములోకి వర్షపు నీరు వస్తూ గోడలు తడిసిపోయి పంచాయతీ భవనం పూర్తిగా వర్షంతో నానుతోందని



సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు పాలకులు స్పందించి నూతన భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

30 ఏండ్లకిందట నిర్మించారు

ఎప్పుడో 30 ఏళ్ల క్రితం నిర్మించిన భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. అందులో కూర్చుందామంటే భయాం దోళన గురికావాల్సి వస్తుంది. స్లాబ్ భాగం పెచ్చులు ఊడి పడుతున్నాయి. ఆఫీసులోకి నీరు వస్తూ ఫైల్స్ పూర్తిగా తడిసిపోతున్నాయి జిల్లా అధికారులు స్పందించి నూతన భవన నిర్మాణాన్ని మంజూరు చేయాలి. అతి పెద్ద మండలంగా పేరు ఉన్న చిట్యాల మండల కేంద్రం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. సమస్యలు పరిష్కరించి అభివృద్ధికి పాటుపడాలి.

స్థానిక సర్పంచ్ పూర్ణచంద్రరావు



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో

దేశాన్ని కాపాడుకుందాం

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు
కార్మిక సంఘాల మహాధర్నా

నవతెలంగాణ - ములుగు

కేంద్ర ప్రభుత్వ ప్రతిఘటించాలని జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త మహా పడావ్ పిలుపులో భాగంగా ఆగస్టు 9, 10 తేదీల్లో మహాధర్నా చేపట్టాలని పిలుపులో భాగంగా బుధవారం సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల బీజేపీ ప్రభుత్వం ప్రజా, కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నది అన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా మారుస్తూ పార్లమెంటులో చట్టం చేసిందని, వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడిందన్నారు. పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కును కాలరాస్తున్నదన్నారు. సామాజిక భద్రత కోడ్, వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్యం పని పరిస్థితుల్లో కోడ్‌లతో పిఎఫ్, ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేస్తున్నదని అన్నారు. తిరిగి 12 గంటల పని విధానం అమలులోకి తెస్తున్నదని, కాంట్రాక్టు లేబర్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచుతూ దోపిడీకి హద్దే లేకుండా పోతున్నదని ఆరోపించారు. సుమారు 40 కోట్ల మంది అసంఘటిత రంగ కార్మికులు ఈ లేబర్ కోడ్ వల్ల బానిసత్వంలోకి నెట్టబడ్డారన్నారు. ప్రభుత్వ స్కీం లోని కోటి మంది స్కీం వర్కర్లు ఉద్యోగ భద్రత, కనీస వేతనానికి నోచుకునే పరిస్థితి లేదు. ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ కార్మిక సంక్షేమం కోసం గతంలో చేసిన తీర్మానాలన్నీ చిత్తుకాగితాలుగా మారిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతున్నా కనీస వేతనం నెలకు రూ.26000 నిర్ణయించేందుకు కేంద్రం అంగీకరించడం లేదన్నారు. కోట్లాదిమంది కార్మికులకు వర్తించే ఈపీఎఫ్, పెన్షన్ నెలకు పదివేల రూపాయలు ఇవ్వాలనే డిమాండ్‌ను పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో నేషనల్ మానిటైజేషన్ పైప్లైన్ విధానం ద్వారా సింగరేణి లో నాలుగు బొగ్గు గనులను వేలం వేసిందని అన్నారు. హైదరాబాద్‌లో కేంద్రీకతమై ఉన్న బీడీఎల్, బిహెచ్ఇఎల్, హెచ్ఐఎల్, మిధాని లాంటి సంస్థలలో సుమారు 25 నుండి 50 శాతం దాకా వాటాలను అమ్మేసిందని అన్నారు. కార్మికులు, పేద మధ్యతరగతిలో అత్యధికులు పాలసీదారులుగా ఉన్న ఎల్ఐసి లో లక్షల కోట్ల రూపాయల వాటాలను అమ్మేందుకు తెగబడిందన్నారు. వీటికి వ్యతిరేకంగా నిర్వహించే మహా పడావ్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ, శంకర్ మాదిగ మద్దతుగా మాట్లాడారు. సీఐటీయూ, ఏఐటియూసి నాయకులు అలవాల ఐలయ్య బూడిమే సదయ్య జనగాం శ్రీను, మహేష్, సర్వేశ్వర్, రమేష్, రాజేందర్, ఇంజం కొమురయ్య, బండి నరసయ్య, రమాదేవి, రాజకుమారి,శ్యామ్ సుందర్, విజయ్, సందీప్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవం

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవన్ కార్యాలయంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కొమురం భీమ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పిడబ్ల్యూటీయూ రాష్ట్ర అధ్యక్షులు పోదేం క్రిష్ణ ప్రసాద్, జిల్లా స్పోర్ట్స్ అధికారి చారి, ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఏళ్ళ మధు సూదన్, టిఈఏ జిల్లా అధ్యక్షులు గుల్ల గట్టు సంజీవ, టిఎస్పిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు అన్నవరం రవికాంత్, మంకిడి రవి ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ, సంస్కృతిక సంఘం జిల్లా అధ్యక్షులు, శిరుప సతీష్, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి, టిఈఏ జిల్లా కోశాధికారి కలాలి మొగిలి, సిఆర్పి, ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు పాద్య కుమార్, రేణుక, సరిత, లావణ్య, వెంకట నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తు నిరంతరం కొనసాగించాలి

యువైఎప్ఐ రాష్ట్ర అధ్యక్షుడు బాపు డిమాండ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

గృహలక్ష్మి దరఖాస్తు గడువు విధించకుండా నిరంతర ప్రక్రియగా కొన సాగించాలని యువజన బారత సమైక్య (యువైఏప్ఐ) రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అర్హులైన నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, గతంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వం గహ లక్ష్మీ పథకాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఈ గహలక్ష్మి పథకానికి రూ.3 లక్షలు సరిపోవని ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి దరఖాస్తులు కేవలం మూడు రోజులే ఇవ్వడం వల్ల చాలామంది నిరుపేదలు దరఖాస్తు చేసుకోవడం లేదని అన్నారు. కులం, ఆదాయం సర్టిఫికెట్లు కావాలనే నిబంధన పెట్టడం వల్ల మీ సేవ చుట్టూ తిరుగుతూ దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. దరఖాస్తు గడువును నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని దరఖాస్తు దారుల ఎంపిక గ్రామసభల ద్వారానే తీర్మానం చేయాలని కోరారు. కులం, ఆదాయం సర్టిఫికెట్లు, సదరం సర్టిఫికెట్లను ఇవ్వాలన్న నిబంధనలను తొలగించాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో చాలామందికి ఇండ్ల స్థలాలకు పట్టాలు లేవని కేవలం మహిళల పేరుపైనే దరఖాస్తు చేసుకోవాలన్న నిబంధనలు సరికాదని అన్నారు. భార్యాభర్తల్లో ఎవరికి, ఒక్కరి పేరుపైన పట్టా ఉన్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

యుద్ధప్రాతిపదికన పెండింగ్ పనులు పూర్తి కావాలి



జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో నిర్మిస్తున్న సమీకత కలెక్టరేట్ భవనం మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు ఆగస్టు చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం స్థానికంగా నిర్మాణం అవుతున్న సమీకత కలెక్టరేట్, మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను, కలెక్టర్ పరిశీలించారు. సమీకత కలెక్టరేట్ ఆశాంతం పరిశీలించిన కలెక్టర్ నిర్మాణ పురోగతిపై అసంతప్తి వ్యక్తం చేశారు. సమీకత కలెక్టరేట్ చివరి పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని, వర్షాలు తగ్గి 10 రోజులు గడిచినప్పటికీ పనులలో వేగం పెరగ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 15 ఎకరాలలో 59 కోట్ల 45 లక్షల వ్యయం తో ప్రభుత్వం సమీకత కలెక్టరేట్ భవన నిర్మాణం చేపట్టిందని, నిధులకు సమస్యలు లేనందున పనులలో వేగం పెంచాలని, అవసరమైన మేర అదనపు కార్మికులను ఏర్పాటు చేసి త్వరితగతిన యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని సూచించారు. సమీకత కలెక్టరేట్లో భాగంగా పైప్ లైన్, ప్లంబింగ్, కిటికీలు, సిలింగ్, ఫ్లోరింగ్, మొదటి అంతస్తు వరకు పేయింటింగ్ పనులు, ఎలక్ట్రికల్ పనులు, ఫౌంటేన్ డోర్స్, వాల్ సీలింగ్ పనులు పూర్తయ్యాయని, రెండవ అంతస్తు పెయింటింగ్, కాంపౌండ్ వాల్ ల్యాండ్ స్కేపింగ్ ఆర్చ్ పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో రోడ్ల నిర్మాణం పూర్తి కావాలని శాఖల వారీగా నేమ్ బోర్డ్స్ పార్కింగ్ బోర్డ్స్ ఇతర ఏర్పాట్లు ఫర్నిచర్ ఏసీల బిగింపు లిఫ్ట్ లో తదితర అంశాలు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ నిర్మాణం పై అవగా హన కొరకు రేపు పెద్దపల్లి హనుమకొండ జిల్లా కలెక్టరేట్లను సందర్శించి ప్రణాళిక రూపొందించి పనులు వేగవంతం చేయాలన్నారు. అవసరమైతే అదనపు కార్మికులను నియమించి మూడు షిఫ్టులలో పనులు జరిగేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఈ విద్యా సంవత్సరం నుంచి మెడి కల్ కళాశాలలో మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభించే నేపథ్యంలో నిర్మాణ పనులలో వేగం పెంచి మెడికల్ మొదటి సంవత్సర విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇటీవల ఇండి యన్ మెడికల్ బోర్డు న్యూఢిల్లీ వారు 100 ఎంబీబీ ఎస్ సీట్లతో మెడికల్ కళాశాలకు అనుమతి మం జూరు చేశారని అనానరు. సెప్టెంబర్ నుండి మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇంజనీర్లు ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోషణ వాటిక పథకాన్ని వినియోగించుకోవాలి

ప్రభుత్వం పోషణ వాటిక సాక్ష్యం అంగన్ వాడి కింద పోషన్ వాటికలకు అందించే నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, దానికి అనుగుణంగా ప్రణాళిక తయారు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను, ఆదేశించారు. బుధవారం (సంక్షేమ) అంగన్ వాడిల పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ సాక్ష్యం (సంక్షేమ) అంగన్ వాడి కింద జిల్లాలో 31 అంగన్వాడి కేంద్రాలలో పోషణ్ వాటికలు, 50 అంగన్ వాడి కేంద్రాలలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, 50 అంగన్ వాడి కేంద్రాలలో ఆరో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, 12 అంగన్వాడీ లో ఎల్ఈడి లైట్లు, 12 అంగన్ వాడి కేంద్రాలలో ఇతర మౌలిక వసతులు కల్పన చేయాలని నిధులు మంజూరు చేసిందని అన్నారు. వీటిని ప్రణాళికా బద్ధంగా వినియోగించుకోవాలని తెలిపారు. పోషన్ వాటిక, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వేర్వేరు అంగన్ వాడి లలో ఏర్పాటు చేయాలని, ఆర్వో వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లను ఏర్పాటు చేసే సమయంలో



మిషన్ భగీరథ అధికారులతో సమావేశం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో నీతి ఆయోగ్ కింద ఎంపిక చేయని అంగన్వాడీలను ఎంపిక చేసి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగం చేసుకునేలే ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిడబ్ల్యుఓ శైలజ, జిల్లా ఉద్యానవన అధికారి సంజీవరావు, సీడీపీఓలు, డీఆర్డీఏ, మిషన్ భగిరద , విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారితోపాటు, సిబ్బంది సమయపాలన పాటించాలని భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ఆదేశించారు. బుధవారం ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.అనంతరం మండల ఎంపిపి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము చైర్మన్ చింతలపల్లి మలహల్ రావు అధ్యక్షతన వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆరోగ్య కేంద్రములో వైద్య సిబ్బంది, ఉప కేంద్రాల్లో సమయ పాలన పాటించడం లేదని ఎంపిపి డిఎండిడిహెచ్ఓ దష్టికి తీసుకొచ్చారు.ఆరోగ్య కేంద్రములో ఎప్పుడు చూసినా ఏ ఎమ్మార్ సిబ్బంది తప్పా ప్రభుత్వ సిబ్బంది ఉండటం లేదన్నారు.సమయ పాటించకుంటే చర్యలు జిల్లా వైద్యాధికారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కలం కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని జల దీక్ష

నవతెలంగాణ-ములుగు

కలం కార్మికుల(జర్నలిస్ట్)కు ప్రభుత్వం ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలనీ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, గుట్ట మీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండమిది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం కలం కార్మికుల సమస్య లు తక్షణమే పరిష్కారం చేయాలని జిల్లాలోని ములుగు మండలం సర్వాపూర్ గ్రామ పంచాయతీ పరిధి బొగ్గుల వాగులో గంట పాటు జలదిక్ష చేశారు. ఈసందర్భంగా రవిగౌడ్, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కలం కార్మికుల (జర్నలిస్ట్ ల)కుడబుల్ బెడ్ రూమ్‌లు మంజూరు చేయాలన్నారు. హెల్త్ కార్డులు ఇవ్వాలని సీనియర్ జర్నలిస్ట్ లకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ పిల్లలఉన్నత చదువు లకోసం ప్రత్యేక రాయితీ ఇవ్వాలని అన్నారు. బీసీ, గిరిజనబంధు మాదిరిగా జర్నలిస్ట్‌బంధు కూడా ప్రకటించి వారి కుటుంబాలను ఆడుకోవాలని కోరారు. జర్నలిస్ట్ బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్ట్ ల పాత్ర అతిముఖ్యమైన దని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారదిగా పనిచేస్తూ అభివృద్ధి జరగడం లో వారి పాత్ర కీలకం అన్నారు. వారి న్యాయమైన సమస్యలత పరిష్కారం కోసంమ జర్నలిస్ట్ లతో జర్నలిస్ట్ సమ్మేళనం నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం మండల నాయకులు ముంజాల సారంగ పాణిగౌడ్ పాల్గొన్నారు.



గిరిజన ఉపాధ్యాయుడికి ఘనంగా సన్మానం

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పాయం మీనయ్యను బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించింది. జూలై 27న కొండాయి గ్రామానికి సమీపాన ఉన్న జంపన్న వాగు ఉప్పొంగడంతో వరద నీరు అనుకోకుండా ఆ గ్రామాన్ని చుట్టుముట్టింది. ఆ సమయంలో అధికారులు గాని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గానీ గ్రామాన్ని అందుకోలేకపోయారు. కాగా ఆ గ్రామం లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో సుమారుగా 40 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మీనయ్య వరదలను గమనించి విద్యార్థులను సురక్షిత ప్రాంతానికి తరలించి వారి ప్రాణాలను కాపాడారు. గంటలోనే ఒకసారిగా వరద పాఠశాలను ముంచెత్తింది. వినయా స్పందించకుంటే పెద్ద మొత్తంలో ప్రాణ నష్టం జరిగి ఉండేది. సంఘటనపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి ప్రపంచ దినోత్సవం సందర్భంగా హైదరాబాదు గిరిజన బవన్ లో మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు మంత్రి సత్యవతి రాథోడ్ గిరిజన సంక్షేమ కమిషనర్ క్రిష్టియాన ఉపాధ్యాయుడు మీనయ్యను ఘనంగా సత్కరించారు. పలువురు అభినందించారు. ఈ విషయంపై గ్రామస్తులు టీచర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



కొండాయికి తిరుగు ముఖం పట్టిన

వరద బాధితులు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

మండల కేంద్రంలోని గిరిజన పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో గత వారం రోజులుగా పునరావాసం ఏర్పాటు చేసుకున్న బాధితులు బుధవారం గ్రామానికి తిరుగు ముఖం పట్టారు. జంపన్న వాగు వరద పూర్తిగా తగ్గిపోవడంతో అధికారులు బాధితులను గ్రామానికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి తరలిస్తున్నారు. బాధితులు భయపడాల్సిన అవసరం లేదని గ్రామానికి భవిష్యత్తులో మళ్లీ వరదలు రాకుండా ప్రభుత్వంఏర్పాట్లు చేస్తున్నట్లు తాసిల్దార్ వీరస్వామి ఎంపిడిఓ కుమారులు బాధితులకు భరోసా ఇచ్చారు. దాంతో గ్రామ బాధితులు వారి గ్రామానికి ధైర్యంగా తరలి వెళ్లారు.

ఎమ్మెల్యే సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు

ములుగు మండలం లోని ప్రేమ్ నగర్ గ్రామానికి చెందిన చాత రాజు వెంకటేశ్వర్లు అదే విధంగా అబ్బాపూర్ గ్రామానికి చెందినఅనగొండ నర్సయ్యలు మరణించగా వారి కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క పరామర్శించి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్,మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,ములుగు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, మాజీ వార్డు సభ్యులు ఓడ రాజు,తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు పంపాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపడానికి చివరి తేదీ ఆగస్టు 10 అని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను వెంటనే 91006785431కి వాట్సాప్ చేయాలని తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 10 ఆగస్ట్ అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ప్రతి జిల్లా నుంచి ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని, మరిన్ని వివరాలకు జిల్లా సమన్వయకర్త ఈ డి ఎం శ్రీకాంత్ o91 79950 05017 చరవాణిలోసంప్రదించాలని సూచించారు..



ఎస్పీని కలిసిన టీయూడబ్ల్యూజే ఐజేయు నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పుల్ల కరుణాకర్ ను బుధవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్ కుమార్ అధ్వర్యంలో కమిటి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు ఎస్పీ తో మాట్లాడారు.. జిల్లాలో యువత ఎక్కువగా వ్యసనాలకు బానిసవుతూ గంజాయి కి అలవాటు పడుతున్నారని, వారి వాహనాలు పట్టణంలోకి అయినప్పుడు స్పీడుగా వెళ్లకుండా నిదానంగా వెళ్లే విధంగా చూసుకోవాలని,సివిల్ తగాదాలను నిర్మూలించాలని కోరారు. స్పందించిన ఎస్పీ జిల్లాలో గంజాయిని పూర్తిగా కంట్రోల్ చేస్తామని, యువతకు కౌన్సిలింగ్ ఇచ్చి గంజాయి వైపు వెళ్లకుండా చూస్తామని జిల్లాలోని ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సామల శ్రీనివాస్, శ్రీశైలం, సట్ల మురళి, సంతోష్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు కుసుమ చంద్రశేఖర్, టెంమ్జు అధ్యక్షుడు సాంబయ్య, సెక్రటరీ రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా అదనపు ఎస్పీని కలిసిన విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీ రామోజు రమేష్ చారి ని బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు కొల్లోజు రంజిత్, ప్రధాన కార్యదర్శి మడి పల్లి రజనీకాంత్, కోశాధికారి వడ్లూరి సతీష్, ఉపాధ్యక్షులు వంగల దేవేంద్ర చారి, చీరలవంచ రమేష్ చారి పాల్గొన్నారు.

ఎస్ఐని కలిసిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-పలిమెల

మండల పోలీస్టేషన్ ఎస్సైని బీజేపీ అధ్యక్షులు కోయల్ కార్ నిరంజన్‌తో పాటు బీజేపీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు నిరంజన్ ప్రధాన కార్యదర్శి పానెం బాలరాజు, యువ మోర్చా మండల అధ్యక్షులు ఉపేందర్, మైనార్టీ మోర్చ మండల అధ్యక్షులు నవాబ్, ఎస్ టి మోర్చా మండల అధ్యక్షుడు శివకుమార్, నాయకులు రాకేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్ పాస్‌లు అందజేత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని వల్లెంకుంట గ్రామంలో జిల్లా పరిషత్, మండల పరిషత్ పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంథని డిపో మేనేజర్ రాజ శేఖర్ అదేశాలు మేరకు వళ్ళేంకుంట గ్రామ బస్ ఆఫీసర్ (విబిఓ) చంద్రమౌలి ఉచిత బస్ పాస్‌లు బుధవారం అందిచారు. టీఎస్ఆర్టీసీ అందించే నెల సీజన్ టికట్, వికలాంగుల,బస్ పాస్ లు రాయితీలను గ్రామ ప్రజలు ఉపయోగించికోవాలని గ్రామ కార్యదర్శి నరేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు నాయక్, అశోక్, మెహరాజ్, రిబ్రా, కష్ణ వేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

గద్దర్ సంతాప,సంస్మరణ సభను

విజయవంతం చెయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రజా యుద్ధ నౌక గద్దర్ సంతాప సంస్మరణ సభను విజయవంతం చేయాలని తాడిచెర్ల 2వ వార్డు మేంబర్,గద్దర్ వాదీ బండి స్వామి కోరారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మండల కేంద్రమైన తాడిచెర్లలోని హనుమండ్ల వద్ద ఈ నెల 11న శుక్రవారం గద్దర్ సంతాప సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలలోని మేధావులు,కవులు,కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు, ఉద్యమ కారులు,అంబెద్కర్,గద్దర్ వాదులు,వివిధ రాజకీయ పార్టీల,కుల సంఘాల నాయకులు, ప్రజలు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

త్వరితగతిన మొక్కలు నాటాలి



నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు త్వరితగతిన మొక్కలు నాటాలని అడిషనల్ డీఆర్డీఏ వసుమతి సూచించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణకు హరితహారంలో భాగంగా గ్రామ పంచాయతీ టార్గెట్ వారీగా మొక్కలను త్వరితగతిన నాటాలని అన్నారు.పండ్ల తోటల పెంపకం కొరకు ప్రతి గ్రామ పంచాయతీలో 10 ఎకరాల వరకు లబ్ధిదా రులను గుర్తించాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ అన్నారు. జీపీల్లో పారిశుద్ధ్య పనులు నిరంతరము కొనసాగాలని ఎంపీఓ పాక శ్రీనివాస్ అన్నారు. ఈ సమావేశంలో ఎపిఓ సుశీల్ కుమార్, ఈసీ రాజు, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు ఎఫ్ఏలు పాల్గొన్నారు.

పోస్టల్ శాఖ ద్వారా త్రివర్ణ పతాకాలు



నవతెలంగాణ-శాయంపేట

హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం త్రివర్ణపతాకాలతో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ కందగట్ల రవి, ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, డిప్యూటీ తహసిల్దార్ భద్రునాయక్‌లను పోస్టల్ సిబ్బంది కలిసి అధికారులతో త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాయంపేట సబ్‌పోస్ట్ మాస్టర్ గంగిశెట్టి జీవన్‌రావు మాట్లాడుతూ పోస్టల్ శాఖ ద్వారా కేవలం రూ.25లకే త్రివర్ణ పతాకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఆగస్టు 15న ప్రతి ఇంటి ముందు జాతీయ జెండా ఎగరవేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుమన్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, మేల్ ఓవర్ జగదీశ్వర్, సంతోష్, తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి రేషన్ డీలర్లు మద్దతుగా ఉండాలి

తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

పనిచేసే ప్రభుత్వాన్ని గుర్తించి రేషన్ డీలర్లు మద్దతుగా ఉండాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోరారు. రేషన్ డీలర్ల కమిషన్ పెంచి, హెల్త్ కార్డులు మరియు కరోనా సమయంలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు డీలర్షిప్ కు ఇవ్వడానికి నిర్ణయం తీసుకున్న తెలంగాణ సర్కారు, ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయాన్ని హర్షిస్తూ బుధవారం వరంగల్ మండల రేషన్ డీలర్లు ఓసిటీలో ఎమ్మెల్యే నరేందర్ ను తన క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాలను గుండెల్లో పెట్టి చూసుకుంటున్నారని, ప్రభుత్వ పనితీరుతో సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నట్లు తెలిపారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్య తన దృష్టికి రావడంతో సమస్యను ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. అనంతరం రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్యే నరేందర్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం వరంగల్ మండల అధ్యక్షుడు పెద్ద గోపి, ప్రతినిధులు ల్యాదల్ల వేణు గోపాల్, గజ్జి గోవర్ధన్, సోమేశ్వర్, కొమ్మయ్య, సాంబయ్య, రవీందర్, లక్ష్మణ్, చందు, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు మైనారిటీ నేతల సన్మానం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ జగత్ సింగ్ ను, మండల మైనారిటీ సెల్ నాయకులు పుష్పగుచ్ఛమిచ్చి శాలువా తో ఘనంగా సత్కరించారు. మైనారిటీ నాయకులు మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి షేక్ మదర్, వక్ఫు బోర్డ్ అధ్యక్షుడు ఎండీ .అంజత్ , నాయకులు యాఖుబ్, సూరారం వార్డ్ మెంబర్, లియాకత్ అలీ ,ఎండీ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలోకి పలువురు చేరికలు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్ నగర్ ఇందిరా కాలనీ నుండి వివిధ పార్టీలకు చెందిన పది కుటుంబాలు బుధవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ క పండుగ కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసి అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికై అనేక గొప్ప పథకాలు ప్రకటించారని అన్నారు. సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఈ సందర్భంగా వారు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ చేరిన వారిలో జాడి కిరణ్ కుమార్, జాడి శ్రీనివాస్, గాందర్ల సమ్మయ్య, చెన్నూరి శ్రీనివాస్, జనగం రమేష్, గడ్డం వేణు గడ్డం నాగభూషణం, గడ్డం విశ్వనాథం, జాడి సురేష్, దుర్గం వీరన్న, దుర్గం సారంగపాని తదితరులు ఉన్నారు.

ఘనంగా ఆజాద్‌కి అమృత్ మహోత్సవం

నవతెలంగాణ-నడికూడ

ఆజాద్ కి అమృత్ మహెూత్సవం లో భాగంగా మేరా మట్టి మేరా దేశ్ అమృత్ సరోవర్ పెద్ద చెరువు దగ్గర నడికూడ గ్రామ సర్పంచ్ ఊర రవీందర్ రావు జెండా ఆవిష్కరణ చేసి 75 మొక్కలను నాటించి అమృతవాటికను ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ 6 మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిన్నెర మని, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు

పీహెచ్‌సీల్లో కేంద్ర బృందం పర్యటన

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని, గోవిందాపురం గ్రామ ఉపకేంద్రాన్ని, మేడపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలోని గొల్లపల్లి గ్రామాలలో బుధవారం కేంద్ర కీటక జనిత వ్యాధుల నివారణ కేంద్ర బంద సభ్యులు టెక్నికల్ ఆఫీసర్ వి శ్రీనివాస్, కన్సల్టెంట్ ఎస్ లక్ష్మణ్, టెక్నీషియన్ హరినాథ్, జిల్లా అధికారి డాక్టర్ సిహెచ్ మధుసూదన్ లు పర్యటించి ఫీల్డ్ వెరిఫికేషన్ చేశారు. మలేరియా, డెంగ్యూ జ్వరాల నియంత్రణ ఎలా కొనసాగుతుందో క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటి నిలువ ఉన్న పాత్రలను తొలగించి గ్రామ ప్రజలకు డెంగ్యూ, మలేరియా గురించి వివరించారు. ప్రతి వారంలో డ్రైడే ఫ్రైడే ను తప్పనిసరిగా నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. ముందస్తు నివారణగా ఇంటింటా జ్వరం సర్వేలు జరిపి రక్త నమోనాలను సేకరించి నాణ్యమైన వైద్యం అందించాలని అన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న రికార్డులను, ల్యాబ్ నిర్వహణను పరిశీలించారు. గ్రామాలలోని ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా వర్కర్లకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి వైద్య అధికారి పి.బి ఆచార్య, మేడపల్లి వైద్య అధికారి శశి కమార్, డాక్టర్ జయపాల్, హెల్త్ సూపర్వైజర్ దామోదర్, రెడ్డి, ఎండి పర్వీజ్, హెల్త్ సూపర్వైజర్ హెప్సీబా, కిషన్, జయమ్మ, మణెమ్మ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

తూర్పు సీటును వద్దిరాజు గణేష్‌కు కేటాయించాలి

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల లో వరంగల్ సీటును మాజీ కార్పొరేటర్, మాజీ వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, బార్ అసోసియేషన్ జే ఏ.సి అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది వద్ది రాజు గణేష్‌కు తూర్పు నియోజకవర్గ అసెంబ్లీ స్థానం కేటాయించాలని బ్రాహ్మణ ఐక్య వేదిక నాయకులు ముఖ్య మంత్రి కెసిఆర్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ దాస్యం వినయ భాస్కర్‌ను ఐక్య వేదికఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం సభ్యులు,నాయకులు కలిసివిజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక నాయకులు భద్రకాళి శేషు, వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, డాక్టర్ వద్దిరాజు రాకేష్, ప్రముఖ న్యాయవాది వద్దిరాజు వేంకటేశ్వర రావు, ప్రసాద రావు, తదితరులు మాట్లాడుతూ మచ్చ లేని మనిషి, ఉద్యమ కారుడు, ప్రముఖ న్యాయవాది అయినవద్దిరాజు గణేష్ వరంగల్ అసెంబ్లీ సీటు దయచేసి కేటాయించాలని, మీ ద్వారా ముఖ్య మంత్రి కెసిఆర్‌కు ఈ విజ్ఞాపన పత్రాన్ని అందిం చి ఇదీ ఉమ్మడి జిల్లా బ్రాహ్మణుల కోరిక అని తెలుపాలని దాస్యం వినయ భాస్కర్ కు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమములో ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు సత్యమోహన్, వామన్‌రావు, మణికంఠ, శ్రీనివాసరావు, సీనియర్ పాత్రికేయులు మదన్ మోహనరావు, వేణు మాధవ్పోట్ల పల్లి శ్రీనివాసరావు,రవీందర్ రావు, దామోదర్,ప్రసాదరావు,,మోతుకుర్ మనోహర్ రావు,నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి..

నవతెలంగాణ-కాజీపేట

బీసీ బాయ్స్ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ కాజీపేట మండల అధ్యక్ష కార్యదర్శులు గడ్డం అశోక్ ఓరుగంటి సాంబయ్య అన్నారు. కాజీపేట పట్టణ కేంద్రంలోని బీసీ బాయ్స్ హాస్టల్‌ను బుధవారం వారు సందర్శించి సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెవిపిఎస్ రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో భాగంగా బీసీ హాస్టల్‌కు సందర్శించి సర్వే చేయడం జరిగిందని, హాస్టల్ నందు గదులకు తలుపులు సరిగ్గాలేక, బాత్రూం తలుపులు పరిశుభ్రంగా లేవని, హాస్టల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు ప్రతిరోజు ఒకేరకమైన అల్పాహారం భోజనం అందిస్తున్నారని, తాగడానికి మినరల్ వాటర్ కాకుండా బోర్ వాటర్ అందిస్తున్నట్లు, గదుల కిటికీలకు జాలీలు లేకపోవడంతో దోమలబెడద పెరిగి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఫ్యాన్లు సరిగ్గా తిరగకపోవడంతో విద్యార్థుల అవస్థలు పడుతున్నట్లు తెలిపారు.

నెక్కొండ ఎంపీడీవోగా శ్రీనివాసరావు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నెక్కొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా శ్రీనివాసరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఖమ్మం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా పనిచేస్తూ ఎలక్షన్ బదిలీల్లో భాగముగా నెక్కొండ ఎంపీడీవోగా బదిలీ ఐనట్లు చెప్పారు. మండల అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తునన్నారు. నెక్కొండలో ఎంపీడీవోగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ జిల్లా పరిషత్ కు బదిలీపై వెళ్ళారు.

చెట్ల కిందనే అంగన్‌వాడీ పాఠాలు



అవస్థలు పడుతున్న విద్యార్థులు
ఆవరణలోకి వస్తున్న పాములు, తేళ్లు
భయభ్రాంతులకు గురవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామీణ ప్రాంతాల నిరుపేద విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు విద్య బోధనలు చేసేందుకు ఏర్పాటు చేసిన అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు లేక చెట్ల కిందనే భయంతో కాలం వెల్లదిస్తున్నారు. ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ గ్రామంలో ఒకే ఆవరణలో ప్రభుత్వ పాఠశాల ఒకే గదిలో ఐదు తరగతులు 2 టీచర్లు 30 మంది విద్యార్థులు ఉన్నారు.ఇదే ప్రాంగణంలో చెట్టు కిందనే రెండు అంగన్వాడి సెంటర్లు 29 మంది విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటూ,విద్య బుద్ధులు నేర్చుకుంటున్నారు.వాన కొట్టిన, ఎండ కొట్టిన అంగన్వాడి సెంటర్లకు ఆరోజుదుమ్మా. భవనాలు లేకపోవడంతో చెట్ల కింద విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు చూసేందుకు వచ్చే సమయంలో పాములు, విష పురుగులు రావడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. తమ పిల్లలకు ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ముంచుకోవస్తుందో అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు తమకు పౌష్టికాహారం లేకున్నా పర్వాలేదంటూ పిల్లలను తీసుకొని ఇంటి ముఖం పడుతున్నారు. విద్యార్థులను ఆపేందుకు అంగన్వాడీ టీచర్లు,ఆయాలు విద్యార్థుల తల్లిదండ్రులతో మీ పిల్లలకు మేము రక్షణ ఇస్తామని అనడంతో వారి తల్లిదండ్రులు మీకే రక్షణలేదు మా పిల్లలకు ఏం రక్షణ ఇస్తారంటూ వాదిస్తున్నారు. పిల్లలను తీసుకొని కూలినాలీ చేసుకోనైనా రక్షణ ఉన్న పాఠశాలలకే పంపిస్తామని అంటున్నారు. సంవత్సరాలు గడుస్తున్నా కూడా ప్రజా ప్రతినిధులు గాని, అధికారులు గాని పక్కా భవనాలు నిర్మించకపోవడంపై నిరుపేదల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. ప్రభుత్వాలు మారిన,పాలకులు మారిన నిరుపేదల బతుకులు మారడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కనీసం పక్కా భవనాలు కట్టించడంలో కూడా ప్రజా ప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారని కనీస విద్యను అందించని వారు నిరుపేదలకు ఇంకేం సహాయం చేస్తారని అంటున్నారు.

తిప్పలు తప్పడం లేదు : ఆవుల రాణి, అగ్రంపహాడ్



కాయ కష్టం చేసుకుని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిద్దాం అనుకుంటే అంగన్వాడి సెంటర్లకు పక్క భవనాలు,కాంపౌండ్ లేకపోవడంతో మేము పడుతున్న కష్టాలు మా పిల్లలుపడవద్దు అనుకున్నా కూడా అధికారులు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల వారికి తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

విన్నవించినా పట్టించుకోవడం లేదు :
ముప్ప అనురాధ, అంగన్‌వాడీ టీచర్



అంగన్వాడి సెంటర్ కుభవనాలు లేక చెట్ల కిందనే విద్యా బోధన చేస్తూ పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. వర్షాలకు ప్రాంగణం అంతా నీటితో నిండిపోయి బురుదమయంగా మారుతుంది. ఆ బురదలోనే ఎట్లా పాఠాలు చెప్పి పౌష్టికాహారాన్ని అందించాలని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు తమ సమస్యలను విన్నవించిన కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

టెక్స్ టైల్ పార్క్ పేరుతో రైతులను మోసం చేసిన ఎమ్మెల్యే

తక్కువ ధరకే వెయ్యి ఎకరాలు కొనుగోలు
కాంట్రాక్టు పనుల కోసమే రాజకీయ అవతారం
నాసిరకం పనులు చేస్తూ కోట్ల రూపాయల దోపిడి

నవతెలంగాణ-ఆత్మకూర్

టెక్స్ టైల్ పార్కుకు మీ భూములు ఇస్తే ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తామంటూ రైతులకు మాయమాటలు చెప్పి 9 లక్షలకే ఎకరం చొప్పున 1000 ఎకరాల భూమిని తన సొంతానికే కొనుగోలు చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ప్రజల చేతిలో పతనం తప్పదని బిజెపి మాజీ ఎమ్మెల్యే మోలుగూరి బిక్షపతి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జీఎస్ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తన అనుచరులతో ప్రభుత్వ భూములు, లావన్ పట్టాలు నిరుపేదల భూములను కబ్జాలు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్న ఎమ్మెల్యే చల్లాకు రాబోయే ఎన్నికల్లో ఓటుతో గుణపాఠం చెప్తారని మోలుగురి బిక్షపతి హెచ్చరించారు. టెండర్లు ఎవరు వేయకుండా బెదిరించి కాంట్రాక్టు పనులు తీసుకొని నాసిరకంగా పనులు చేస్తూ బినామీల పేర్లతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్నా రన్నారు. ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేస్తున్న దౌర్జన్యాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి కాంటాక్ట్ పనులపై ఉన్న శ్రద్ధ నిరుపేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు,దళితులకు దళిత బంధు ఇవ్వడంలో శ్రద్ధ లేదని ఆయన విమర్శించారు.నీ మాయమాటలు,మోసాలను నిన్ను ఓడించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. నువ్వు దోచుకున్న ధనాన్ని ఓటుకు 20 వేలు ఇచ్చినా కూడా ఎమ్మెల్యే చల్లాకు ఓటమి తప్పదన్నారు. నియోజకవర్గంలో ఎంతమంది ఉద్యమ కారులకు మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీలు,జడ్పిటిసిలుగా పదవులు అందించావని ప్రశ్నించారు.



తెలంగాణను దోచుకుంటున్న కల్వకుంట్ల కుటుంబం

తెలంగాణ వనరులను,ధరణి సైటు అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను దోచుకుంటున్న కల్వకుంట్ల కుటుంబానికి పతనం తప్పదని బిజెపి పరకాల నియోజకవర్గ ఇన్చార్జి పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. అధికారంలోకి రాగానే యువతకు ఇంటికో ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వాగ్దానాలు చేసి అందలం ఎక్కగానే హామీలను విస్మరించిన కల్వకుంట్ల ప్రభుత్వానికి సమాధి కట్టారన్న యువతే సమాధి కడతారన్నారు. ప్రపంచ ధనవంతుల్లో కెసిఆర్ కుటుంబం చేరిపోయిందని అన్ని లక్షల కోట్లు ఎట్లా వచ్చాయని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురు ప్రసాద్, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్,మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి, ఆర్టిఐ కన్వీనర్ శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులు గట్టు వేణు,పూజారి రవి,ఓబీసీ అధ్యక్షులు వెల్దే సదానందం,బీజేవైఎం అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి,మండల కార్యదర్శులు తిప్పని రాంబాబు, రవ్వ శివప్రసాద్,నన్నెబొయిన రమేష్,భయ్యా పైడి,మోరే రాజేశ్వరరావు, బూత్ అధ్యక్షులు కోరుకొప్పుల ప్రశాంత్,భయ్యా మాలగం పోగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

మొక్కలను నాటి సంరక్షించాలి : కలెక్టర్ ప్రావీణ్య

నవతెలంగాణ-సంగెం

హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను సంరక్షించాలని,మొక్కలవల్ల నేడు ప్రతీగ్రామం పచ్చదనంతో కనపడుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగాబుధవారం కలెక్టర్ పి ప్రావీణ్య మండలంలోనితీగరాజుపల్లి,గాంధీనగర్,తిమ్మాపూర్ గ్రామాలలో దశాబ్ది వనసంపద, బృహత్ పల్లెప్రకతి వనాలను పరిశీలించారు.తిమ్మాపూర్ లోని బృహత్ పల్లె ప్రకృతివనంలో చెట్లను చూసి కలెక్టర్ బాగున్నాయని అభినందించారు. గాంధీనగర్ లోని దశాబ్ది వన సంపదలో నాటిన మొక్కలను చూసి బాగుందని చెప్పి ఎప్పటికప్పుడు వాటరింగ్ చేస్తూ సంరక్షించాలని తెలిపారు.భారత స్వాతంత్ర వజ్రోత్సవ ముగింపు వేడుకల సందర్భంగా చేయాలిసిన ప్లాంటేషన్ కోసం తీగరాజుపల్లిలో స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.

గీసుగొండలో....

మండలంలోని కొనాయమాకులలో ఇరిగేషన్ ల్యాండ్ లో కలెక్టర్ మొక్కను నాటారు. ఎస్సారెస్పీ కెనాల్ బండ్ మొత్తం విస్తీర్ణం లో లీనియర్ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేషన్ జరగాలని కలెక్టర్ ఆదేశించారు.వంచనగిరిలో సోషల్ వెల్ఫేర్ ఇళ్ల పట్టాలకు సంబంధించిన స్థలాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ, పిడి సంపత్‌రావు, సంగెం ఎంపీపీ కందగట్ల కళావతి,ఎంపీడీఓలు వెంకటేశ్వరరావు, వీరేశం,తహసీల్దార్ లు రాజ్ కుమార్,రియాజ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి



ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద శ్రీకాంత్

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో వాష్రూమ్స్, మరుగుదొడ్లు పనిచేయడం లేదన్నారు. విద్యార్థులకు తరగతి గదులలో ఫ్యాన్స్, లైట్స్, బెంచీలు సరిపడ లేవన్నారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పుటినుండి ఇప్పటివరకు ప్రభుత్వ విద్య రంగ సమస్యలను పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని చెప్పి 9 సంవత్సరాలు అవుతున్న ఇప్పటివరకు రాష్ట్రంలో ఎక్కడ కూడా అమలు కాలేదని అన్నారు. దాదాపు 5వేల కోట్ల దాకా రాష్ట్రంలో స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్ మెంట్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు.

విద్యార్థులు అనేకమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్న అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటుఅధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యరంగ సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం పరిష్కరించకుంటే రా బోయే రోజుల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని విద్యార్థులే గద్దె దింపుతారనిహెచ్చరించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీ ఎన్నిక

శాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన కమిటీని శ్రీకాంత్ ఏకగ్రీవంగా ప్రకటించారు. కళాశాల అధ్యక్షులుగా ఎండీ నజీర్, ప్రధాన కార్యదర్శిగా చరణ్, ఉపాధ్యక్షులుగా ఎండీ ఇస్మాయిల్, రాజ్ కుమార్, సహాయ కార్యదర్శిగా తిలక్, కమిటీ సభ్యులుగా నాగరాజు, శ్రీరామ్, అరుణ్ తదతరులు ఎన్నికయ్యారు.

అభ్యాస పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరం

నవతెలంగాణ-ఐనవోలు

ఉడుత గూడెం ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ అభ్యాస పుస్తకాలు (వర్క్ బుక్స్) ఉడుత గూడెం సర్పంచ్ బరిగెల ఆరోగ్యం చేతుల మీదుగా ఉచిత పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలకు వచ్చే పేద పిల్లలందరికీ ప్రవేటు పాఠశాలలను తలదన్నే విధంగా ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వడం ఎంతో సంతోషకరమని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చుంచుకాల లింగారావు, అంగన్వాడి టీచర్ కొండేటి ప్రణీత, ఆయా బరిగెల రాధిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సైగా ఎంపికైన వస్కుల మనీషాకు సన్మానం

నవతెలంగాణ-కాజీపేట

ఇటీవల జరిగిన ఎస్సై ఎంపికలలో కాజీపేట మండలం 46వ డివిజన్ మడికొండ గ్రామానికి చెందిన వస్కుల మనీషా నూతనంగా ఎస్సైగా ఎంపికైన సందర్భంగా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు మనీషా స్వగృహంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మనిషా మాట్లాడుతూ పేదలకు సేవచేసే భాగ్యం కలగడం తన అదృష్టమని అంబేద్కర్ స్ఫూర్తితో పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్‌పీడీసిఎల్ కంపెనీ కార్యదర్శి బక్క దానయ్య, కంపెనీ ఉపాధ్యక్షులు రౌతు రమేష్‌కుమార్, ఎస్సీ స్టడీ సర్కిల్ ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి,46వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ వస్కుల శంకర్, రైల్వే రిటైర్డ్ డ్రైవర్ వస్కుల వీరస్వామి, ఎస్సీ ఎస్టీ జిల్లా అధ్యక్షులు స్వదేశ్ కుమార్, ఉపాధ్యక్షులు విజయ్ లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండల పరిధిలోని జూబ్లీ మార్కెట్ నందు గల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కైలాష్ సత్యార్థి బాలల ఫౌండేషన్ తరుపున షేర్ ఎన్జీవో, కాజీపేట ఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజీపేట ఆర్పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్ రావు హాజరై మాట్లాడుతూ రైలు, రైలు పెట్టింగ్‌లలో రైల్వేలు చేయవలసినవి, చేయకూడని సమస్యల గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత స్థాయికి ఎదగాలని, బాల బాలికలకు ఏవైనా ఇబ్బందులు కలిగితే చైల్డ్ హెల్ప్ లైన్ 1098,100, ఆర్ పి ఎఫ్ 139 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బందం విద్యార్థులు పాల్గొన్నారు.

దాతృత్వాన్ని చాటుకున్న నాగసాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్

నవతెలంగాణ-హన్మకొండ

నాగసాయి చంద్ర హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ చేసి దాతత్వాన్ని చాటుకున్నారు. హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు నూగూరి చంద్రమోహన్ ఆధ్వర్యంలో హన్మకొండలో తాము చదువుకున్న పాఠశాల 32 డివిజన్‌కు చెందిన నున్న నారాయణనగర్‌కు చెందిన సుమారు 30 కుటుంబాలకు చెందిన వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మిల్స్ కాలనీ సిఐ టి.సురేష్,విశ్రాంత సబ్ రిజిస్ట్రార్ పొట్లపల్లి శ్రీనివాస రావు,గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ హాజరై వరద బాధితులకు సరుకుల పంపిణీ చేసారు. అనంతరం బాధిత కుటుంబాలకు భోజనాలు అందించారు.కార్యక్రమంలో విశ్రాంత ప్రదానోపాధ్యా యులు సిఎస్ సుబ్రహ్మణ్యం,కోర్ కమిటీ సభ్యులు,వరద బాధిత కుటుంబ సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.

ఛలో కోరుట్లను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నడికూడ

మండల కేంద్రంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు గాదె శంకరయ్య అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య పాల్గొని ఈనెల 13వ తారీకు రోజున చలో కోరుట్ల సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుడిమల్ల కష్ణారావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు బైరి విజయ్ పాల్గొని నూతనంగా ఎన్నికైన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండల యువజన విభాగం అధ్యక్షులు గడ్డం సర్వేశం, ప్రధాన కార్యదర్శి పాశికంటి రమేష్, పరకాల మండల అధ్యక్షులు దాసరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి దాసిరాజు, మండల వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మండల పద్మశాలి కుల బంధువులకు మండల ప్రధాన కార్యదర్శి పాశికంటి రమేష్ కతజ్ఞతలు తెలిపారు.

గృహలక్ష్మి పథకం గడువు పొడగించాలి

నవతెలంగాణ-కాజీపేట

నేటితో ముగియనున్న గహలక్ష్మి పథకం గడువును పొడగించాలని కెవిపిఎస్ కాజీపేట మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బుధవారం కాజీపేట నందు ఏర్పాటుచేసిన సమావేశంలో సాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంగృహ లక్ష్మీ పథకం పేరిట నిరుపేదలకు ఇండ్ల నిర్మాణానికి మూడు లక్షల అందించడం కొరకు మూడు రోజులు గడువును రాష్ట్రప్రభుత్వం వెంటనే పొడగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొట్టు రాజేష్, తిక్క సాంబయ్య, శత్రు తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఆయుర్వేదిక్ హాస్పిటల్ లో హౌస్ సర్జన్ గా పనిచేస్తున్న వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచాలని బిజెపి రాష్ట్ర నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గిర్మాజీపేటలోని ఆయుర్వేదిక్ హాస్పిటల్ వైద్య విద్యా ర్థులు చేస్తున్న సమ్మెలో ప్రదీప్ రావు పాల్గొని మద్దతు ప్రకటించారు. విద్యార్థులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతుగా నిలుస్తామని అన్నారు. వైద్య విద్యార్థులకు స్టైఫండ్ పెంచే వరకు వారి పక్షాన బిజెపి పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కోమాకుల నాగరాజు, జూలూరు నైనేష్, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట జంక్షన్‌లో గద్దర్ సంతాప సభ

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట జంక్షన్లో గల రైల్వే ఎస్సీ ఎస్టీ కార్యాలయంలో బుధవారం ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో ప్రజాగాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ సంతాప సభ నిర్వహించారు. రైల్వే ఎస్సీ ఎస్టీ ఆపరేటింగ్ అండ్ కమర్షియల్ బ్రాంచీ సెక్రటరి కెఎస్.రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో నాయకులు పాల్గొని గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైల్వే జెఎసి చైర్మన్ కొండ్ర నర్సింగరావు, ఎస్సీ ఎస్టీ సంఘం సికింద్రాబాద్ డివిజన్ ప్రెసిడెంట్ బి.వీరన్న మాట్లాడుతూ గద్దర్ తన జీవితం అణగారిన పీడిత ప్రజల కోసం త్యాగం చేశారని వారు అన్నారు. కెఎస్.రావు మాట్లాడుతూ గద్దర్ తండ్రీ అంబేద్కర్ను దగ్గరి నుంచి చూసిన వాడు కాబట్టి విద్యతో పాటు అంబేద్కర్ ఆలోచన విధానాన్ని గద్దర్ కు నేర్పించాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే ఎస్సీ ఎస్టీ నాయకులు ఆర్.కుమారస్వామి, చింత తిరుపతి, హరిబాబు, మోతిలాల్, మురళీకష్ణ, నరేష్, నాగరాజు, జక్రియ, రవీందర్, ఓబిసి నాయకుడు సుదర్శన్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో ప్రగతి సాధించాలి

డిఆర్డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ గొట్టే శ్రీనివాస్



నవతెలంగాణ-వర్ధన్నపేట

స్వయం సహాయక సంఘాల మహిళలు గ్రామైక్య సంఘాలు బ్యాంకుల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయంతో వివిధ రకాల వ్యాపారాలను స్థాపించుకొని అన్ని రంగాలలో ప్రగతి సాధించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని డిఆర్డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ గొట్టే శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో గల తుంగభద్ర వివోలోని వెన్నెల మహిళా సంఘం సభ్యురాలు వేముల స్వరూప ఏపీజీవీబీ ఇల్లంద శాఖ ఆర్థిక సహకారంతో సెర్ప్ పిఎం ఎఫ్ఎంఈ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ కోసం రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పిండి గిర్ని నూనె పప్పు మిల్లుల ప్రారంభోత్సవానికి ఆయనముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా ఆర్థిక, సామాజిక అభివద్ధి కోసం ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకుల ద్వారా అందిస్తున్న వివిధ రకాల రుణాలతో ఆస్తుల కల్పనే ధ్యేయంగా వ్యాపార వాణిజ్య రంగాల్లో రాణించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ లో పిఎం ఎఫ్ ఎం ఈ, పీఎం ఈజిపి పథకాల ద్వారా 35 శాతం రాయితీ రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఈ సదవకాశాన్ని ప్రతి మహిళా స్వధినియోగం చేసుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ మేనేజర్ శ్రీనివాస్ డిపిఎం సరిత ఫీల్డ్ ఆఫీసర్ దుర్గాప్రసాద్ సెర్ప్ ఏపిఎం వేణు కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య గ్రామ, మండల, ఓఎంఎస్ అధ్యక్షురాలు ఎడ్ల అరుణ జనగాం మౌనిక, వివో ఏలు కత్తి స్రవంతి రామ రమ్య ఆకుల స్రవంతి శోభ పద్మ మహిళా సంఘాల లీడర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.